RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న   కరీంనగర్   సంపుటి : 17   సంచిక : 98   గురువారం , జూలై 24 , 2025 ,   పేజీలు -20   వెల : 5/-

# ఉపరాష్ట్రపతిగా బండారు దత్తాత్రేయ ప్రతిపాదించిన రేవంత్ రెడ్డి



**న్యూ ఢిల్లీ :** ఉప రాష్ట్రపతిగా తెలంగాణకు చెందిన బండారు దత్తాత్రేయకు అవకాశం కల్పించాలని ఎన్డీఏ కూటమిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తే తాను ఇండియా కూటమి నేతలతో మాట్లాడాతానని అన్నారు.. ఢిల్లీలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, దత్తాత్రేయకు ఆ పదవి ఇస్తే బిసిలకు, తెలుగు ప్రజలకూ న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు..బీసీలకు కేసీఆర్ అన్యాయం చేశారు.ఒక వర్గం పేరు చెప్పి తెలంగాణలో బీసీ రిజర్లేషన్లపై బీజేపీ మొండి వాదనను తెరపైకి తీసుకొస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్న వాళ్లే సందేహాలను లేవనెత్తుతున్నారని కామెంట్ చేశారు. తెలంగాణలో సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని.. కేంద్ర త్వరగా రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే.. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని కుండబద్దలు కొట్టారు. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారని, రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతామని అన్నారు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని బీజేపీ చూస్తోందని.. తాము కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదని అన్నారు. బీసీలకు అన్యాయం చేసేలా గతంలో కేసీఆర్ పంచాయతీ రాజ్ చట్టానికి సవరణలు చేశారని, కానీ, తాము సామాజిక వెనుకబాటు ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించ ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.బిల్లును వెంటనే ఆమోదించాల్సిందేతెలంగాణ ప్రభుత్వం పంపిన రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా ఆలస్యం చేస్తున్నారని కేంద్రంపై విరుచుకుపడ్డారు రేవంత్ . విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు.దీనిపై మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతామన్నారు. రేపు సర్వే కోసం జరిగిన ప్రక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కుల గణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు.

## బండి సంజయ్, ఈటెల వివాదం పై ఎంపీ అరవింద్ షాకింగ్ రియాక్షన్



**ఢిల్లీ:** కేంద్రమంత్రి బండి సంజయ్మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవిఒద్ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఎంపీ అరవింద్ ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాఒడ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు ఎంపీ అరవింద్.అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వైరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని కోరారు ఎంపీ అరవింద్.ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార కర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్య కర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయ కులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలనిఎంపీధర్మపురిఅరవింద్‌పిలుపునిచ్చారు

## కాల్పుల విరమణకు తానే కారణమని

### ట్రంప్ 25 సార్లు అన్నారు అయినా ప్రధాని మౌనం వీడట్లేదు : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ కు తాను మధ్యవర్తిత్వం వహించినట్లు అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటు న్నప్పటికీ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం మౌనం వీడట్లేదంటూ విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలపై కేంద్రం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ వెలుపల విలేక రులతో రాహుల్ మాట్లాడుతూ.. 'భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ చేయించింది నేనే అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారు. కాల్పుల విరమణ చేయించడానికి అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పని కాదు. కానీ, ఈ విషయంపై ప్రధాని ఒక్కసారి కూడా సమాధానం ఇవ్వలేదు. మౌనంగా ఉంటు న్నారు. ఎందుకంటే అదే నిజం కాబట్టి' అని వ్యాఖ్యానించారు.

## ఏపీ ఈఏపీసెట్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల




**ఏపీ:** లోని ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీసెట్ 2025 కౌన్సెలింగ్ తుది విడుత సీట్ల కేటాయింపు పూర్తయింది. ఈ మేరకు జాబితాను ఏపీ ఉన్నత విద్యా మండలి బుధవారం నాడు విడుదల చేసింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం..

## ఇది మునిగిపోతున్న పడవ కాదు

### ఆనాడు అన్నవారికి ఈ రోజు సమాధానం -డిప్యూటీ సిఎం భట్టి




**హైదరాబాద్, :** తాము మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పుడు మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ప్రతిపక్షాలు అన్నాయని, మునిగిపోతున్న పడవ కాదు అనిబదులిచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. '200 కోట్ల మహిళా ఉచిత ప్రయా ణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగిందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసినట్లు చెప్పారు.ఆక్యుపెన్సీ రేషియో 97 శాతానికి పెరిగింది : మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాలుష్య రహిత హైదరాబాద్‌గా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోందన్నారు. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారన్నారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయని, దానిని పెంచుకుంటూ పోతున్నా మన్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉప యోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసు కొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారన్నారు. నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమ్మతులు ,అభివ ృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు

### ఆమోదించకుండా అడ్డుకొంటున్న కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 23:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ కుల గణన విజయవంతంగా నిర్వహించామన్నారు. బీసీ కుల గణనతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ సర్వే ద్వారా 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని తెలిపారు.గత వందేళ్లుగా వాయిదా పడిన కుల గణనను నెల రోజుల్లోనే పూర్తి చేశామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేసి పార్లమెంట్‌కు సైతం పంపామని ఆయన గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపామని తెలిపారు. కానీ ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తోందంటూ కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమై.. కుల గణన, రిజర్వేషన్లపై చర్చిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే మిగతా పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లోని కాంగ్రెస్ ఎంపీలను కలిసి.. వారికి సైతం ఈ రిజర్వేషన్లపై వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణలోని బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాదన వింతగా ఉందన్నారు. మీరు ఇచ్చిన హామీలను మీరే అమలు చేసుకోవాలంటున్నారని.. అంటే కాంగ్రెస్, బీజేపీకి వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

## మూడో రోజూ రభసే

### చర్చలు ప్రారంభం కాకుండానే ఉభయసభలు వాయిదా



**న్యూ ఢిలీ:** పహల్గాం ఉగ్రదాడి, ఓటర్ల జాబితా సవరణ అంశాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. సమావేశాలు ప్రారంభమైన వరుసగా మూడోరోజైన బుధవారం కూడా ఉభయసభలు అట్టుడికాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో ఎలాంటి చర్చ జరగ కుండానే ఉభయసభలు వాయిదా పడ్డాయి. ఎగువ సభ, దిగువ సభ ఉదయం 11 గంట లకు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంట లకు ఉభయసభలు మొదలవగానే.. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ పేరుతో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన గళం వినిపించారు. ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు ఆగమేఘాల మీద ఓటర్ల జాబితాను సవరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు మండపడ్డారు. ఎన్నికల వేళ బీజేపీ వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు ఎన్నికల సంఘం కేంద్రంతో కలిసి కుట్రకు తెరలేపిందని ఆరోపించారు. తీరా ఎన్నికల ముందు ఓటర్ల జాబితాను సవరించడం ఈ మధ్య కాలంలో పరిపాటిగా మారిందని వారు విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణతోపాటు పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు డిమాండ్ చేశారు. దీంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది ఇండియా కూటమి ఎంపీల ఆందోళనలతో సభా కార్యకలాపాలు ముందుకు సాగడం లేదు. సభ్యులు ఎంతకూ తగ్గక పోవడంతో లోక్‌సభ, రాజ్యసభ రేపటి వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు ఉభయ సభలు తిరిగి సమావేశం కానున్నాయి

## జలాశయానికి భారీ వరద



**నంద్యాల :** నంద్యాల జిల్లాలోని శ్రీశైలం జలాశ యం ఈ ఏడాది మరోసారి నిండుకు ఒడలా మారింది. ఎగువ ప్రాంతాల నుండి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ జలాశయంలోకి ప్రవహి స్తుండటంతో అధికారులు జలాశయ గేట్లను ఎత్తి సాగరకు నీటిని విడుదల చేస్తు న్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 76,739 క్యూసెక్కుల నీరు చేరుతోంది. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయం 883.70 అడుగులకు చేరుకుంది గతంలో జూలై 8న సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి నాలుగు గేట్లను ఎత్తి నీరు వదిలారు. తర్వాత వరద తగ్గడంతో జూలై 15న గేట్లను మూసివేశారు.

## మాయపట్నం ప్రజలకు

### తక్షణ సాయం చేయండి - కలెక్టర్ కు పవన్ ఆదేశం



**వెలగపూడి :** కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో రాకాసి అలల ఉద్ధృతి కారణంగా మాయపట్నం గ్రామం జలమయం కావడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించారు. మాయపట్నం గ్రామంలోని ప్రజలకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. కాకినాడ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులతో పవన్ వర్చువల్ గా సమీక్ష నిర్వహించారు. అధికారులు అక్కడి ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ, మాయపట్నం వద్ద అలల తాకిడి తీవ్రంగా ఉండటంతో అనేక ఇళ్ళు నీట మునిగినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి, వరద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయక చర్యలు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా, వారికి ఆహారం, పాలు, మరియు మంచి నీరు తక్షణమే అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వైద్య సిబ్బందిని, ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని దిశానిర్దేశం చేశారు.రానున్న రోజుల్లో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. గతంలో అక్కడి తీరంలో చేపట్టిన రక్షణ చర్యలు, నిర్మించిన రక్షణ గోడ, జియో ట్యూబ్ గురించి కూడా ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యత ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్



**హైదరాబాద్, :** నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ది పేట, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయన్న వాతా వరణశాఖ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫా బాద్, మంచిర్యాల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరు పులు, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచి ర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్ద పల్లి, జయ శంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్త గూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

## నీట్‌లో స్థానిక కోటాపై

### తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




**హైదరాబాద్:** తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ గత ఏడాది తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించింది.హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసింది తెలంగాణ ప్రభుత్వం. గత ఏడాది మాత్రం పిటీషనర్లకు మినహాయింపు ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు విద్యార్థులు. తెలంగాణలో పుట్టి పదోతరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీషన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11,12వ తరగులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామనితెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి

## బజార్ హత్నూర్ సబ్ ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్ ని సన్మానించిన బిజెపి మండల కార్యవర్గం




**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 23** :-ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని బజార్ హత్నూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఐ ని మండల నాయకులు సన్మానించారు. ఈ సందర్భం లో ..నాయకులు మాట్లాడుతూ మా తరపున గాని బిజెపి పార్టీ తరపున శాంతి భద్రతలకు ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఆటంకం కలిగించ బొమని అన్ని విధాలా మా తరపున సహాయ సహకారాలు ఉంటాయని అదే విధంగా మీ సేవలు కూడా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా ఉండాలని ఉంటాయని ఆశిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాంత్రికరణ వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు కూలీలు, డబ్బు, సమయం, ఆదావుతుందని

**వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు.**





**వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 23 (తెలంగాణ పత్రిక)::**యాంత్రికరణ వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు కూలీలు, డబ్బు, సమయం, ఆదావుతుందని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు.మండల పరిధిలోని హస్తాల్పూర్ గ్రామంలోబుధవారం నరసింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ట్రాక్టర్ ద్వారా ఓరలు చేసే పరికరం పై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సీజన్లో కూలీల కొరత కారణంగా ఇబ్బందులు ఏర్పడే రైతులకు ఈ యంత్రం ద్వారా గంటకి ఐదు నుండి ఆరు ఎకరాలవరకు ఓరలు తయారు చేసుకోవచ్చు. దీని ద్వారా ఎకరానికి అయ్యే ఖర్చు 2000 నుంచి 2500 వరకు ఆదా చేసుకోవచ్చని వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు ఈ కార్యక్రమంలో అజిత్ అలీ, వందన, మరియు రైతులు పాల్గొన్నారు

## విద్యార్థుల బంద్ పిలుపును పట్టించుకోని ప్రైవేట్ విద్యా సంస్థలు!



**అశ్వారావుపేట తెలంగాణ పత్రిక టౌన్ 23జులై :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ప్రైవేట్ కాలేజ్ లు స్కూల్స్ బంద్ పిలుపును పట్టించుకోని యాజమాన్యం ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన కార్పొరేట్ విద్యా వ్యవస్థ కథనం ప్రకారం, విద్యా రంగంలోని అనేక సమస్యలకు వ్యతిరేకంగా మౌలిక సదుపాయాల లోపం, ఖాళీగా ఉన్న పోస్టులు, అధిక ఫీజుల దోపిడీ, విద్యార్థులకు మరుగుజాల సదుపాయాలు లేకపోవడం వంటి అంశాలకు నిరసనగా విద్యార్థి సంఘాలు జూలై 23, 2025న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి.అయితే, ఈ బంద్ పిలుపును పలు ప్రైవేట్ స్కూల్లు, కాలేజీలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పట్ల కనీసం చిత్తశుద్ధి చూపకుండా, తరగతులను యథాప్రకారంగా కొనసాగిస్తూ, వాణిజ్య వాసనతోనే వ్యవహరించాయి.ప్రైవేట్ వ్యవస్థ 'ఫీజు' కన్నా 'విద్యార్థి హక్కుల'పై శ్రద్ధ చూపించలేదా?విద్యా వ్యవస్థను వ్యాపారంగా మలచిన కార్పొరేట్ సంస్థలు, విద్యార్థుల బంద్ పిలుపును పట్టించుకోవడం గానీ, విద్యార్థుల సమస్యల పట్ల స్పందించడం గానీ చేయకపోవడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది.

## ఆర్టీసీ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో మహాలక్ష్మి సంబరాలు




**నర్సంపేట జులై 23 తెలంగాణ పత్రిక :**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో 200కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680కోట్ల ప్రయాణ చార్జీలను ఆధాచేసుకున్న సందర్భంగా మహాలక్ష్మి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి , నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ , ఆర్డిఓ పి. ఉమారాణి పాల్గొని బెస్ట్ ఉమెన్ ప్యాసెంజర్ లు గౌతమి, స్వప్న, స్రవంతి గార్లను శాలువతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అనంతరం మహాలక్ష్మి ఫ్రీ ట్రావెల్, మహిళా సాధికారత అనే అంశం మీద వ్యాసరచన రాసిన విజేతలు గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు హెప్సిబా, రియాజ్ సుల్తానా మరియు గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థినులు స్నితిక, నంధిత లను బహుమతులు అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ నర్సంపేట డిపో ఉద్యోగుల సహకారంతో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం విజయవంతగా నడుస్తుందని మహిళా ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్ , తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి , మెప్మా ఏ డి ఎం సి .వహీదా , డీపీఎం లు అనిల్, శంకర్, డిఆర్డిఏ డిస్ట్రిక్ ఆఫీసర్ రేవతి అన్ని మండలాల మహిళా పొదుపు సంఘాల అధ్యక్షులు అతిథులు గా డిపో సూపరెండెంట్ రంజిత్ ,సూపర్ వైజర్లు, ఆఫీస్ స్టాఫ్ డిపో ఉద్యోగులు అన్ని మండలాల మహిళా సంఘము సభ్యులు పాల్గొని ఆట పాటలతో నృత్యాలు చేసి సంబరాలు చేసుకున్నారు.

## ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ విధుల బహిష్కరణ



**మఠంపల్లి, జూలై 23(తెలంగాణ పత్రిక):**మఠంపల్లి మండల పరిధిలో గల వివిధ గ్రామ పంచాయతీ లలో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ బుధవారం నుండి తమ విధులను బహిష్కరించారు. గత నాలుగు నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎం పి డి ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లోఆపరేటర్స్ డి. నరసింహ రావు,డి. రాంబాబు, జి. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

**3 కోట్ల ఉచిత బస్ టికెట్లపై జిల్లా మహిళలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ప్రయాణం**
**110 కోట్ల రూపాయలు ఆదా**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలో సంబురాలు**






**సిరిసిల్ల టౌన్ జూలై 23(తెలంగాణ పత్రిక):**మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నది. 2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సంబరాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో బస్సులు నిర్వహించే సంస్థలు లేవని గుర్తు చేశారు. తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని వెల్లడించారు. జిల్లాలోని మహిళలు దాదాపు 20 నెలల కాలంలో మూడు కోట్ల ఉచిత టికెట్లపై ప్రయాణం చేశారని వెల్లడించారు. దీంతో వారికి 110 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆదా అవుతున్న డబ్బులను పిల్లల ఆరోగ్యం, ఉన్నత చదువులు, పొదుపు ఇతర మార్గాల్లో పెట్టాలని సూచించారు. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా లోని ఆయా డీఎంలు, ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న స్థలాన్ని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు మహిళలు 200 కోట్ల ఫ్రీ టికెట్స్?పై ప్రయాణం చేశారని, వాటి విలువ రూ.6,680 కోట్లు అని ఆర్టీసీ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న పలువురు మహిళలను కలెక్టర్, డీఎంలు, అధికారులు సన్మానించారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సంబురాల్లో సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ ప్రకాశరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుంది ఎమ్మెల్సీ మల్లన్న



**తుర్కపల్లి, జులై 23( తెలంగాణ పత్రిక):**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుమార్తె సక్పాల్ పటేల్ జన్మదినం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 2200 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించి వారు ఒక మంచి స్థాయిలో ఉండాలని తమ అభిప్రాయం అన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సకల సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు అందరూ టీచర్లు చెప్పినది మంచిగా నేర్చుకొని ఒక మంచి స్థాయికి ఎదగాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో మంచి విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విదార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందితే విద్యార్థులకు కలెక్టర్ సైకిళ్లు పంపిణీ చేయడం ఎంతో సంతోష దాయకం అన్నారు. విద్యారులు అందరూ పోటీ తత్వంతో చదువుతూ అందరు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలన్నారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ దొరకాలంటే తల్లిదండ్రులు పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రభుత్వ విద్యా వ్యవస్థకి పెద్దపీట వేసిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఈరోజు ప్రభుత్వ ఎమ్మెల్సీ అయ్యారు ఈ వేదిక నిదర్శనం అన్నారు. ప్రభుత్వ నియోజకవర్గం లోని విద్యార్థులందరికీ ఉచితంగా షూస్ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు.మన జిల్లాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చదివిన ప్రభుత్వ స్కూల్ నుండి ఈ కార్యక్రమం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన జిల్లా కూడా గత సంవత్సరం విద్యా వ్యవస్థలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు.జిల్లాలో పేద విద్యార్థులని గుర్తించి వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు పరిస్థితి చూసి అ విద్యార్థిని దత్తత తీసుకొని చదివించడం అజృగుతుందన్నారు గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. కొన్ని గ్రామాల్లో మూత పడిన పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యాయని అన్నారు.ఈ సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక అడ్మిషన్స్ వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం పెరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేటర్ కమిటీ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ,ఎంఈఓ మాలతి,తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో గీతారెడ్డి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ కి చెందిన పి.హనుమంత్ రావు (63), గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ కి చెందిన మహమ్మద్ అజ్మాత్ అలీ (72) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పి.హనుమంత్ రావు కు 2,00,000/- రూపాయలు, మహమ్మద్ అజ్మాత్ అలీకి 1,50,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించారు. చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మల్లేష్ గౌడ్, పాపులు గౌడ్, విఠల్, మల్ల చారి, అయోధ్య, వెంకటేష్, రాజా భాయ్, షమీమ్ బేగం, దుర్గా, ఫర్జానా బేగం తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల వృత్తుల మీద అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ

**కులాల పేరుతో బీసీ సమాజాన్ని అవమానపరిచిన ముఖ్యమంత్రి**
**బే షరతుగా బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం....**
**బీసీ జానాధికార సమితి రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే**



**ఉమ్మడి వరంగల్ జిల్లా జులై 23 తెలంగాణ పత్రిక :**బట్టలు ఉతుకునే జాతి వీర్లపెల్లి శంకర్ ఎమ్మెల్యే అయిండు చేపలు పట్టుకునే శ్రీహరి మంత్రి అయ్యిండు కులాల పేరుతో అనుచిత వ్యాఖ్యలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో అగ్రకుల ఆధిపత్య అహంకారం తో మాట్లాడిన రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బీసీ సమాజానికి కులవృత్తులు చేస్తున్న ఉత్పత్తి కులాల సేవకులాల సమాజానికి భే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం, మీరు అధికారంలోకి రావడానికి ఈ కులాల ఓట్లు కావాలి,ఆనాటి నుండి నేటి వరకు ఈ సభ్య సమాజాన్నికి మనిషి మనుగడకు శుభ్రతను ఆరోగ్యాన్ని అందించిన ఆ కులమే బట్టలుతుకునే వృత్తి రజక (చాకలి-ధోభి) కులం ఆనాదికాలంలో సౌడు మట్టి నుండి అంటూ ముట్టు మైల పట్టిన బట్టలను శుభ్రం చేసి ఈ ప్రపంచానికి సబ్బు సోడానం దించిన మొట్టమొదటి శాస్త్రజ్ఞుడు రజకులు సమాజానికి మనిషి పుట్టిన నుండి చావు వరకు అనేక కార్యక్రమాలలో సేవ చేసే వృత్తి బట్టలు పిండే రజక బిడ్డ అలాగే నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛభారత్ పితాహమాలు సంత్ గాడ్గే బాబా జీవితం మొత్తం ఈ సమాజానికి దేశానికి మొట్టమొదటి ఘోరక్షసాలలు అనాధ ఆశ్రమాలు ఏర్పాటు చేసి నిమ్న కులాలకు ఉత్పత్తి కులాలకు విద్య ఆశ్రమాలు ఏర్పాటు చేసి మూఢనమ్మ కాలను నమ్మొద్దని చదువుకుంటేనే ఆత్మగౌరవం లభిస్తుందని 156 ఆశ్రమాలను ఏర్పాటు చేసిన గొప్ప మహనీయుడు స్వచ్ఛభారత్ పితామహులు సంత్ గాడ్గే బాబా రజక (ధోభి) బిడ్డనే ఇప్పటికీ మహారాష్ట్ర లో స్వచ్ఛభారత్ సంతు గాడ్గే బాబా అనే నినాదంతోనే కార్యక్రమం నడుస్తుంది, భారతదేశ స్వతంత్రం పూర్వమే దున్నేవాడిదే భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ పోరాటం ఈ ప్రపంచానికి ఆదర్శం విస్నూర్ రామచంద్రారెడ్డి ని తన్ని తరిమిన రోజులు గుర్తుకు లేవా రేవంత్ రెడ్డి దొర గడులను కూలగొట్టి మొక్కజొన్న పండించిన చరిత్ర మర్చిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండ్లు తెరుచుకొని బట్టలు ఉతికే జాతి అంటే ఆరోగ్యాన్ని పరిచయం చేసిన జాతి బట్టలుతుకునే కులం రజకులు అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుల జనగణన చేపట్టాలని, స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్లు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన అంశాన్ని చట్టబద్ధత కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసిన చాపర్తి కుమార్ గాడ్గే కూడా ఒక రజక బిడ్డ ముఖ్యమంత్రి ,రజక కులస్తులకు బీసీ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా కులాహంకారంతో మాట్లాడుతున్న రెడ్డి దొరల పార్టీలను రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో ఓడగొట్టాలని రజక కుల బంధువులకు పిలుపునిచారు...

## ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**ఇబ్రహీంపట్నం మండలం (తెలంగాణ పత్రిక) జూలై 23:**ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.తెలంగాణ ప్రభుత్వం గత నెలలో నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను శూన్యంగా పరిశీలించి ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని, మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్.కలెక్టర్ వెంట మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ వర ప్రసాద్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రముఖ నాట్యాచార్యులు మారీదు శాంతి మోహన్ మృతి పట్ల సంతాపం తెలిపిన

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 23 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ప్రముఖ నాట్యాచార్యులు, అభినయ కూచిపూడి నాట్య నిలయం నిర్వాహకులు, కేటీపీఎస్,రిటైర్డ్ ఉద్యోగి మారీదు శాంతి మోహన్‌లి వృద్ధాప్యంతో మృతి చెందారు. పాల్వంచ గోవర్ధన గిరి కాలనిలోని ఆయన నివాసంలో ఉంచిన భౌతికకాయాన్ని బుధవారం,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సందర్శించి, భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ నాట్యాచార్యులుగా శాంతి మోహన్ తెలుగు రాష్ట్రాల్లో పేరొందిన వ్యక్తి అని, వేలాది మంది విద్యార్థులకు, యువతీ యువకులకు కూచిపూడి, భరతనాట్యంలలో తీర్చిదిద్దారన్నారు. జాతీయ, రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చి, అనేక అవార్డులు పొందారని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మణి, సాంబ, సునీల్, వేముల కొండలరావు, పాకాపాటి రోషయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన మహిళ కమిటీ నియామకం



**మఠంపల్లి, జూలై 23(తెలంగాణ పత్రిక):** మఠంపల్లి మండలం గుర్రం పోడు(కృష్ణ) తండాలో సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బానోతు నాగేశ్వరరావు నాయక్ ఆధ్వర్యంలో కమిటీ నియామకం జరిగింది. సేవాలాల్ సేన నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా భానోతు బుజ్జి, మఠంపల్లి మండలం మహిళా కమిటీ అధ్యక్షురాలిగా భూక్య నాగమణి ని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈయొక్క నియామకాలు వెంటనే అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా బానోతు బుజ్జి, నాగమణి లు మాట్లాడుతూ మా నియమకానికి సహకరించిన రాష్ట్ర రైతు సేన కమిటీ ప్రెసిడెంట్ భూక్య సంజీవ్ నాయక్ కి, జాతీయ రాష్ట్ర ,జిల్లా కమిటీలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,అనంతరం సేవాలాల్ దేవాలయంలో కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో సేవాలాల్ సేన కమిటీ సభ్యులు, భూక్య తులసియా నాయక్, రామావత్ చాందు నాయక్, సౌదాసోత్ పాండు నాయక్, భూక్య రవి నాయక్, భూక్య మట్టపల్లి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మాలోతు సువాలి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన:భూక్యా మంజు నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**మఠంపల్లి: జూలై 23 (తెలంగాణ పత్రిక):** మంచ్యా తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మాలోతు గాంగ్య నాయక్ తల్లి మాలోతు సువాని ఆకస్మిక మరణం పట్ల మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయక్ బుధ వారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు నివాళులర్పించిన వారిలో హుజూర్ నగర్ నియోజకవర్గం సేవాలాల్ అధ్యక్షులు బాణోతు తులసి రామ్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాజీ సర్పంచులు కోటియా నాయక్, రాయసీల్ నాయక్, కిషన్ నాయక్, సక్రియ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకు డు మాలోతు బాబు నాయక్, చెత్త నాయక్, గంగా నాయక్, నాగనాయక్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షంతో హౌసింగ్ బోర్డ్ కాలనీలలోని పలు ఇళ్లలోకి చేరిన వరద నీరు

**- సహాయక చర్యలు చేపట్టిన బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్**




**కరీంనగర్ టౌన్,జూలై23(తెలంగాణ పత్రిక)** కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి వరద నీరు పోటెత్తి, కాలనీలో నీ పలు ప్రాంతాలు జలమయంగా మారాయి. బుధ వారం కురిసిన భారీ వర్షానికి కాలనీలో ని పలు ప్రాంతాల ఇళ్లలోకి వరద నీరు చేరింది. విషయం తెలుసుకున్న బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ తోట సాగర్ వెంటనే స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కి కాలనీలో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలను వివరించారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో వర్షపు నీటిని క్లియర్ చేయించారు. అలాగే శివాలయం నుండి బైపాస్ వెళ్లే రోడ్డు కూడా వర్షం నీరును కూడా క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, శ్రీనివాస్, మహేష్, సంజీవ్, సుధాకర్, రవి, శ్రీనివాస్,రాజ్ తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ కి చెందిన మహిరన్స్ కు గోల్డ్ మెడల్



**కరీంనగర్ టౌన్,జూలై23(తెలంగాణ పత్రిక)** తెలంగాణ స్టేట్ స్కూల్ స్పో ర్ట్స్ ఆధ్వర్యంలోహైదరాబాద్ లో జరిగిన 12వ సౌత్ ఇండియా నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కరీంనగర్ నగరానికి చెందిన మహిరాన్స్ రెండు బంగారు పతకాలనుసాధించాడు. సెయి ట్ జార్జ్ స్కూల్లో యూకేజీ చదువుతున్న మాస్టర్ మహిరాన్స్ ఒకవైపు చదువుతోపాటు కరాటే లో అద్భుత ప్రతిభ సాధిస్తున్నారు. మహిరన్స్ అటు చదువుతో పటు ఇటు కరాటేలో కూడా రాణిస్తున్నాడు. ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, ఇంతటి ఘన విజయానికి కారణం కోచ్ ఇంద్ర సురభి అని వారు ఇచ్చిన శిక్షణ తోనే ఇంతటి విజయం సాధ్యపడిందన, పిల్లలను తీర్చిదిద్దడంలో అయన చేసిన కృషి అభినందదాయకం అని అన్నారు. కోచ్ ఇంద్ర సురభి కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. తన అద్భుత ప్రతిభ తో అందరిని అక్కట్టుకున మహిరన్స్ ని గోజురు కరాటే రాష్ట్ర చీఫ్ ఇన్స్ట్రక్టర్ సురభి వేణుగోపాల్ ఇన్స్ట్రక్టర్ లు అభినందనలు తెలియజేసారు

# కథలాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహణ







**కథలాపూర్ తెలంగాణ పత్రిక జూలై 23:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం భారత జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. కథలాపూర్ మండలాధ్యక్షులు శ్రీ మల్యాల మారుతి అధ్యక్షత జరిగిన కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ని హాజర య్యారు శాలువాతో సన్మానించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ఎన్ ఆర్ జి ఎస్ కింద గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేసిందన్నారు. ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధి కి రూ. 12 లక్షల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. 10 యేండ్ల టిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీ లో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులకు చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు అప్పులతో ఆత్మహత్య చేసుకున్నారు..బీజేపీ కి బూత్ స్థాయినుంచి కార్యకర్తలే బలమన్నారు. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు కచ్చితంగా గెలిపించుకుంటామన్నారు. ప్రధాని మోదీ అందించే పథకాలను గూర్చి గ్రామాల్లోని ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. జిల్లా నాయకత్వం మీకు అండగా ఉంటుందని..ఎప్పుడు పిలిచినా సరే ప్రచారానికి వస్తామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ప్రతి వార్డ్ సభ్యుడు, జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలని దిశా నిర్దేశం చేసారు. మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ మండలంలోని 19 సర్పంచ్ లు, 13 ఎంపీటీసీ లు జడ్పిటిసి లు గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వ వైఫాల్యలని ఎండగట్టాలన్నారు,రాష్టంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి,జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్,మాజీ అధ్యక్షులు కంటే సత్యనారాయణ,సీనియర్ నాయకులు వెంకటేశ్వర్రావు,గాందరి శ్రీనివాస్ బద్రి సత్యం,శ్రీనివాస్,ఆనంద్ రెడ్డి,అంజయ్య, గట్ల అంజయ్య,వేముల నారాయణ, జిల్లా సత్యనారాయణ,దయ్య లక్ష్మినర్సయ్య,ప్రతాప్, బీజేవైఎం అధ్యక్షులు అరె శివ,జెలందర్,అశోక్, సునీల్, లింగం,ప్రవీణ్,శ్రీకర్,ప్రణీత్ పాల్గొన్నారు.

# నేడు మఠంపల్లి లో కె టి ఆర్ జన్మదిన వేడుకలు

**మఠంపల్లి, జూలై 23(తెలంగాణ పత్రిక):** మండల కేంద్రమైన మఠంపల్లి లో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిఆదేశానుసారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు భారీ ఎత్తున కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇట్టి వేడుకలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ నందు 11 గంటలకు బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశంకలదు. ఈ సమావేశ మునకు మఠంపల్లి మండల కేంద్రం నుండి ఫంక్షన్ హాల్ వరకు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కావున మఠంపల్లి మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కమిటీల సభ్యులు, మహిళా, రైతు సంఘాల నేతలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.. లక్ష్యం వైపు పయనించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచన**
**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల ను సమీక్షించిన కలెక్టర్**





**సిరిసిల్ల టౌన్ జూలై 23(తెలంగాణ పత్రిక):** విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని.. లక్ష్యం వైపు పయనించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థల వద్ద డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు , యువతకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశామని తెలిపారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలను పరిష్కారం చేయండి







**జన్నారం భోజనపు సురేందర్ జూలై 23 (తెలంగాణ పత్రిక):** విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జన్నారం, దండేపల్లి మండలంలోని పలు హై స్కూళ్లలోని విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరణ చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యుజిల్లా కార్యదర్శి ప్రభంజనం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం లో విద్యా రంగా సమస్యలు పరిష్కారం చేయడం లో ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యా రంగానికి నేటికి కూడా విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదని, జిల్లా లో రెగ్యులర్ DEO లేదని, మండలం లో రెగ్యులర్ MEO లేదని, పూర్తి స్థాయి లో ఉపాధ్యాయులు లేక విద్యారంగం కుంటూ పడిందని, విద్యా నాణ్యత పడిపోయిందని, దేశంలో తెలంగాణ విద్యా శాతం అట్టడుగునా ఉన్నదని, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయికరణ చేస్తున్నారని, శాస్త్రియ విద్యా విధానం అమలు చేయడం లేదని అన్నారు. వెంటనే విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలిపారు.

# మాల్ టౌన్ లో ఎస్ఎఫ్ఐ విద్యాసంస్థల బంద్ విజయవంతం











**యాచారం జూలై 23 (తెలంగాణ పత్రిక):-** ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బంధు సందర్భంగా మాల్ టౌన్ లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలలు ప్రైవేట్ పాఠశాలలు బందు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని,అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ పాస్ ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 600 కోట్ల రూపాయలు వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలన్నారు .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యన భోజనం అమలు చేయాలి అని విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి అని ఈ డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# ఏఐఎస్ఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**ఏఐఎస్ఫ్ భోథ్ మండల అధ్యక్షులు మున్సిఫ్**




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 23 :- ఏఐఎస్ఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలలో బంద్ బోథ్ మండలంలో మంగళవారం రోజునా విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు విద్యావేత్తల సహకారంతో బంద్ శాంతియుతంగా జరిగింది. డిమాండ్స్. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలి.నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలి. .గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి..మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలి.విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి. ఏఐఎస్ఫ్ నేతలు విద్యా రంగంలో సంస్కరణలు, ఆర్టీసీ చట్ట అమలు, ప్రైవేట్ పాఠశాల ఫీజుల నియంత్రణ, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ మరియు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి ఏఐఎస్ఫ్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే భవిష్యత్‌లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో.... ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మున్సిఫ్. నరేష్. కార్తీక్. నిఖిల్. ముక్కురం. నితీష్. సాయి. ప్రకాష్. పాల్గొన్నారు

# నడిరోడ్డులు పై రెచ్చిపోతున్న గంజాయి బ్యాచ్...

**హైదరాబాద్‌లో అదుపుతప్పిన లా అండ్ ఆర్డర్**
**గంజాయి మత్తులో కారు ఎక్కి హల్చల్ చేసిన యువకుడు**
**భయబ్రాంతులకు గురైన కారులోని కుటుంబం**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 23 తెలంగాణ పత్రిక :హైదరాబాద్ నగరంలో కొందరు యువత గంజాయికి బానిసై వింతగా ప్రవర్తిస్తున్నారు. పట్నంలో ప్రజలను ఇబ్బంది పెడుతూ కాలనీ రోడ్లు లో హల్ చల్ చేస్తున్నారు.మూసాపేట్ నడిరోడ్డుపై ఒక యువకుడు మంగళవారం రాత్రి చేసిన రచ్చ అంతా ఇంతా కాదు,మూసాపేట్ ప్రధాన మెయిన్ రోడ్డుపై మంగళవారం రాత్రి ఒక కుటుంబం కారులో వెళుతుండగా ఒక యువకుడు కారును అడ్డగించాడు. గంజాయి మత్తులో ఏం చేస్తున్నాడో కూడా తెలియనంత స్థితిలో కారు పైకి ఎక్కి నానా హంగామా చేశాడు. ఆ యువకుడి ప్రవర్తనతో కారులో ఉన్న కుటుంబం బెదిరి పోయింది. అతని ప్రవర్తనకు భయపడిపోయి కారులో నుంచి కిందకు కూడా దిగలేదు.కారుపై నుంచి కిందకు దిగాలని ప్లీజ్ దిగమని రిక్వెస్ట్ చేశారు. పద్ధతిగా చెబుతున్నా ఆ యువకు డు లెక్క చేయలేదు.నోటికొచ్చినట్లు మాట్లాడుతూ పిచ్చిగా ప్రవర్తిం చాడు.కారు దిగి వెళ్లమన్నా వెళ్లనే లేదు.కారు అద్దం బద్దల కొట్టేందుకు కూడా ప్రయత్నించాడు,ఆ తర్వాత ఆ కుటుంబం పరిస్థితి చూసి జాలిపడిన కొందరు యువకులు ఆ యువకుడిని కారుపై నుంచి కిందకు దించి ఆ కుటుంబం తో వెళుతున్న కారు కు అతన్ని అడ్డ తొలగించిశారు.ఆ యువకుడిని కిందకు దించిన యువకులకు ఆ ఫ్యామిలీ థ్యాంక్స్ చెప్పికారులో వెళ్లి పోవడం తో ఆ కుటుంబం అక్కడ నుంచి క్షేమంగా బయటపడింది..

# బీఆర్ఎస్ నేతల మానవీయ స్పందన

**మృతుని కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం చేసిన వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్**
**"చిన్న సహాయం - గొప్ప భావన" అంటున్న బీఆర్ఎస్ నాయకుడు**



కేశంపేట, జూలై 24 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):కేశంపేట మండలంలోని లింగం ధన్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వద్దే రాములు కుటుంబానికి బీఆర్ఎస్ నాయకు లు అండగా నిలిచారు. మృతుని భార్య ఇంద్రమ్మ, కుమారుడు శివ తీవ్ర మానసిక, ఆర్థిక దుఃఖంలో ఉండటాన్ని గమనించిన బీఆర్ఎస్ సీనియర్ నేత, షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ స్పందించారు. "మానవతా బాధ్యతగా..."వద్దే రాములు కుటుంబానికి కోలుకోలేని లోటు జరిగిందని పేర్కొన్న గౌడ్, రూ.5,000 ఆర్థిక సాయం ప్రకటించి, అదే గ్రామంలోని బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు చిన్న రామస్వామి చేతుల మీదుగా నగదు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "పేదవారి బాధలు మనసు కలిచి వేస్తాయి. మన సహాయం వారికి పెద్ద ఆశ్రయంగా నిలుస్తుంది. ఇది పెద్ద మొత్తమేమైనా కావచ్చు, కాని మనస్ఫూర్తిగా ఇచ్చినది," అని అన్నారు. గ్రామస్థుల కృతజ్ఞత గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వ పథకాలు అందని పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు అండగా నిలవడం గొప్ప విషయం. ఇది ఇతరులకు ఆదర్శం కావాలి," అని తెలిపారు.?? పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బాలస్వామి, నాగిళ్ల బాలయ్య, కానుగుల శ్రీను, నాగిళ్ల కృష్ణ, కానుగుల భాస్కర్, గొడుగు చిన్న రాములు, నాగిళ్ల జంగయ్య, నాగిళ్ల ఇస్తారి, బ్యాగరి భీమయ్య, ఇతర బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ యువత పాల్గొన్నారు. గ్రామస్థులంతా లక్ష్మీనారాయణ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెన్షన్ పెంచకుంటే ఉద్యమం మళ్లీ మోగుతుంది!

**వికలాంగుల హక్కుల వేదిక ఉద్యమానికి తెర లేపిన ఎన్‌పీఆర్డీ**
**సెర్ప్ కార్యాలయం ఎదుట ధర్నా - సీఈఓ హామీతో తాత్కాలిక విరమణ**





హైదరాబాద్, జూలై 24 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కి పెంచాలని డిమాండ్ చేస్తూ, బుధవారం నాడు జోరుగా ధర్నా ప్రారంభించారు. జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్‌పీఆర్డీ) ఆధ్వర్యంలో సెర్ప్ రాష్ట్ర కార్యాలయం ఎదుట ఆందోళన జరిగింది. వర్షాన్ని లెక్కచేయకుండా నినాదాల తో విరుచుకుపడిన వికలాంగులు, ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం మళ్లీ భగ్గుమంటుందని హెచ్చరిం చారు. "పేదవారికి నిధులు.. వికలాంగుల పెన్షన్‌కు తలెత్తడం లేదు" ఎన్‌పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ, "పేదవారికి పెన్షన్ పెంపు లేదంటే ప్రభుత్వం ఎలాంటి సామాజిక న్యాయం పాటిస్తోంది?" అని ప్రశ్నించారు. పెన్షన్‌ను రూ.6,000కి పెంచి 2024 జనవరి నుంచే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న చేయూత పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన వైకల్యం ఉన్న వారికి రూ.20,000 ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలన్నారు. "ప్రతిస్పందన లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం"జూలై 5 నుంచి 23 వరకు స్థానిక అధికారులకు వినతిపత్రాలు అందించినా స్పందన లేకపోవడంపై ఆవేదన వ్యక్తమైంది. ఎన్‌పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ మాట్లాడుతూ, "వైద్య ఖర్చులతో వికలాంగులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి," అన్నారు. నైబర్‌హుడ్ సిబ్బందిపై అన్యాయం నైబర్‌హుడ్ కేంద్రాల్లో పనిచేస్తున్న వికలాంగులకు తక్కువ వేతనాలు ఇచ్చి, తర్వాత అదే సాకుతో పెన్షన్లు రద్దు చేయడం అన్యాయమని మండిపడ్డారు. "నూతనంగా ఏర్పడుతున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో సీసీలుగా వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి" అని సూచించారు. "ప్రయత్నిస్తాం": సీఈఓ దివ్య హామీ ధర్నా అనంతరం సెర్ప్ సీఈఓ దివ్య మాట్లాడుతూ, "పెన్షన్ పెంపును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. రెండు నెలల్లో పెండింగ్ పెన్షన్లు మంజూరు చేస్తాం. తీవ్రమైన వైకల్యం ఉన్నవారికి ప్రత్యేక అలవెన్స్, ఇందిరా క్యాంటీన్లలో వాటా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు. పాల్గొన్న వారు: రాజు, కాషాప్ప, స్వామి, ఉపేందర్, నాగలక్ష్మి, మధుబాబు, చంద్రమోహన్, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, భుజంగారెడ్డి, షాహిన్ బేగం, శేఖర్ గౌడ్, లలిత, బాలయ్య, సుల్తాన్ రమేష్, మేరీ, మంగమ్మ, గణేష్, లక్ష్మిపతి తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి హరీశ్ రావు ఆర్థిక సాయం



నంగునూరు, జులై 23(తెలంగాణ పత్రిక):వాటర్ హీటర్ లో పడి తీవ్ర గాయాలతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌరబోయిన పోచయ్య మనవరాలు చిన్నారి శ్రీ హన్వి (గౌరబోయిన నగేశ్ కుమార్తె)కు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ ద్వారా తక్షణ సహాయం కింద రూ.25 వేలను పంపించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన గౌరవ బోయిన పోచయ్య కుమారుడు నగేశ్ కూతురు చిన్నారి శ్రీహన్వి (18 నెలల పాప) మూడు రోజుల కిందట ఇంట్లో ఆడుతూ వాటర్ హీటర్ లో ప్రమాదవశాత్తు పడింది. దీంతో పాపకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు పాపని హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు బుధవారం నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చింతల(మంత్రి) రాంరెడ్డి, ఉల్లి మల్లయ్య, ఆకుబత్తిని రాము, కొండిల్ల రాజు, చౌదరి సంపత్ యాదవ్ లు బుధవారం ఆసుపత్రికి వెళ్లి హరీశ్ రావు పంపిన రూ.25 వేలు శ్రీహన్వి తండ్రి నగేశ్ కు అందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ఆసుపత్రి యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. శ్రీహన్వి తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# బడి బ్యాగు భారం కావొద్దు

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



గంగాధర జులై 23 (తెలంగాణ పత్రిక):గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు ప్రత్యేక చొరవ చూపించి అన్ని విషయాలను కవర్ చేస్తూ బడి బ్యాగు కేవలం మూడు కిలోలు మాత్రమే ఉండేలా కొత్త పుస్తకాలను గట్టుభూత్కూరు ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఇచ్చారు. దీంతో విద్యార్థులు ప్రతిరోజు మూడు కిలోలు మాత్రమే ఉండే బడి బ్యాగ్ తో ఏ ఇబ్బంది లేకుండా పాఠశాలకు వస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం గట్టు బూత్కూరు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పాఠ్య పుస్తకాలకు సంబంధించిన బ్యాగు పది కిలోలు ఉండడంతో విద్యార్థులకు భారంగా మారి ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. బడి బ్యాగు తేలికగా ఉండేలా చర్యలు తీసుకున్న ఎంఈఓ ప్రభాకర్ రావును ఎమ్మెల్యే అభినందించారు. రాష్ట్ర ఎడ్యుకేషనల్ డైరెక్టర్ నికోలస్ తో ఫోను మాట్లాడి ఎంఈఓ పనితీరును వివరించారు. గట్టుభూత్కూరు ప్రభుత్వ పాఠశాల లో అనుసరిస్తున్న మూడు కిలోల విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బడి బ్యాగ్ మూడు కిలోలు మాత్రమే ఉండేలా వినూత్నంగా ఆలోచన చేసిన ఎంఈఓ ప్రభాకర్ రావును సన్మానించారు.

# విత్తనాలు, ఎరువుల దుకాణాల తనిఖీ



నంగునూరు, జులై 23(తెలంగాణ పత్రిక):సిద్ధిపేట జిల్లా నంగు నూరు మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను బుధవారం నంగు నూరు మండల వ్యవసాయ అధికారి గీత, రాజగోపాలపేట ఎస్సై వివేక్ తనిఖీ చేశారు. విత్తన దుకాణాలు స్టాక్ రిజిస్టర్లు, స్టాక్‌లో ఉన్న విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులను విక్రయించి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే 100 కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు.ం

# నేడు వైరాలో అంగరంగ వైభవంగా టి యు డబ్ల్యూ జే జిల్లా మహాసభలు

**ముస్తాబైన శబరి గార్డెన్**
**రానున్న మంత్రులు ఐజేయు అగ్రనేతలు**




తెలంగాణ పత్రిక: జులై 23 ఖమ్మం స్టాపర్/ వైరా: టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా మహాసభలు ఖమ్మం జిల్లా వైరా లోని శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరగనుంది. ఈ జిల్లా మహాసభలకు శబరి గార్డెన్ సుందరంగా ముస్తాబయింది. ఈ మహాసభలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు ఎంపీలు కార్పొరేషన్ చైర్మెన్ లు పలువురు ప్రభుత్వ అధికారులతో పాటు ఐజే యు టి యు డబ్ల్యూ జే అగ్రనేతలు పాల్గొనున్నారు .ఈ యొక్క జిల్లా మహాసభలో కు ఖమ్మం జిల్లాలోని టీయూడబ్ల్యూఐజేయు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వైరా ఆహ్వాన సంఘం పేర్కొంది. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు ,పులి కృష్ణార్జునరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమందల విజయ్ ,గద్వాల్ రవీందర్, సత్తెనపల్లి లక్ష్మాచారి, ఆది శ్రీకాంత్ ,అక్కిశేటి రవితేజ, సూతకాని శ్రీకాంత్ ,అతావుల్లా, ప్రశాంత్, చెర్రీ మహేష్ ,మురళి ,రాము తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి సిసి రోడ్డు పనులు ప్రారంభం



జమ్మికుంట జూలై 23 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి 19వ వార్డులో 5 లక్షల రూపాయల సిసి రోడ్డును ప్రారంభిం చుకోవడం జరిగింది. దేశిని స్వప్న కోటి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ నిధులు ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిధులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడతల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో నిధులు మంజూరుకు ఇవ్వడం జరిగింది. మా ప్రాంతం ప్రజల తరఫున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడతల ప్రణవ్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు. చాలా కాలం నుండి ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ రోడ్డు వేయాలని మా దృష్టికి మా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారు ఈ రోడ్డుతో ఈ ప్రాంతానికి చాలా సౌకర్యంగా మెయిన్ రోడ్డుకు దగ్గరగా ఉంటుంది ఎమర్జెన్సీ ఉన్నప్పుడు అంబులెన్స్ గానీ కార్లు గాని ట్రాక్టర్లు గాని రావడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. కావున ఈ రోడ్డు మంజూరు పట్ల మా ప్రాంత ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్,ఎర్రం సతీష్ రెడ్డి, ఎలగందుల శ్రీహరి,పిట్టల రమేష్,ఉడుత వెంకటేష్,సంకిస సురేష్,రాజ్ కుమార్,రామచంద్రం. శ్రీను,ఆడెపు రాయనర్స్,ఎండి ఖాదర్,ఎండి రహీం,రాజ కొమురయ్య,చక్రపాణి,ఎండి ఇస్మాయిల్,ఎండి జావిద్,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

**బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్**
**అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు**



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జులై 23 : ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని ఏకన గూడెం గ్రామ శివారులో రోడ్డు గండి పడడం జరిగింది దయచేసి ప్రయాణికులు గమనించగలరు గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా ములుగు జిల్లాలో కు రుతున్న వర్షాల కారణంగా రానున్న మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున వెంకటాపురం మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అన్నారు నదులు, వాగులు వంకలు చెరువులు కుంటలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నందున కావున కాలినడకన మరియు వాహనాలతో రోడ్డుదాటేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉధృతంగా ప్రవహించే ప్రదేశానికి వెళ్లి అమ్మ దానికి గురి కావద్దని సూచించారు.

# జనసేన సభ్యత్వ ప్రారంభం




మఠంపల్లి, జూలై 23(తెలంగాణ పత్రిక): మఠంపల్లి మండలం ఉమ్మడి భీల్యా నాయక్ తండా,నిమ్మ తండాలోని జనసేన పార్టీ మూడవ విడత క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధ వారం ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ యొక్క విధివిధానాల గురించి అదే విధంగా, పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలనే అంశాల ను కార్యకర్తలకు వివరించడం జరిగింది. ఈ యొక్క సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ ఎంతో ఆర్థికంగా వారి కుటుంబానికి సహాయంగా ఉంటుందని తెలియజేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ నాయకులు ధర సిద్దు నాయక్, గోవిందు నాయక్ సక్రు, కిరణ్, రాజా, సైదు, మధు,కోటేష్,వీరన్న, సుబ్బర్,నాగచైతన్య,నాగ, మాంజి, నాగేంద్ర, సైదులు,రమేష్, సాయికుమార్,రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన జి.జాన్ ప్రసాద్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 23తెలంగాణ పత్రిక :**సికింద్రాబాద్ బెంచ్ రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ మెంబర్ గా జి. జాన్ ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన 1986 బ్యాచ్ ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐ.ఆర్.టి.ఎస్) కు చెందినవారు.ఈ నియామకానికి ముందు జి.జాన్ ప్రసాద్ 2023 ఏప్రిల్ 06 నుండి అమరావతి బెంచ్‌లోని రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌లో మెంబర్ గా భాధ్యతలను నిర్వహించారు.గతంలో జి.జాన్ ప్రసాద్ భారతీయ రైల్వేలలోని వివిధ జోన్ల ఆపరేషన్స్,వాణిజ్య విభాగాలలో అనేక ముఖ్యమైన ఎగ్జిక్యూటివ్,మేనేజీరియల్ పదవులను నిర్వహించారు.ఆయన నిర్వహించిన పదవులలో దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్, నైరుతి రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్,దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా భాధ్యతలను నిర్వహించారు.ఆయన చెన్నైలోని సదరన్ రీజియన్ కి సి.ఎన్.ఓ.ఆర్.(కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) చీఫ్ జనరల్ మేనేజర్‌గా కూడా పనిచేశారు. రైల్వేలలోవాణిజ్య, ఆపరేషన్స్,క్లెయిమ్‌లు పరిష్కరించడంలో జి.జాన్ ప్రసాద్ చాలా అనుభవాన్ని కలిగి ఉన్నారు.దక్షిణ మధ్య రైల్వేలో పనిచేసిన కాలంలో దక్షిణ మధ్య రైల్వేలో మొబైల్ యాప్ ద్వారా అన్‌రిజర్వ్డ్ టికెటింగ్ వ్యవస్థ యొక్క డిజిటలైజేషన్ ప్రవేశపెట్టడానికి ఆయన అపారమైన కృషి చేశారు.జి. జాన్ ప్రసాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు.ఇంకా,ఆయన జర్మనీలో ఒక సంవత్సరం ఆపరేషనల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లో స్వల్పకాలిక మల్టీ మోడల్ లాజిస్టిక్స్ మాడ్యూల్‌ను కూడా పూర్తి చేశారు..

## భారీ వర్షంతో హౌసింగ్ బోర్డ్ కాలనీలలోని పలు ఇళ్లలోకి చేరిన వరద నీరు.

**సహాయక చర్యలు చేపట్టిన బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్..**





**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 23:**కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి వరద నీరు పోటెత్తి, కాలనీలో నీ పలు ప్రాంతాలు జలమయంగా మారాయి. బుధవారం కురిసిన భారీ వర్షానికి కాలనీలో ని పలు ప్రాంతాల ఇళ్లలోకి వరద నీరు చేరింది. విషయం తెలుసుకున్న బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ తోట సాగర్ వెంటనే స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ ,, కలెక్టర్ కి కాలనీలో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు . దీనిపై అధికారులు వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో వర్షపు నీటిని క్లియర్ చేయించారు. అలాగే శివాలయం నుండి బైపాస్ వెళ్లే రోడ్డు కూడా వర్షం నీరును కూడా క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, శ్రీనివాస్, మహేష్, సంజీవ్, సుధాకర్, రవి, శ్రీనివాస్,రాజ్ తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ అభివృద్ధి పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జోష్ మరింతగా పెరిగింది

**- ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్**





**సత్తుపల్లి, జులై 23 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో అందిసున్నసంక్షేమ అభివృద్ధి పథకాలతో నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జోష్ మరింతగా పెరిగిందని ఎమ్మెల్యే రాగమయి దయా నంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయా నంద్ తెలిపారు. బుధ వారం తెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం మహిళామణులకు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన నాటి నుండి ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో 200 కోట్లు మహిళలు ఉచిత రవాణా ప్రయాణాలు చేసి 6680 కోట్లు ప్రయాణ ఛార్జిలను ఆదా చేసుకున్న సందర్బంగా బుధవారం సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర మహిళా మణులు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. బస్సు ప్రయాణికుల తో ప్రయాణం చేసి ప్రభుత్వం అందించిన ఉచిత బస్సు పథకం గురించి స్వయం గా మహిళా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఒక్క సత్తుపల్లి బస్ డిపో లో మాత్రమే 1,73,32,735 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు అని అందుకు గాను 61.43 కోట్లు ఒక్క సత్తుపల్లి బస్ డిపో లో మహిళలు లబ్ది పొందారు అని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలిపారు. ఖమ్మం ఆర్టీసీ రిజియాన్ లో 7.38 కోట్లు ఉచిత ప్రయాణలు మహిళలు లబ్ది పొందారు అని ఎమ్మెల్యే, రవాణా శాఖ అధికారులు..తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం అందించడం వల్ల ఆర్థికంగా మహిళలకు కుటుంబ ఆరోగ్య పొదుపుకు కూడా ఉపయోగపడిందని, ఈ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అన్ని సంక్షేమ పథకాల్లో పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర మంత్రి తుమ్మలకి, పొంగులేటి కి ధన్యవాదములు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ బండ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద12,000 రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకి అన్ని పథకాలు అందుతున్న తరుణంలో మహిళల్లో ఆనందోత్సాహాల్లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి ఆర్టీసీ డిఎమ్, రవాణా శాఖ అధికారులు, ఆర్టీసీ ఉద్యోగులు, మహిళా లబ్ధిదారులు, సత్తుపల్లి వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీతోనే గ్రామ స్వరాజ్యం సాకారం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి**
**గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్**







**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 23:**రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కోడె రమేష్ మాట్లాడుతూ గ్రామం స్వయం పాలనతో స్వయం సమృద్ధి సాధిస్తేనే అసలైన స్వరాజ్యం సాకారమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ నమ్మారని, పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలు అని అభివర్ణించారు. రాష్ట్రంలోని గ్రామాల్లో గాంధీ ఆశయాలకు పూర్తి భిన్నమైన పరిస్థితి ఉందని స్వయం పాలనకు తూట్లు పొడిచారని స్వయం సమృద్ధి స్ఫూర్తిని దూరం పెట్టారని మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నీరుగారుస్తోందని అన్నారు.గ్రామాభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ వైఖరి కాంగ్రెస్ కు భిన్నంగా ఏమీ లేదని,తెలంగాణ ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకే ప్రయత్నించిందని గ్రామసభలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎమ్మెల్యే సిఫార్సుల ద్వారా సంక్షేమ పథకాల లబ్ది దారులను ఎంపిక చేసిందని అన్నారు.ఫలితంగా రేషన్ కార్డు నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పొందే ఇల్లు వరకు అర్హతలున్న ఎంతోమంది నష్టపోయారని 14వ,15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా ఉపయోగించలేదన్నారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అని నమ్మి గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేందుకు అనేక చర్యలు చేపట్టారన్నారు.కేంద్రంలో బీజేపీ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాలకే ఇచ్చే ఏర్పాటు చేశారని,15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు గ్రామ పంచాయతీతో పాటు మండల, జిల్లా పంచాయతీలకు కూడా నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేశారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పెంచడమే కాకుండా ఈ నిధుల ద్వారా గ్రామాల్లో సంపద సృష్టికి ప్రత్యేక మార్గదర్శకాలు ఇచ్చారన్నారు.గ్రామాలలో మరుగుదొడ్లు,స్మశాన వాటికలు,రైతు వేదికలు,హరితహారం కింద మొక్కలు నాటడం వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అమలవుతున్నాయన్నారు.మంచినీటి సరఫరా కోసం జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించిందని ప్రధానమంత్రి సడక్ యోజన కింద ప్రతి గ్రామం లో పక్కా రోడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించిందన్నారు. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ప్రతి సంవత్సరం భూవిస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి రైతు కుటుంబానికి రూ.6000 ఇస్తున్నారని, వ్యవసాయ ఉత్పత్తుల ఎంఎస్పీని రెండింతలు పెంచిందని వడ్లు,పత్తి వంటి పంటలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని, గ్రామాభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా మోదీ సంకల్పం సాకారం కావాలన్నా అంకిత భావం ఉన్న నాయకుడు ఉండాలన్నారు.చిత్తశుద్ధితో పనిచేయ గలగే లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోందన్నారు.బిజెపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించి,మీ గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని,తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం సహకారం రూ.12 లక్షల కోట్లు,ఉజ్వల యోజన కింద 12 లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేటాయించారన్నారు.ఆవాస్ యోజన కింద 2.50 లక్షల పేదలకు ఇండ్లు కేటాయించారని,ప్రతి నెలా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 2 కోట్ల పేదలకు ఉచిత బియ్యం,ఉపాధి హామీ పథకం కింద 56 లక్షల మందికి దినసరి వేతనం,కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 80 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు,31 లక్షల రైతులకు ఏటా రూ.6000 చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి,ఆయుష్మాన్ భారత్ కింద ఏడాదికి ఒక కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం 83 లక్షల మందికి ప్రయోజనం,75 లక్షల ముద్రా రుణాలు, మొత్తం రూ.70వేల కోట్ల రుణం,పీఎం స్వనిధి కింద 4 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు, మొత్తం రూ.1200 కోట్ల రుణం,రూ.6300 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, ఎన్టిపిసి పవర్ ప్లాంటుతో తీరిన విద్యుత్ కొరత, ఎం ఎస్ పి కి ధాన్యం, పత్తి సేకరణకు రూ.3 లక్షల కోట్లు,నిజామాబాద్లో పసుపు బోర్డు ప్రారంభం,చేనేత కార్మికుల కోసం రూ.1500 కోట్లతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్,స్వచ్ఛ భారత్ కింద 31 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం, బీబీనగర్ లో ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ఆసుపత్రి,సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రారంభం వంటి పథకాలు అందించారన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేసేలా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి అని అన్నారు.గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ,కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీ అని వారి కష్టం ఎప్పుడూ మర్చిపోదన్నారు మండలంలో గెలిపి లక్ష్యం కావాలని ఎన్నికలలో కాషాయ జెండా రెపరెపలాడాలని కోరారు కేంద్ర ప్రభుత్వ నిధులతోని అభివృద్ధి జరుగుతుందని ప్రజలందరికీ తెలుసునని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆరు గ్యారంటీల అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేరని బిజెపి కుటుంబ సభ్యులంతా గెలిపి లక్ష్యంగా కంకనా బద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మాజీ మండల అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీది ప్రసాద్ రెడ్డి, దేవసాని కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శిలు మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎలేందర్, మోహన్, నర్సింలు, గణేష్ రెడ్డి, నాగరాజు గౌడ్, దుర్గేష్, చంద్రం యాదవ్, దేవరాజు, సీనియర్ నాయకులు పత్తి స్వామి, లక్ష్మీపురం రాజు గౌడ్, కిషన్ రావు, సర్వోత్తమ్, డాక్టర్ సత్యనారాయణ, రాజిరెడ్డి, అంజన్ రావు, రవీందర్, శ్రీనివాస్ చారి, నరేష్, రాజేష్, దేవేందర్ యాదవ్, తిరుపతి, దేవరాజు, రాజు, నర్సింలు, రాజిరెడ్డి, రాజు, నరేష్, నవీన్, రాకేష్ ,శ్రీనివాస్ ,హరీష్, ప్రశాంత్ రావు, రమేష్ రాజు, మారుతి శ్రీనివాస్, నరేష్, బాబు, నర్సింలు, దేవరాజు, ఆంజనేయులు, అనిల్ తోపాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ ఎస్ హాయంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి

**బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి పథంలో పరుగులు పట్టించిన మాజీ సీఎం కేసీఆర్**
**మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ అన్నారు**



**రాయికోడ్ తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావుజూలై 23** బిఆర్ఎస్ హాయంలో ఎన్నో అభివృద్ధి పనులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ... నాగ్వార్ నచౌరస్తా నుంచి మాటూరు ఎక్స్ రోడ్ వరకు నాలుగు కోట్ల 50 లక్షల బీటీ రోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు. న ల్లంపల్లి చౌరస్తానని చెప్పి పీపడ్ పల్లి వరకు బీటి రోడ్డుకు రెండు కోట నలభై లక్షలు నిధులతో రోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి మూడు కోట్ల 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. మహాబత్పూర్ గ్రామం నుండి పాంపాడు వరకు ఒక కోటి 35 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మామిడిపల్లి చౌరస్తా నుండి మామిడిపల్లి గ్రామం వరకు 54 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు శంషాబాద్ చౌరస్తా నుండి ఉలిగెర గ్రామం వరకు ఒక కోటి 25 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పీపడ్ పల్లి నుండి రామోజీ పల్లి వరకు ఒక కోటి 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జంబ్గీ చౌరస్తా నుండి జంబ్గీ గ్రామం వరకు ఒక కోటి 25 లక్షల వరకు నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. రాయికోడు గ్రామం నుండి మాదాపూర్ వరకు 35 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు . మగ్వార్ బ్రిడ్జికి మూడు కోట్ల 12 లక్షల నిధులతో బ్రిడ్జి పనులు చేశామన్నారు.సింగీతం నుంచి మొరాటిగా వరకు ఐదు కోట్ల 11 లక్షలతో బీటీ రోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు. రాయిపల్లి బ్రిడ్జికి ఒక కోటి యాభై లక్షల పైన నిధులతో పనులు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్లకు ఒక కోటి పైన నిధులతో పనులు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి సిసి రోడ్లు కమ్యూనిటీ భవనాలు, గ్రామ క్రంచాయితీకి ట్రాక్టరు గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, మండలంలోని ఏడు సెక్టార్లకు రైతుబంధులకు గాను ఒక్కొక్క రైతు వేదిక 22 లక్షలతో నిధులతో రైతు వేదిక నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నల్ల కలెక్షన్ ఇప్పించడం జరిగింది అన్నారు. ప్రతి గ్రామంలోని పాఠశాలకు మన ఊరు మనబడి కింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. హాస్టల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రతి గ్రామానికి వైకుంఠధామం కింద పది లక్షల నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. డంప్యాడ్ డంప్ యార్డ్ కు రెండు లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు . సీఎం ప్రత్యేక నిధుల కింద ఎస్ డి ఎఫ్ ద్వారా ప్రతి గ్రామానికి 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అన్నారు. గడచిన పది సంవత్సరాలలో బిఎస్ఎస్ సాయం లో మండలం అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనడం సరైనది కాదని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులకు మళ్ళీ రినువలు చేసి ఇప్పటివరకు పనులు చేయకుండా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. మంజూరైన రోడ్లకు ఇప్పటివరకు పనులు పూర్తి చేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అభివృద్ధి అంటేనే కెసిఆర్ కేసీఆర్ అంటే అభివృద్ధిని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీవరం వైస్ చైర్మన్ తుకారం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఆబెద్ ఆల్లి, మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి బీ ప్రవీణ్ కుమార్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్, నాయకులు రాములు, సంగమేశ్వర్, రాజు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు

**స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.**





**సంగారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బాబు రావు సంగారెడ్డి జిల్లా మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయం సహాయక సంఘాల మహిళల కు ?64.81 కోట్లు చెక్కులు పంపిణి మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రూ 6680 కోట్ల లబ్ది రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశాం రాష్ట్రంలోని మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అందోల్ లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు. స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు . డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు 53.92 కోట్లు (516 సంఘాలకు),వడ్డీ లేని రుణాలు: 10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: 51.30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: ?64.81 కోట్లు చెక్కులు అందజేశారు.అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్డిఓ జ్యోతి, ర్ డి ఓ పాండు , ప్రజాప్రతినిధులు ,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు . మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి యూత్ రాష్ట్ర నాయకులుపాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్ద పీట

**200 కోట్లు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాలు**
**ఇప్పటికైనా కెటిఆర్, హరీష్ రావు ఉచిత బస్సు ప్రయాణలను స్వాగతించాలి**
**త్వరలోనే తిప్పాపూర్ బస్టాండుకు నూతన శోభ**
**వేములవాడ బస్సు డిపో ద్వారా 1 కోటి 55 లక్షల ప్రయాణాలు ద్వారా సుమారు 57 కోట్లు 66 లక్షలు ఆదా**
**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**వేములవాడ లో ఆర్టీసి సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్**




**వేములవాడ, జూలై,23, తెలంగాణ పత్రిక:** ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మరో మైలురాయిని అధిగమించిన నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని ఆర్టీసి డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన సంబరాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళలను, విద్యార్థులను ప్రభుత్వ విప్ సన్మానించారు.వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణించారని తద్వారా 6680 మేర కొట్లుమహిళలు అదా అయ్యిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో చాలా వరకు మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మిగిలిన డబ్బులను ఆదాచేసుకుని వాటి ద్వారా చిట్టీలు వేస్తున్నామని మహిళలు చెప్పడం ప్రజా ప్రభుత్వని కి గర్వకారణం అన్నారు.వేములవాడలో డిపో పరిధిలో 6 మండలాలు పరిధిలో మహిళా ప్రయాణికులు సుమారు 1 కోటి 55 లక్షలు మంది ప్రయాణం చేశారని తద్వారా 57 కోట్ల 66 లక్షలు రూపాయలను హెూదా చేసుకున్నారని ప్రతిరోజు సంఘ టన 26,330 మంది మహిళలు ఆర్టీసీ బస్సులో ప్రయాణి స్తున్నారని తెలిపారు.మహిళలకు 500 కే ఉచిత సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు..రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు...గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనాడు ఆర్టీసీ సంస్థ సంక్షోభంలో ఉండేదని కానీ ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ డిపోల్లో ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి తెలిపారు.బస్సు ప్రయాణలు జరగడం వలన చిరు వ్యాపారులకు, కిరాణా దుకాణ దారులకు ఎంతో మేలు జర్నుతుందన్నారు.ఇప్పటికైనా కెటిఆర్, హరీష్ రావు ఉచిత బస్సు ప్రయాణంలను స్వాగతించాలి.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తొలినాళ్లలో మహిళను అవమానపరిచేలా మాట్లాడినా కెటిఆర్,హరీష్ రావు వారిని చులకనగా చూస్తూ మాట్లాడారని అన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసి 200 కోట్ల ప్రయాణాలు చేశారని ఇప్పుడు కేటిఆర్ , హరీష్ రావు ఏమంటారని విప్ ప్రశ్నించారు.ఇప్పటికైనా కెటిఆర్ హరీష్ రావు మహిళలు క్షమాపణ చెప్పాలని ఈ పథకం దిగ్విజయంగా కొనసాగడం పట్ల వారు ప్రభుత్వానికి అభినందలు తెలపాలని సూచించారు.మహిళలు దర్జాగా ఆర్టీసి బస్సులు తమ స్వంత వాటిగా భావించి ప్రయాణాలు చేస్తున్నరని అన్నారు.మన ప్రాంతంలో బుస్సు ల సంఖ్య తక్కువగ ఉంటే మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బస్సుల సంఖ్య పెంచాలని కోరడం జరిగిందని ఇప్పటికే కొన్ని బస్సులను పెంచడం జరిగిందని త్వరలోనే ఇంకా బస్సుల సంఖ్య పెంచడం జరుగుతుందన్నారు. త్వరలోనే తిప్పాపూర్ బస్టాండ్ కు నూతన శోభగత ప్రభుత్వంలో తిప్పాపూర్ బస్ స్టాండ్ తీసివేస్తం అంటే నిలబడి దానిని ఆపడం జరిగిందన్నారు.తిప్పాపూర్ నుండీ రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణం పూర్తయితే తిప్పాపూర్ బస్టాండుకు నూతన శోభ సంతరించుకుంటుందని తెలిపారు..మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లడి తిప్పాపూర్ బస్టాండ్ కి నూతన శోభ సంతరించుకునేలా బస్టాండును తీర్చి దిద్దుతానని తెలిపారు.లిమహిళలు కోటీశ్వరు లు చేయడమే లక్ష్యంలిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు..అందులో భాగంగా రాష్ట్రం లో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు.అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పేద్దపీఠ వేయడం జరుగుతుందని తెలిపారు.గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో మహిళ లకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం మహిళా సంఘంలను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,సిఐ విర ప్రసాద్,డిపో మేనేజర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజి కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసి సిబ్బంది, ప్రయాణికులు తదితరలు పాల్గొన్నారు.

# కరీంనగర్ ను ఒక మోడల్ గా తీర్చిదిద్దండి ..

**హైదరాబాద్ తర్వాత కరీంనగర్**
**ఆదర్శంగా ఉండేలా కృషి చేయండి..**
**అభివృద్ధి పనులు వేగవంతంచేయండి..**
**నగర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తా..**
**ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించాను..**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**
**మున్సిపల్ కమిషనర్**
**ప్రఫుల్ దేశాయ్ తో భేటీ..**
**అభివృద్ధి పనులపై చర్చ..**



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 23:** అభివృద్ధిలో కరీంనగర్ ను తెలంగాణ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా తీర్చిదిద్దాలని, అందుకోసం మున్సిపల్ అధికారులు సమష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. అన్ని రంగాల్లో హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ఆదర్శంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నీ రాజేందర్ రావు కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు కరీంనగర్ నగర అభివృద్ధి పనులపై కమిషనర్ తో చర్చించారు. శానిటేషన్, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో రోడ్లు, కాలనీల్లో నీరు నిలవకుండా మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు. కరీంనగర్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పెండింగ్లో పెట్టకుండా చూడాలని చెప్పారు.కరీంనగర్ అభివృద్ధి విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పలు అంశాలను చర్చించినట్లు రాజేందర్రావు కమిషనర్ కు వివరించారు. కరీంనగర్ నగర ప్రజలు ఎలాంటి సమస్యలతో ఇబ్బందులు పడకుండా వ్యవహరించాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ను ఆదర్శంగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని తెలిపారు. కరీంనగర్ ను ప్రయోగాత్మక నగరంగా తయారు చేయాలనీ, తెలంగాణ రాష్ట్రంలో ఏ నగరమైనా, పట్టణమైనా కరీంనగర్ నే ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దాలని కమిషనర్ ను కోరారు. కరీంనగర్ నగర అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయిస్తానని రాజేందర్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తూ మంచి పేరు తీసుకురావాలని రాజేందర్ రావు తెలిపారు. అధికారుల తరఫున ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో రోడ్లపై నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని వాహనదారులు, ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా మ్యాన్ హెూల్స్ ఉన్నచోట హెచ్చరిక బోర్డులు తగిలించాలని సూచించారు. కరీంనగర్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని రాజేందర్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు మడుపు మోహన్, ఆకుల నర్సన్న, ఆర్ష మల్లేశం, గంట శ్రీనివాస్, కట్ల సతీష్, పాడిశెట్టి భూమయ్య, కోడూరి రవీందర్ గౌడ్, కన్నయ్య గౌడ్,విలాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ అధికారి రవికి కంప్యూటర్ ఆపరేటర్లు వినతి

**కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి.**
**మాకు ఉద్యోగ భద్రత కల్పించి హెచ్ ఆర్ సి పాల్సిని అమలు చేయాలి.**
**వారం రోజుల్లో మా సమస్య పరిష్కరించని ఎడల విధులు బహిష్కరిస్తాం.**

**నల్లబెల్లి జులై 23 తెలంగాణ పత్రిక :** నల్లబెల్లి మండలం లో,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకుపెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయుట కై విన్నవించుట వారం రోజులలో మా సమస్య పరిష్కరించని యెడల విధులు బహిష్కరించనున్నట్లు ముందస్తుగా తమరికి తెలియజేస్తున్నాము. పై విషయానుసారము తమరితోమనవి చేయునది ఏమనగా! తెలంగాణ రాష్ట్రంలో (32) జిల్లాలలో (1579)మంది ఈ-పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లుగా మండల స్థాయిలో వివిధ గ్రామాల్లో క్లస్టర్ ప్రకారం గా విధులు నిర్వహిస్తున్నాము. కాగా రాష్ట్రంలో విధులలో ఉన్న ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్ల లకు ఈ మధ్య కాలంగా అనగా జనవరి 2025 మాసము నుండి మా వేతనములు కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ ద్వారా పొందుతున్నాము.ఈ - పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా మేము 2015 వ సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్నా ము.ప్రభుత్వం వారు మాకు ఇంతవరకు ఎలాంటి ఉద్యోగ భద్రత కాని, ఎలాంటి సౌకర్యాలు కాని కల్పించబడలేదు. కావున దయామయులైన తమరు మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని, గత 10 సంవత్సరాల నుండి మేము ఎదురుచూసే హెచ్ ఆర్ పాలసీ ని వెంటనే అమలు అయ్యే విధంగా తమరి ద్వార ప్రభుత్వానికి నివేదిక పంపాలని, వెంటనే పెండింగ్ లో ఉన్న ఏప్రిల్, మే, జూన్ -2025 వరకు గల మూడు నెలల వేతనాలు చెల్లించాలని తమరిని కోరనైనది. ఈ నేపథ్యంలో తేది: 23. నుండి శాంతియుత విధానంగా మా సమస్యలను ఉన్నత అధికారులు గమనించేలా చేయడానికి ఈ-పంచాయతి ఆపరేటర్ల సంఘం తమరితో మనవి చేసుకుంటు న్నాము.ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్కల్లేపెల్లి రఘువరన్ సాటిక రజినీకాంత్ రెడ్డి ఎండీ అఫ్రోజ్



# విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**హన్మాజిపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**




**వేములవాడ రూరల్, జూలై ,23, తెలంగాణ పత్రిక:** విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు.వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించి, వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంత మంది వైద్య సేవల కోసం వస్తున్నారని, ఎంత మందికి డయాగ్నోస్టిక్ సేవలు అందిస్తున్నారనే వివరాలను ఆరా తీశారు. వైద్య పరీక్షల కోసం ఎన్ని శాంపిల్స్ ను టీ హబ్ కు పంపిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అంకితభావం తో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ ఖచ్చితంగా ఆరోగ్య కేంద్రంలోనే అందుబాటులో ఉండి, పేషెంట్లకు వైద్య సేవలు అందించాలని సూచించారు.

# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలీ

**- ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజకుమార్**



**నర్సంపేట జులై 23 తెలంగాణ పత్రిక :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కన్వీనర్ బానోత్ శ్రవణ్ అధ్యక్షతన నర్సంపేట కేంద్రంలో పత్రిక సమావేశం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎస్ సి గురుకులంలో అసలు ఏం జరుగుతుంది అని? విద్యార్థుల హక్కులను,ప్రిన్సిపాల్ చలపతి కాలరాస్తున్నాడు అని విద్యార్థులను బంధించినట్టుగా తమ సమస్య లు చెప్పుకోకుండా అడ్డుకుంటున్నారు అని అన్నారు, గురుకులంలోనీ విద్యార్థుల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చెయ్యగా మా ఇష్టం మేం విద్యార్థులతో మాట్లాడనివ్వం ,సమస్యలు ఏం లేవు,అంత నా ఇష్టం అన్నట్టుగా ప్రిన్సిపాల్ వైఖరి ఉంది అన్నారు, గురుకులం లో కేవలం తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే అనుమతులు ఇస్తూ విద్యార్థులను నిర్బంధిస్తున్నాడు అన్నారు, అదే విధంగా గురుకులంలో తన ఇష్టారాజ్యం అని అధికారులు నన్నేం ఏం చేయలేరు అని అనడం బాధాకరం అని, గురుకులంలోని సమస్యలు తమ దృష్టి కి వచ్చాయి అని ఈ సందర్భంగా విద్యార్థులతో సమస్యలు తెలుసుకుందామని వెళ్తే సమస్యలు చెప్పే విద్యార్థులను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం ప్రిన్సిపాల్ కు సరి కాదు అన్నారు, ఇలా ఇష్టారాజ్యంగా గురుకులంలో విద్యార్థులపై పెత్తనం చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని కనీసం గురుకులన్నీ పట్టించుకోవడమే మానేశారు అని ఇకనైన అధికారులు వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్,సిద్దు, చరణ్,గణేష్,గౌతం తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారికి బోనమెత్తిన జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

**సాంప్రదాయ రీతిలో బోనం సమర్పించిన ఉద్యోగులు..**





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 23 తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ ఆషాడ బోనాలకు ఒక ప్రత్యేక సంస్కృతి ఉందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. బుధ వారం హైదరాబాద్ కలెక్టరేట్ ఆవరణలో గల శ్రీశ్రీశ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి దేవాలయం లో ఏర్పాటుచేసిన బోనాల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ బోనమెత్తి తొట్టెల తో పాటు పోతురాజుల విన్యాసాలతో పాటు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి బోనాల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా ఆలయ మర్యాదల తో నిర్వహించారు.ఈ నాలుగో తరగతి ఉద్యోగ సంఘంఅధ్యక్షులు వరకల సత్యనారాయణ ఆధ్వర్యంలో బోనాల ఏర్పాటు చేపట్టారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముకుంద రెడ్డి,కదిరవన్ పలని,డిఆర్ఓ ఈ వెంకటాచారి,రెవిన్యూ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు,వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ,ముత్యాలు,తుల్జారాం, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల శాంతి కుమార్




**యాచారం జులై 23 (తెలంగాణ పత్రిక ):-** బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల శాంతి కుమార్ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయిం చారు.ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ దాదాపు రెండు నెలల క్రిందట ధర్మన్నగూడ గ్రామంలో ఉన్నటువంటి తన భూమి దగ్గరకు ఇబ్రహీంపట్నం కు సంబంధిం చిన కొందరు వ్యక్తులు కిరాయి గుండాలను ,రౌడీలను తీసుకొని వచ్చి తనను విచక్షణ రహితంగా కొట్టారని చెప్పుకొచ్చారు.ఇట్టి విషయమై ఇబ్రహీంపట్నం, యాచారం పోలీసులకు ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తూ దర్యాప్తు పేరుతో ఏమీ విచారణ చేయకుండా సమయం వృథా చేస్తున్నారని ఆవేదన చెందారు.తన హక్కులకు భంగం కలిగిస్తున్న పోలీసుల పై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించినట్లు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజులపాటు భారీ వర్ష సూచన పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) జులై 23** ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాల సూచన పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాడ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ ప్రజలకు సూచించారు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు. గత 24 గంటల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి,ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన రానున్న మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున ముఖ్యంగా మహారాష్ట్ర ముంబై. నగరాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి పొంగి ప్రవహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నదులు, వాగులు, వంకలు, చెరువులు,కుంటలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్ల పైకి నీరు చేరే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాచలం టు వెంకటాపురం రహదారి మార్గమధ్యలో ఏకన్న గూడెం వద్ద కుంగిపోయిన బ్రిడ్జి ప్రవహించే వరద తాకిడికి తాత్కాలికంగా వేసిన రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడంతో రాకపోకలకు ఆటంకం వాటిల్లింది. అత్యవసర వైద్యం సేవల కొరకు ప్రజలు వెళ్లాలి అనుకుంటే మణుగూరు మీదుగా భద్రాచలం వెళ్లాలని సూచించారు. కావునా కాళీ నడక మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఉధృతంగా ప్రవహించే నీటి ప్రదేశాల్లోకి వెళ్లి ప్రమాదాన్ని కొని తెచ్చు కోరాదనిముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని పశువుల కాపర్లు వాగులు దాటావద్దని సూచించారు..

## బీసీ జర్నలిస్టులు ఏకం కావాలి...



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** జర్నలిస్టుల పరిష్కారం కోసం బీసీ జర్నలిస్టులు అంతా ఐక్యత కావాలని, సంఘటితంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రాష్ట్ర బీసీ జర్నలిస్టుల సంఘం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం బీసీ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 5 నుంచి 6 వేల మంది బీసీ జర్నలిస్టులు ఉంటారని, వారంతా నేడు అగ్ర వర్ణాల నాయకుల మధ్య నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టుల సమస్యలను చట్టసభలలో ఎమ్మెల్సీని రాజకీయ పార్టీలు మాట్లాడేందుకు జర్నలిస్టుల తరపున ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. బీసీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు జిల్లాల వారిగా, తాలుకాల వారిగా సంఘాలను ఏర్పాటు చేసి అన్ని సంఘాలతో కలిసి ఐక్యంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం బీసీ జర్నలిస్టుల సంఘం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో బీసీ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖాన పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయించాలి

**కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**చేర్యాల జూలై 23,(తెలంగాణ పత్రిక):**చేర్యాలలో నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల ప్రభుత్వ దవఖానాలు పెండింగ్లో ఉన్న పనులన్నింటిని వెంటనే పూర్తి చేయించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కలెక్టర్ హైమావతిని కోరారు. చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు చేర్యాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ దావకానకు అప్రోచ్ రోడ్స్ లేవని వెంటనే వాటిని పూర్తి చేయించాలని, అలాగే నూతన భవనంలో అంతర్గత రోడ్లు సౌకర్యాలు పెండింగ్లో ఉన్నాయన్నారు పనులను సకాలంలో పూర్తి చేసి పాత భవనం నుంచి కొత్త భవనంలోకి దవాఖానాలను మార్చితే ప్రజలకు వసతిగా ఉంటుందన్నారు.దీనికి స్పందించిన కలెక్టర్ అప్రోచ్ రోడ్ లో పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యేకు తెలియజేశారు.

## స్థానిక సంస్థలకు సిద్ధం కండి

**బిజెపి బిజెపి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 23 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి : స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు బుధవారం మండల పరిధిలోని హమాలీ కాలనీలో శ్రీ సాయిరాం ఫంక్షన్ హాల్ లో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యశాలలో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయాలని ఉన్నారు ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకు వెళ్లాలని ప్రజల సమస్యల మీద ఉద్యమ కార్య చరణ రూపొందించి ఉద్యమాలు చేయాలని కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ప్రత్యామ్నాయం బిజెపిని అని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, నరేంద్రబాబు, గొడుగు శ్రీధర్, నవీన్, గోవింద చారి, రావుల రాము, కవిత, ధనలక్ష్మి, రమాదేవి, అరుణ, కళా, పవన్ కళ్యాణ్, రాజేష్, వినోద్ కుమార్, పాపయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల కొరకు దరఖాస్తులకు ఆహ్వానం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 23 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అతిది అధ్యాపకుల నియామకానికి అర్హులిన అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయలక్ష్మి తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు-2,ఇంగ్లీష్-1, కంప్యూటర్- సైన్స్ 3,కామర్స్-2. తదితర పీజీ సబ్జక్ట్ లలో 55 శాతం, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు. అర్హత కలిగిన అభ్యర్థులు 26-07-2025లోగ దరఖాస్తు చేసుకోవాలని పీహెడి,నెట్,సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఇంట ర్వ్యూలు 30/07/2025 రోజున ప్రభుత్వ డీగ్రీ కళాశాల సిరిసిల్లలో ఉదయం 10:00 నిర్వహించబడును అభ్యర్థులు ఒరిజినల్స్ సర్టిఫికెట్సస్ తో ఇంటర్వ్యూస్ కి హాజరు కావాలని తెలిపారు.

## భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి.

**అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**
**పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి.**



**హుస్నాబాద్, జులై 23 (తెలంగాణ పత్రిక):**రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మండలాల అధికారులు, కాంగ్రెస్ నాయకులు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో మరో రెండు రోజులు భారీ వర్షాలు పడతాయన్న ముందస్తు సమాచారంతో అధికారులను అలర్ట్ చేశారు. ప్రజలు శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని అవి వర్షాలకు నాని కూలిపోయే ప్రమాదం ఉందని దానివల్ల ప్రమాదం సంభవిస్తుందని, అదేవిధంగా వాగులు వంకలు పొంగి పోతే అలాంటి ప్రదేశాలకు వెళ్లకూడదని రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు నీటి సామర్థ్యాన్ని గమనిస్తూ ఉండాలని ఎలాంటి సమస్య ఉన్న అధికారుల దృష్టికి కానీ కాంగ్రెస్ నాయకుల దృష్టికి గాని ప్రజలు తీసుకెళ్లాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఈటల పై చేసిన అసత్య ఆరోపణలకు కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

**ఈటల సోల్జర్స్ యువ నాయకులు గట్టు రాకేష్ గౌడ్**

**హుజూరాబాద్ జూలై 23 (తెలంగాణ పత్రిక):**గత 25 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎదురులేని నాయకుడిగా ఎదిగిన ఈటల రాజేందర్ ప్రజల అభిమానం, విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 1200 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా ఆయనను కలిసి మాట్లాడిన సందర్భంగా ఈటల రాజేందర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ లో బీజేపీ జెండా ఎగరవేస్తా ప్రకటించడం జరిగింది.అయితే, కౌశిక్ రెడ్డి నిన్న నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈటల రాజేందర్ పై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యం, అనుచితం. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో తగదు. ప్రజల్లో విశ్వాసం ఉన్న నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం రాజకీయ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.ఈటల 25,000 ఎక్కడ ఎవరికి ఇచ్చారో నిరూపించాలి లేకపోతే, హుజురాబాద్ చెల్పూర్ హనుమాన్ టెంపుల్ లో తడి బట్టలతో సహా వెళ్లి ప్రమాణం చేయడానికి నేను సిద్ధం, నువ్వు సిద్ధమా?రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఈటల రాజేందర్ బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ప్రజలు కూడా అదే దిశగా తీర్పు ఇవ్వబోతున్నారు.నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, "చస్తా" అంటూ బెదిరింపులతో గెలిచిన మీరు, ఈటల రాజేందర్ పై మాట్లాడే నైతిక హక్కు లేదు.ప్రజల మద్దతుతో, పారదర్శకతతో, ప్రజాస్వామిక విలువలతో ఎదిగిన నాయకుడు ఈటల రాజేందర్. అలాంటి వ్యక్తిపై అనవసర వ్యాఖ్యలు చేయడం మీ స్థాయిని చూపుతుంది కానీ ఈటల స్థాయికి ఏ మాత్రం దగ్గర కాదు.తెలంగాణ ఉద్యమం చేసిన చరిత ఈటల ది ఉద్యమ కారుల మీద రాళ్లు విసిరిన చరిత్ర మీది కౌశిక్ రెడ్డి. అని ఈటల సోల్జర్స్ నాయకులు గట్టు రాకేష్ గౌడ్ తెలిపారు.



# ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుంది..!

**మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మహిళలు ప్రయాణం చేసే రికార్డు సృష్టించిన ఆర్టీసీ**
**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కేడం లింగమూర్తి.**
**ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం హుస్నాబాద్ డిఎం వెంకన్న**







**హుస్నాబాద్, జూలై 23 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ ప్రజా పాలనలో ఆర్టీసీ సరికొత్త రికార్డును సృష్టించిందని మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలను ఆదాచేసిన మహిళలకు ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణం చేసిన మహిళ మణులకు ఏర్పాటుచేసిన సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు వల్ల మహిళలు అవకాశాలు ఉపయోగించుకుంటున్నారని, ఉద్యోగాలకు, దేవాలయాలకు, షాపింగ్లకు, ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం చేసి డబ్బు ఆదా చేసుకుంటున్నారని, అలాంటి డబ్బును కుటుంబ ఆర్థిక పరిస్థితి రీత్యా వాడుకుంటున్నారని, ఈ విధంగా మహిళలు రాష్ట్రంలో ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని ఆర్టీసీ ఉంటుందా..? లేదా !అనే పరిస్థితి గత ప్రభుత్వంలో ఏర్పడిందని ఆయన అన్నారు ఇప్పుడిప్పుడే ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుందని అన్నారు అనంతరం హుస్నాబాద్ డిపో మేనేజర్ ఎన్ .వెంకన్న మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి కల్పిస్తున్నామని, ఈ మహాలక్ష్మి పథకం విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది మరియు కండక్టర్లు, డ్రైవర్లు లకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నారని ఆర్టీసీ ప్రయాణం క్షేమంగా ఉంటుందని ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేసి ప్రమాదాలకు గురి కావద్దని ఆర్టీసీలో ప్రయాణం చేసి సురక్షిత ప్రాంతాలకు గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన అన్నారు అనంతరం ఉచిత బస్సు ప్రయాణం.. మహాలక్ష్మి పథకం పై వ్యాసరచన పోటీలు నిర్వహించిన ప్రభుత్వం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహం కూడా అందించారు అదేవిధంగా బస్సులలో మహిళా ప్రయాణికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు ఆర్టీసీ సిబ్బంది మరియు కండక్టర్లు, డ్రైవర్లు మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

# భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అడవిదేవులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సక్సెస్

**తెలంగాణ పత్రిక /జులై 23/ అడవిదేవులపల్లి :**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అడవిదేవులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి మండలంలో ఉన్న విద్యాసంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది అనంతరం విద్యార్థి సంఘ నాయకులు శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యా రంగానికి మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ప్రభుత్వం లో విద్యారంగాన్ని నాశనం చేస్తుందని విమర్శలు చేస్తూ ఇది దద్దమ్మ ప్రభుత్వమని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారంలో వచ్చిన తర్వాత విద్యారంగాన్ని తుంగలో తొక్కినట్టు సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఏమి అనాలన్నారు ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 8600 కోట్ల పెండింగ్ స్కాలర్ షిప్ లు సుమారు 70 కోట్ల గిరిజన హాస్టల్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అన్నారు రాష్ట్రంలో అద్దె భవనాలలో నడుపుతున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లు, గురుకులాలు సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు విద్యాధికారులు పర్యవేక్షణ లోపం వలన గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యవస్థ చిన్నా భిన్నం అవుతుందన్నారు కావున తక్షణమే ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేస్తామని వాగ్దానాలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వ పెద్దలకు కమిషన్ల మీద ఉన్న సోయి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంపై లేదన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బలోపేతం చేయకుంటే బకాయిలో ఉన్న స్కాలర్ షిప్, మెస్ చార్జీలను విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ ఉపేందర్, తరుణ్ పాల్గొన్నారు




# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

**బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్**

**నంగునూరు, జులై 23(తెలంగాణ పత్రిక):**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు సత్తా చాటాలని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం నంగునూరు బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం వ్యూహాలను ఐక్యంగా అమలు చేయాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, హామీలు అమలు చేయక పోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సూచించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేసాయని అన్నారు. రాబోయే ఎన్నికలలో గ్రామ స్థాయి నుండి జిల్లా పరిషత్ వరకు బీజేపీ అభ్యర్థులు గెలవాలని, ఆకాంక్షించారు. అనంతరం సిద్దన్నపేట చౌరస్తాలో అటల్ బిహారీ వాజపేయి విగ్రహానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నంగూనూరు మండల అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి మండల కన్వీనర్ పేరాల తిరుపతిరావు, బిజెపి సీనియర్ నాయకులు తుంగ కనకయ్య, మహిళా మోర్చ నాయకురాలు జ్యోతి రెడ్డి, వివిధ మోర్చా నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పులగం బండ తండా ప్రాథమిక పాఠశాల లో నోటుపుస్తకాల పంపిణీ

**నేరేడుచర్ల: జులై 23 (తెలంగాణ పత్రిక):** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో బుధవారం పులగం బండతండా ప్రాథమిక పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "లయన్స్ క్లబ్ విద్యార్థుల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతోంది. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదిగి భవిష్యత్తులో మీరు కూడా సమాజానికి సహాయపడే వ్యక్తులుగా మారాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, చిత్రం విశ్వనాథ్, కొనతం ఆదిరెడ్డి పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# పిఆర్సి వెంటనే అమలు చెయ్యాలి

**- పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలి.**
**- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ దుబ్బాక.**



**దుబ్బాక, జూలై23(తెలంగాణ పత్రిక):**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా కమిటీ నాయకులు అమ్మన నరసింహారెడ్డి, శివాజీ అధ్వర్యంలో బుధవారం దుబ్బాక మండలం తహసిల్దార్ సంజీవ్ కుమార్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు అమ్మన నర్సింహా రెడ్డి, శివాజి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల క్యాడర్లో ఉపాధ్యాయుల బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి 2 సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్సి నివేదికను వెలువరించి జూలై 2023 నుండి వెంటనే ప్రకటించాలనీ కోరారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ అన్నారు. 5571 ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం పోస్టులు ప్రకటించాలి, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలి, జీవో నెంబర్ 25 ను సవరించాలి, ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న 5 డి.ఏ లలో కనీసం 2 ఇచ్చి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలి, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం, బేసిక్ పే ప్రకటించాలి, మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలి, కుల గణన సర్వేలో పాల్గొన్న ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయులకు రెమినరేషన్స్ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు రవీందర్ రెడ్డి, రాములు, జయాకర్ రెడ్డి, సాధక్ పాష తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పర్యటనలో బిజెపి నాయకులు



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 23:** శ్రీరంగాపురం మండల్ జూలై 23 మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన స్థానిక సంస్థ ఎన్నికల మండల కార్యశాల మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గాను ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి హాజరు కావడం జరిగింది. అలాగే మండల జడ్పిటిసిల ప్రబారి బాసెట్టి శ్రీనివాసులు జిల్లా కోశాధికారి, మండల ఎంపీటీసీ ప్రబారి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి జిల్లా ప్రెసిడెంట్ శ్రీరంగపూర్ మండల్ ఇన్చార్జి మాజీ జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఇందిరమ్మ ఇల్లు అని అబద్దాలతో లబ్ధిదారులను మోసం చేస్తుందని, అలాగే ప్రతి ఎంపీటీసీ స్థానంలో కచ్చితంగా అభ్యర్థిని నిలబెట్టి గెలుపు పొందే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని, స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, వార్డు నెంబర్లను కూడా పోటీ చేసి కైవాసం చేసుకునే పనిలోనే భారతీయ జనతా పార్టీ ఉంటుందని వారు వివరించారు అలాగే ప్రతి ఎంపీటీసీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంటుందని అలాగే జడ్పిటిసి స్థానాన్ని కూడా కచ్చితంగా గెలుపొందుతామని వారు వివరించడం జరిగింది. అందుకుగాను ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి శ్రీరంగాపూర్ మండలాన్ని అన్ని ఎంపిటిసి స్థానాలు కైవసం చేసుకోవాలని వారు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా భాజాప సీనియర్ నాయకులు రాములు యాదవ్, సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి సిట్టి రాజుల శివ, యువ మోర్చా మండల అధ్యక్షుడు నరేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, లక్ష్మీనారాయణ, భూత్ అధ్యక్షులు వెంకటేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మహాలక్ష్మి పథకంతో మహిళల్లో సాధికారత

**మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళలో చిరునవ్వు**
**ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. మహిళలకు అసలైన గౌరవం.**
**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ**
**వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఘనంగా జరిగిన మహాలక్ష్మి సంబరాల్లో పాల్గొన్న మంత్రి**







**వరంగల్ జిల్లా జూలై 24 తెలంగాణ పత్రిక :**మహాలక్ష్మి పథకంతో మహిళలకు సాధికారత చేకూరుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహా లక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించిన సంబరాల్లో మంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై, నగరమేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ భాజ్పాయిలతో కలిసి కేక్ కట్ చేశారు. మహాలక్ష్మి తో మహిళా సాధికారతపై విద్యార్థులకు,మహిళలకు నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్ లో మహిళా స్వయం సహాయక సంఘాలచే ఏర్పాటుచేసిన వివిధ రకాల ఉత్పత్తుల స్టాల్స్ ను మంత్రి,మేయర్, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు కనబడుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మహిళలకు అసలైన గౌరవం దక్కుతున్నదన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 15.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 690 కోట్ల రూపాయలు ఆదా చేసుకోగా, వరంగల్ జిల్లాలో 4.54 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి సుమారు190 కోట్ల రూపా యలు ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. మహిళా సాధి కారత కోసం ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా సెర్ప్ ఆధ్వర్యంలో ఆర్టీసీ లో అద్దెపై నిర్వహిం చుటకు మహిళా సంఘాలకు బస్సు తాళాలు మంత్రి అందజేశా రు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఐదు మహిళా సంఘా లకు ఐదు ఆర్టీసీ బస్సులను అద్దెపై నిర్వహించుటకు త్వరలో అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను విక్రయిం చుటకు స్టాల్స్ కేటాయించాలని అధికారులను సూచించారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల దేవదాయ శాఖకు అదనంగా 176 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల స్వాలంబనే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గం లో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి మహిళలకు శిక్షణ ఇప్పించి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ అనిల్, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, డిపో మేనేజర్, ధరమ్ సింగ్, తహసిల్దార్ ఇక్బాల్ మెప్మా డి ఎం సి రేణుక, టీఎంసీ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...?

**గుంతలు పడిన రోడ్డుపై రోజు నరకయాతన**
**రూ. 10 కోట్లు మంజూరు చేశారు అన్నారు,బాగు చేయడం మరిచారు**
**శేషగిరి వాసుల రోడ్డుపై ధర్నా**
**స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్**








**కొత్తగూడెం ఆర్ సి జూలై 23 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీకి ఆనుకుని ఉన్న బైపాస్ రోడ్డు పరిస్థితి ఇది. భారీ వాహనాల కారణంగా.. గుంతలు పడిన రోడ్డుపై రోజు నరకయాతన అనుభవిస్తున్న ఎవరు కనికరించడం లేదు. అదుపుతప్పి ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేదు. గుప్పెడన్ని హామీలు ఇచ్చిన నేతలు ముఖం చాటేశారు. రూ 10 కోట్ల రూపాయలు మంజూరు చేసామని సింగరేణి అధికారులు తప్పించుకు తిరుగుతున్నారు. ఇంతవరకు గుప్పెడు మన్ను పోసిన దాఖలాలే లేవు ఈ రోడ్డు ద్వారా పడుతున్న నరకయా తనను తక్షణమే రూపుమాపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలోని శేషగిరి నగర్ వాసులు డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. లారీల రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా శేషగిరి నగర్ మాజీ సర్పంచ్ ఆంగోత్ కిషన్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణ ప్రజలకు రాకపోకల సౌలభ్యం కోసం భారీ వాహనాలను సైతం శేషగిరి నగర పంచాయతీ నుంచి హేమ చంద్రపురం అడ్డరోడ్డు వరకు బైపాస్ రోడ్డు ద్వారా వాహనాలను తరలించి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించారు గాని ఆ భారీ వాహనాల ద్వారా మా ప్రాంతంలో రోడ్లన్నీ గుంతలు మయంగా మారాయని గత పాలకులకు సైతం ఎన్నోసార్లు మొరపెట్టుకున్నప్పటికీ మా గోడు వినే వారే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ధర్మా ధర్నా చేస్తే కంటతగా మట్టితో గుంతలను పూడ్చివేసి చేతులు దులుపుకున్నారని ప్రస్తుత వర్షాకాలంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రాణ పోయే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన నేతలు కంటికి కూడా కనపడటం లేదని ఈ రోడ్డుని బాగు చేయాలంటే ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిందని అధికారులు, సింగరేణికు సంబంధించిందని సింగరేణి అధికారులు ఇంతకాలం దాటవేస్తూ వచ్చారని. మంజూరైన 10 కోట్ల రూపాయలతో తక్షణమే నిర్మాణం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని భీష్మించి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కొప్పుల రమేష్ ,నరేష్, మహిళా సమైక్య నాయకురాలు కనితి నాగమణి, కృపా రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా: ఎస్ఐ సృజన




**నార్సింగి జులై 23 తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు ఈ నెల 17 వ తేదిన స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా బీమరి సృజన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నార్సింగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్,ఉపాధ్యక్షుడు అనిల్ గౌడ్,ప్రధాన కార్యదర్శి సలీం షేక్, కోశాధికారి అరుణ్,కార్యదర్శి నరేందర్ నూతన ఎస్ఐ సృజన ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి మీడియాతో ఎస్ఐ సృజన మాట్లాడుతూ మండలంలో శాంతి పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. నేరాలను అదుపు చేస్తానని దొంగతనాలను,మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల పై ఉక్కు పాదం మోపుతానని పూర్తి స్థాయి శాంతి భద్రత లక్ష్యంగా కొనసాగుతానని అన్నారు. ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సహించేది లేదని చట్టాన్ని ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల గ్రామాల ప్రజలు నాయకులు శాంతి భద్రత కోసం తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**(తెలంగాణ పత్రిక జూలై 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 1 మరణించిన కానిస్టేబుల్ బి. కృష్ణ కుటుంబ సభ్యులకు 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయల) భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.. లక్ష్యం వైపు పయనించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్**





**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 23 :**విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని లక్ష్యం వైపు పయనించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించు కొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థల వద్ద డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీస్,ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స,కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారు లకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ... మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు,యువతకు విస్తృతంగా అవగాహ న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశామని తెలిపారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బందుకు వ్యాపార వర్గాలు సహకరించాలి

**దూల్మిట్ట జేఏసీ నాయకుడు వలబోజు నరసింహాచారి**



**చేర్యాల, జూలై 23, ( తెలంగాణ పత్రిక ):** చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధించడానికి జేఏసీ తలపెట్టిన ఈనెల 25న దూల్మిట్ట మండల కేంద్రాలలో జరిగే బంద్ కు వాణిజ్య సంస్థలు సహకరించాలని మండల జేఏసీ నాయకుడు వలబోజు నరసింహాచారి కోరారు. ఈ మేరకు దూల్మిట్ట మండల కేంద్రంలోని వ్యాపార వాణిజ్య సంస్థల యజమానులకు కరపత్రాలు పంపిణీ చేసి సహకరించాలని కోరారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్ష రెవెన్యూ డివిజన్ అని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు స్పందించి చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తే 2026 లో నియోజకవర్గాన్ని సాధించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. డివిజన్ సాధన ఉద్యమంలో 25న జరిగే బంధు కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దోపిడీ దొంగల ముఠా అరెస్ట్

**పోలీసుల అదుపులో 8 మంది.**
**తులం పావు బంగారం, రెండు కార్లు 2 మోటార్ సైకిల్, 8 స్మార్ట్ ఫోన్ లు స్వాధీనం.**
**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**




**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 23:** తరాల శ్రీకాంత్, కల్లెడ,గ్రామం.చెట్ల మల్లేష్ ,కల్లెడ గ్రామం.పాలకుర్తి రాజు జగిత్యాల. బడుసు మురళి,సుద్దపల్లి గ్రామం .ఉల్లెంగుల సతీష్,జగిత్యాల.ఏలేటి మోహన్ రెడ్డి,లక్ష్మీదేవిపల్లె. అన్నారపు రఘు, రేచపల్లి గ్రామం.బండి మధు రేచపల్లి గ్రామం.తులం పావు బంగారం.ఫోన్ పే ద్వారా లక్ష రూపాయలు రెండు మోటార్ సైకిల్స్, రెండు కార్లు ఎనిమిది స్మార్ట్ ఫోన్ లు. ప్రాపర్టీ రికవరీ చేసుకోవడం జరిగింది.వివరాల్లోకి వెళితే 22 తేదీ రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కల్లెడ నుండి జగిత్యాలకు అతని యొక్క సొంత పనిమీద వస్తున్న క్రమంలో బండి శ్రీకాంత్ అనే వ్యక్తి ఫోన్ చేసి ఫిర్యాది ని ఎక్కడున్నావని అడిగి తెలుసుకుని బీరయ్య గుడి వద్దకు హనుమాన్ వాడ జగిత్యాలకు రాగానే అక్కడ బండి శ్రీకాంత్, పాలకుర్తి రాజు, చెట్ల మల్లేశం అను ముగ్గురు వ్యక్తులు ఫిర్యాదిని పాలకుర్తి రాజు ఇంటిలోకి తీసుకెళ్లి కొట్టి బెదిరించి అతని వద్ద ఉన్న తులం పావు బంగారం దోపిడీ చేసి మరియు బండి శ్రీకాంత్ ఒక లక్ష రూపాయలు ఫోన్ ద్వారా ఫోన్ పే చేయించుకున్నాడు. తర్వాత మూడు గంటల నుండి మూడున్నర గంటల సమయం మధ్యలో బండి శ్రీకాంత్,చెట్ల మల్లేశం,మరో ఇద్దరు వ్యక్తులు ఉల్లెంగుల సతీష్,బడుసు మురళి లు కలిసి టిఎస్ 02 ఇక్యూ 3666 గల తెల్ల రంగు కారులో బలవంతంగా సారంగాపూర్ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి కొట్టి మరల కత్తితో బెదిరించి ఇంకా డబ్బులు కావాలని ఇవ్వకుంటే చంపుతామని కూడా బెదిరించినారు.తరువాత బండి శ్రీకాంత్ ఏలేటి మోహన్ రెడ్డి అను వ్యక్తిని పిలిచి విషయం చెప్పి వచ్చిన డబ్బులు అందరం పంచుకుందామని తెలుపగా ఏలేటి మోహన్ రెడ్డి అను వ్యక్తి అన్నారపు రఘు, బండి మధు అను వారిని పిలిచి విషయం చెప్పగా వారు కూడా అందుకు సరే అని ఒప్పుకుని తర్వాత ఒక టూ వీలర్ బండి టిఎస్ 18 ఎచ్ 1246 పైన కల్లెడ కు వేరే ఇద్దరు వ్యక్తులు వచ్చి తీసుకెళ్ళి ఇంకా డబ్బు బంగారం కావాలని బెదిరించినారు. అప్పుడు ఫిర్యాదుదారుడు వాళ్ల యొక్క అమ్మ మీద గల పుస్తెలతాడు తీసుకుని వాళ్లకు ఇవ్వబోతే అట్టి పుస్తెలతాడును వారు తీసుకోక అది అమ్మి డబ్బులు తేవాలని బెదిరించి జగిత్యాలకు వారి యొక్క బైక్ పై కూర్చోబెట్టుకుని వచ్చినారు దానిని అమ్మి టవర్ దగ్గర గల బాలాజీ జువెల్లర్స్ లో అమ్మి డబ్బులు తీసుకుంటుండగా ఫిర్యాది యొక్క బావ అయిన తుమ్మనపల్లి రమేష్ వచ్చి ఆపినారు వెంటనే ఇట్టి విషయం తెలుసుకుని తుమ్మనపల్లి రమేష్ అనునతను ఫిర్యాదుదారుడుని పోలీస్ స్టేషన్కు తీసుకువెళుతుండగా మళ్లీ ఆపి బెదిరింపులకు పాల్పడినారు. అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి 23 తేదీ రోజున పై 8 మంది నిందితులను జగిత్యాల పట్టణంలో టిఎస్ 21 ఎఫ్ 0252 గల కారులో కూర్చుని దోపిడీ చేసిన డబ్బులు పంచుకుందామని మాట్లాడుకుంటుండగా నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్కు రిమాండ్కు తరలించనైనది.ఈ యొక్క దోపిడి దొంగల ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన డిఎస్పి రఘు చందర్,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్.ఐలు సధాకర్, కుమారస్వామి, సుప్రియ, మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించి నగదు బహుమతిని అందజేశారు.

# మొక్కల సంరక్షణ బాధ్యత అందరిదీ

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి జులై 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):** ప్రకృతిలో మొక్కల సంరక్షణ బాధ్యత అందరూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం దేవుని పల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి మొక్కల సంరక్షణ బాధ్యతను అన్ని శాఖల వాళ్ళు స్వీకరిం చాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో సంభాషిం చారు. వారి సామర్థ్యాలను పరీక్షించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో గుణకారాల కృత్యాలను చేయించారు .ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్, ఇతర విద్యాశాఖ కార్యక్రమాలను ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫారం లు అందాయా లేదా అన్న విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అంటూ విద్యార్థులను కనుక్కున్నారు. పాఠశాల ప్రాంగణంలో వంటశాలను పరిశీలించి పరిశుభ్ర వాతావరణంలో విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మండల విద్యాధికారి ఎల్లయ్య క్వాలిటీ కోఆర్డినేటర్ వేణుగోపాల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గంగా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలి...




**ఎల్లారెడ్డి, జులై23(తెలంగాణ పత్రిక):** లయన్స్ క్లబ్ సేవలు మరింత మరింత విస్తరించాలని లైన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు.లైన్స్ క్లబ్ సదాశివనగర్ మండలంలో బుధవారం ఇన్స్టాలేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.నూతనంగా లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా రెండవసారి కొప్పుల నర్సారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.సెక్రెటరీగా వి కమలాకర్ రావును ఎన్నుకోవడం జరిగింది.ట్రెజరర్ కోతి లింభారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా డిస్టిక్ ఫస్ట్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి,సెకండ్ వైస్ గవర్నర్ నరసింహరాజు,రీజనల్ చైర్ పర్సన్ అనిత,డిస్టిక్ కో ఆర్డినేటర్ రాజన్న,డిస్టిక్ మెంబర్ నరసింహ,లైన్స్ క్లబ్ సభ్యులు గాదరి గంగారెడ్డి,గదారి శ్రీనివాస్ రెడ్డి,వడ్ల రాజేందర్,నల్ల మహిపాల్ రెడ్డి,రాములు,జనగామ గంగారెడ్డి,బాయికాడ నారాయణరెడ్డి,లైన్స్ క్లబ్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.!

**- చేర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, పలు కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి**








**చేర్యాల, జులై 23 ( తెలంగాణ పత్రిక)::** సిద్దిపేట జిల్లా చేర్యాలలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులు సరిగా లేకపోవడంతో హాస్పిటల్ సూపరిండెంట్, వైద్యులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో పాటు గత వారం రోజులుగా సమయపాలన పాటించకుండా విధులకు హాజరు అవుతుండడంతో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.చేర్యాల పట్టణంలో ఆకస్మిక పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ హైమావతి చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు పూర్తవడంతో త్వరితగతిన ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ పరిశీలించి విద్యార్థులు లేనప్పటికీ భోజనం వండడంతో ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ ఆగ్రోస్ కేంద్రాన్ని పరిశీలించి యూరియా, ఇతర ఎరువులు, రసాయన మందులను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. చేర్యాలలో కలెక్టర్ పర్యటన సందర్భంగా ఎంపీడీవో అందుబాటులో లేకపోగా తన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# వామపక్షాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ**




**నేడుచర్ల: జులై 23 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయిందని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కొమరాజు వెంకట్, పరిక భరత్ ఆరోపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని,దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకమని ఆరోపించారు.అదే విధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను లను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఎ ఎస్ ఫ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటాలి

**- బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇళ్లకు నగదు జమ చేయాలి**
**- ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల జారీ**
**- వర్షాకాలంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలి**
**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**






**ఇబ్రహీంపట్నం జులై 23 (తెలంగాణ పత్రిక):-** వర్షాలు కురుస్తున్నందున వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ నారాయణ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం ఏర్పాట్లు,ఇందిరమ్మ ఇండ్లు,సంక్షేమ హాస్టళ్లలో వసతులు,రేషన్ కార్డుల జారీపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు,ఎంపీడీఓలు,తహశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహోత్సవంలో ప్రజాప్రతినిధులు,స్థానిక పౌరులను భాగస్వామ్యం చేయాలన్నారు.వారం లోగా ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా 100 శాతం మొక్కలు నాటాలని,జియో ట్యాగింగ్ చేయడంతో పాటు నాటిన ప్రతి మొక్క బ్రతకాలని కలెక్టర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ,ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,బేస్మెంట్ లెవల్ పూర్తయిన ఇళ్లకు సోమవారం నాటికి నగదు జమ చేయాలని ,చెల్లింపులు విఫలమైన వాటిని తిరిగి పరిశీలించాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.ముఖ్యంగా ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల జారీ ఉన్నందున ,వీలైనంత త్వరగా జిల్లాలో దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు కార్డుల జారీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.వర్షాకాలం దృష్ట్యా మునిసిపాలిటీలలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.ఈ కమిటీలో తహశీల్దార్,శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,వాటర్ బోర్డు అధికారి,విద్యుత్,నీటిపారుదల,ఆర్ అండ్ బి ఎఇలు,మండల్ హైడ్రా అధికారి సభ్యులుగా ఉండాలని కమిషనర్లకు తెలిపారు.జూమ్ లేదా టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రమాదకరమైన చెరువులు,మ్యాన్హోల్స్,డ్రైనేజీలు,లోతట్టు ప్రాంతాలను గుర్తించి వర్షాకాలంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలం ముగిసే వరకు ఈ టీమ్ అప్రమత్తంగా ఉండాలన్నారు.ముఖ్యంగా సంక్షేమ హాస్టల్స్,ప్రభుత్వ పాఠశాలల్లో ఆహారం,తాగునీరు,మరుగుదొడ్లు,పారిశుధ్య సమస్యలు రావొద్దని,అధికారులు స్వయంగా వెళ్లి సమస్యలను గుర్తించాలని,ఏదైనా అవసరమైతే,దాని ఏర్పాటుకు వెంటనే నిధులు కేటాయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.అదేవిధంగా ,గ్రామాలు, మునిసిపాలిటీలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని,దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వ ఉన్న చోట క్రమం తప్పకుండా స్ప్రే,ఫాగింగ్ ఫాగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.పిహెచ్సిలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని,అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు.ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సంగీత,డిఆర్డిఓ పిడి శ్రీలత,పిడి హౌసింగ్ హనుమంతు నాయక్,డిఎం అండ్ హెచ్ వెంకటేశ్వరరావు,సిపిఓ సౌమ్య,బిసి సంక్షేమ అధికారి కేషురాం, ఉద్యాన వన శాఖ అధికారి సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయం

**చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం స్ఫూర్తిదాయకం**
**అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి, జూలై 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలో 2306 యూనిట్ల రక్తాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ను ఈరోజు కలెక్టరేట్లో కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,అధ్యక్షులు జమీల్ హైమద్ లు కలిసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును జిల్లా కలెక్టర్ ద్వారా అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,000 మంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని కామారెడ్డి జిల్లాలో 100 పైగా చిన్నారులు ఈ వ్యాధితో ఉన్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాల నిర్వహించి దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కినందుకు జిల్లా కలెక్టర్ అభినందించడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో తల సేమియా చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు ఇంతటి విజయాన్ని సాధించిన కామారెడ్డి రక్తదాతల సభ్యులు డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,వెంకటరమణ,డాక్టర్ పట్ల అనిల్ కుమార్ లను అభినందించడం జరిగింది.ఈ విజయానికి రక్తదాతలకు, మీడియా ప్రతినిధులకు, సహకరించిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

**ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూలై 23 తెలంగాణ పత్రిక:** రైతులకు ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ మినీ ట్యాంక్బండ్ సమీపంలోని గాయత్రి ఫర్టిలైజర్తో పాటు కొండాపూర్ గ్రామంలోని శ్రీ సాయి ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ప్యాకింగ్ లేబుళ్లు, తయారీదారుల వివరాలు, గడువు తేదీలు, రిజిస్టర్లు, రసీదుల పుస్తకాలను పరిశీలించారు.అన్ని రికార్డులు సరిగ్గా నిర్వహించాలని యజమానులకు సూచించారు. రైతులకు అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు విక్రయించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారి సాగు చేసిన పంటలు, భూమి విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నకిలీ విత్తనాలు, మందులు కొనకూడదని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు భూసారానికి అనుగుణంగా వాడాలని, అధికంగా వాడితే దిగుబడిపై ప్రభావం ఉంటుందని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్లు రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో గులాబీ జెండా ఎగరాలి

**సమన్వయంతో ఎన్నికల్లో సత్తా చాటాలి.**
**జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్.**



**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక)జూలై 23:** రానున్న స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసేలా సమన్వయంతో ముందుకు సాగాలని జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలో మండలం ఎంపీటీసి పరిధిల వారీగా ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ త్వరలోనే స్థానిక ఎన్నికల నగరలు మ్రోగే అవకాశం ఉన్నందున గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు అంత స్థానిక సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుందని, దీంతో పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, కనీసం విద్యుత్ దీపాలు పెట్టలేని స్థితిలో పంచాయితీలు ఉండడం విచారకరం అన్నారు. అలాగె అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు, 420 హామీలను ఇచ్చి యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని, 18 నెల్లా పాలనలో పూర్తి స్థాయిలో ఒక్క పథకం కూడా అమలు చెయ్యలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఏద్దేవా చేశారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో పల్లెల్లో పండగ వాతావరణం ఉండేదని, పారిశుదద్యం, హరితహారం, హరిత రక్షణ, పల్లె ప్రకృతి వనాలు, ట్రాక్టర్ ల ద్వారా చెత్త తరలింపు, డంపింగ్ యార్డ్ లు ఇలా పల్లె ప్రగతికి కేసీఆర్ బాటలు వేస్తె, ప్రస్తుత ప్రభుత్వం బాతఖాని లతో కాలం వెళ్ళదీస్తుందని విమర్శించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ గత 18 నెలలుగా అండగా ఉంటూ అలుపెరుగనిపోరాటం చేస్తుందని, దానిలో బీఅరెస్ శ్రేణుల సహకారం మరువలేనిదని అన్నారు. ఇదే స్పూర్తితో గడప గడపకు ప్రభుత్వం వైఫల్యాలను తీసుకెళతూ గత పాలన కు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు మధ్య తేడాను ప్రజలకు క్షేత్ర స్థాయి నుండి వివరించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని, గులాబీ జెండా ఎగురావెయ్యడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సారంగాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో ఉపయోగం

**3 కోట్ల ఉచిత బస్ టికెట్లపై జిల్లా మహిళలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ప్రయాణించారు..**
**110 కోట్ల రూపాయలు ఆదా చేశారు..**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలో సంబురాలు**







**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 23 :**మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నది. 2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సంబరాలు నిర్వహించగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో బస్సులు నిర్వహించే సంస్థలు లేవని గుర్తు చేశారు. తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని వెల్లడించారు. జిల్లాలోని మహిళలు దాదాపు 20 నెలల కాలంలో మూడు కోట్ల ఉచిత టికెట్లపై ప్రయాణం చేశారని వెల్లడించారు. దీంతో వారికి 110 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆదా అవుతున్న డబ్బులను పిల్లల ఆరోగ్యం, ఉన్నత చదువులు, పొదుపు ఇతర మార్గాల్లో పెట్టాలని సూచించారు. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఆయా డీఎంలు, ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న స్థలాన్ని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు మహిళలు 200 కోట్ల ఫ్రీ టికెట్స్?పై ప్రయాణం చేశారని, వాటి విలువ రూ.6,680 కోట్లు అని ఆర్టీసీ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న పలువురు మహిళలను కలెక్టర్, డీఎంలు, అధికారులు సన్మానించారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.ఇట్టి సంబురాల్లో సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ ప్రకాశరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్..

**రానున్న మూడు రోజులు వర్షాలు అధికంగా ఉండనున్నాయి.**
**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**
**జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్.**





**జమ్మికుంట జూలై 23 (తెలంగాణ పత్రిక):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, పిట్టలవాడ, క్రిష్ణ కాలనీ, అంబేద్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ లోతట్టు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ సిడిఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే, జూన్ నెలలో డ్రైన్ లోని షిల్ట్ ను ముందుగానే తొలగించడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులు వర్షాలు అధికంగా ఉన్నందున మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ సిబ్బందిని మూడు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైన సమయంలో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి,ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈ శ్రీకాంత్,మున్సిపల్ జవాన్లు,సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా మాజీ డిసిసిబి చైర్మన్ జన్మదిన వేడుకలు

**యువ నాయకుడు జుబేర్ ఆధ్వర్యంలో....**



**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 23.**కోటగిరి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మైనారిటీ నాయకుడు జుబేర్ కేక్ కట్ చేసి పోచారం భాస్కర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరినొకరు కేకులు పంచుకొని కార్యకర్తలందరినీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ వేడుకల సందర్భంగా హంగర్గ పారం మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్ మాట్లాడుతూ-మాజీ శాసనసభాపతి బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు భాస్కర్ రెడ్డి తండ్రి బాటలో నడవాలని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాటలో నడవాలని కార్యకర్తలకు ప్రజలకు అనేక సేవలు అందించి అండదండలుగా ఉండాలని అన్నారు..... విద్య రంగంలో కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ప్రజలకు మేమున్నాము అని భరోసా కల్పిస్తురన్నారు. మైనార్టీ యువ నాయకుడు జుబేర్ ఆధ్వర్యంలో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మాజీ డిసిసిబి పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా అరటి పండ్లు బిస్కెట్ ప్యాకెట్లను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ జిల్లా కోప్షన్ మెంబర్ సిరాజుద్దీన్ మాజీ సర్పంచ్ లు ఏజాజ్ ఖాన్ గోపు సాయిలు మైనార్టీ యువ నాయకుడు జుబేర్, బాబు ఖాన్, కొత్తపల్లి కృష్ణారెడ్డి, శివరాజ్ పాటిల్ హవగిర్ రావు పటేల్ గురునాథ్ వివిధ గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాలక్ష్మి సంబరాలు

**రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు -**
**కోదాడ డిపో పరిధిలో 1, లక్ష 25 5494 ఉచిత ప్రయాణం -**
**కోదాడ ఆర్టీసీ నందు మహిళలకు ఘన సన్మానం -**
**విద్యార్థులకు బహుమతులు బహుకరణ -**
**మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని, కోదాడ రూరల్ ఏ ఎస్సై రాజా -**





**కోదాడ : జూలై 23:**తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తెచ్చినట్లు కోదాడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని తెలిపారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా బుధవారం కోదాడ బస్ స్టేషన్ లో మహాలక్ష్మి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు స్వతంత్రంగా నిర్ణయం తీసుకునేలా,పుట్టింటికైనా,ఇష్ట దైవాన్ని దర్శించుకోవడానికైనా రాష్ట్రంలో ఎక్కడికెళ్లడానికైనా మహిళలు స్వతంత్ర నిర్ణయం తీసుకునే సామర్థ్యం పెంచుకుంటున్నారు. చిరు వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు ఇతర వ్యాపార రంగాల మహిళలు సంపాదన లేని మహిళలకు, ప్రయాణ ఖర్చు భారం లేకుండా పేదలకు మహాలక్ష్మి పథకం ఊరటనిచ్చింది అన్నారు. అనంతరం కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల మంది ప్రయాణించడం జరిగింది ఆర్టీసీ బలోపేతం అవుతోందని పేర్కొన్నారు.కోదాడ డిపో పరిధిలో 1, లక్ష 25,5494 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా ప్రయాణం చేసిన ఐదుగురు మహిళలకు సన్మానించి జ్ఞాపకను అందజేశారు.అలాగే మహాలక్ష్మి పథకం మీద వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగ శ్రీ , ఏ ఎస్సై టి. రాజా,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**నార్సింగి జులై 23 తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధి లోని 44వ జాతీయ రహదారి వల్లూరు శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం రాయపోలు, సిద్దిపేట జిల్లా కు చెందిన సత్తి రెడ్డి (45) తండ్రి మల్లా రెడ్డి కారులో తిప్పాపూర్ లోని తన బంధువుల అంత్రక్రియాలలో పాల్గొనడానికి అక్కఅన్నల తో పాటు వెళ్ళి తిరిగి తన గ్రామానికి వెళ్తిన్నాడు. మార్గ మధ్యంలో వల్లూరు హెచ్.పీ పెట్రోల్ పంపు వద్దకు రాగానే రామాయంపేట నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న హర్యానా రాష్ట్రానికి చెందిన లారీ ను డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వీరు ప్రయాణిస్తున్న కారును వెనుక పక్క వైపు నుంచి ఢీ కొట్టి ఆప కుండా పారిపోయాడు.కారును ఢీ కొట్టిన లారీని సత్తిరెడ్డి వెంబడించి వల్లూరు బస్టాప్ వద్ద ఆపే క్రమంలో తమ కారును ఆపి లారీని ఆపడానికి ప్రయత్నించగా లారీ డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా సత్తిరెడ్డి నీ ఢీ కొట్టి పారిపోయాడు.ఈ క్రమంలో లారీ చక్రాలు సత్తి రెడ్డి తల పై నుంచి వెళ్లగా తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మరణించాడు.ప్రమాదాన్ని చూసిన రోడ్డు పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు కొందరు లారీని వెంబడించి తూప్రాన్ లో లారీని పట్టుకోగా లారీ డ్రైవర్ పారిపోయాడు.సంఘటనా స్థలానికి సిబ్బందితో చేరుకున్న స్థానిక ఎస్ఐ మృతదేహాన్ని రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు.మృతుడి సోదరుడు వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు.

# కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధిజులై 23 తెలంగాణ పత్రిక:** వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపించే కాలానుగుణ వ్యాధులపై వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం పట్టణంలోని బంగల్ పేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశముందని, అలాంటి పరిస్థితుల్లో వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరై, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.ఆసుపత్రి పర్యటన సందర్భంగా రోగుల నమోదు, రోగనిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీ వంటి అంశాలపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి, వాటిని సమగ్రంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మందుల గదిని పరిశీలించి, అందుబాటులో ఉన్న ఔషధాల వివరాలు, గడువు తేదీలను తెలుసుకున్నారు. టీకాల గదిని తనిఖీ చేసారు.పారిశుద్ధ్యం విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేట్ హాస్పిటళ్లలు ధీటుగా అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారికి భరోసా ఇచ్చారు.ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాటకు కట్టుబడి కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

**ఏఎంసీ చైర్మన్ సంగ్యనాయక్**



**ఎల్లారెడ్డి, జులై23(తెలంగాణ పత్రిక):**ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని సదాశివనగర్ ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్ చెప్పారు.బుధవారం యాచారం తండాలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రజలకు ఉపయోగపడే పనులేవీ చేయలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు పనికొచ్చే పనులు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకట్,ఏఐబిఎస్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్,డీలర్ సవాయిరాం,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్,రమేష్ నాయక్,అమర్ సింగ్,వెంకట్ రామ్,సురేందర్,దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



**తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 23 :** దమ్మపేట మండలంలో పర్యటించిన స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ వంక్షి బండ్ గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నీరకొండ సుబ్బారావు, నందమూరి రాంబాబుని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు అనంతరం అదే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాలింగి నరసమ్మ, కడియం రాములు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల ద్వారా పాఠశాల సమస్యలు తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తానని తెలియజేసారు వడ్లగూడెం గ్రామంలో నల్లూరి రాములు దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బస్టాండ్ లో మహాలక్ష్మి పథకం సంబరాలు



**కామారెడ్డి ,జులై 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రము లో అమలవుతున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం లొ ప్రయినించన 200 కోట్ల మహిళా ప్రయాణికులు, సుమారు 6700 కోట్ల రూపాయలు తేది 23జూలై 2025 నాటికి ఆదా చేసుకున్న సందర్భంలో ఈ రోజు కామారెడ్డి బస్సు స్టేషన్ లొ జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిధి గా విచ్చేసి, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం గురించి సందేశం ఇచ్చినారు. ఇట్టి కార్య క్రమం లొ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఏఎస్పి చైతన్య రెడ్డి. ఆర్డిఓ వీణ మరి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం లొ బియ్యం శ్రీమతి కరుణ శ్రీ కామారెడ్డి అధ్యక్షం వహించారు ఇట్టి కార్యక్రమం లొ డిపో సూపెర్వైసోర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఇట్టి కార్యక్రమం లొ రోజు ఉచిత ప్రయాణం చేసే మహిళా ప్రయాణికురాలకు బహుమతుల తో పాటు శాలువా తో సన్మానించారు. స్కూల్ విద్యార్థుల చే ముగ్గుల పొటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేసినారు. వీటి తో పాటు ఆరు స్పెషల్ టూర్ ప్యాకేజీ కర పత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

# దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**కామారెడ్డి , జూలై 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి నందు ఆకస్మిక తనకి నిర్వహించారు ఇట్టి ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి నందు వైద్యాధికారి మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ దోమకొండ హాజరు లేనందున వారికి శోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలం వ్యాధులు అధికంగా ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు మరియు ఆస్పత్రిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి వైద్య సేవల కోసం వచ్చిన రోగులకు అన్న ఏమైనా వైద్యసేవలు అందించాలని అన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి 2 లక్షల పదమూడు వేల 500 రూపాయలను అందజేసిన 2007 బ్యాచ్ కానిస్టేబుళ్లు



**మంచాల జులై 23 (తెలంగాణ పత్రిక ):-** మంచాల గ్రామానికి చెందిన పసుల వెంకటేష్ ముదిరాజ్,భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు.గత పది రోజుల క్రితం స్టేషన్లో విధుల్లో ఉండగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించారు,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.మంచాల గ్రామంలో బుధవారం దశదినకర్మ నిర్వహించారు.తోటి స్నేహితుడు ఆకాలంగా మృతి చెందడంతో,2007 బ్యాచ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు 2,13,500/- రూపాయలను ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అతని కుటుంబ సభ్యులకు అందజేశారు.తమ మిత్రుడు అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని వారి మిత్రులు తెలిపారు.

# క్యాన్సర్ బాధితులకు కలెక్టర్ ఆర్థిక సహాయం

**ఇద్దరు మహిళలకు రూ. 1,75,000 చెక్కులు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కృతజ్ఞతలు తెలిపిన ఆయా కుటుంబాల సభ్యులు**





**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 23** జిల్లాలోని ఇద్దరు క్యాన్సర్ బాధిత మహిళలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నిరంక స్వప్న(లత), కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వారు బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు విన్నవించారు.దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ మహిళలకు ఆర్థిక సహాయం అందజేశారు. కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళకు రూ. లక్ష సహాయం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నిరంక స్వప్న(లత), రూ. 75 వేల ఆర్థిక సహాయం చెక్కులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. తమ ఇబ్బందుల పై వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆయా మహిళల కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కామారెడ్డి జిల్లా కలెక్టర్**



**కామారెడ్డి ,జూలై 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి) :**పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యోగ భవన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ పాల్గొని చెట్లు నాటారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగారాష్ట్ర స్థాయి యోగ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన రెడ్డి పెట్ తాండా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి గంగావత్ సందీప్, స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం జరిగిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగ పరిషత్ అధ్యక్షులు గురూజీ రామ్ రెడ్డి గారు, కార్యదర్శి రఘుకుమార్ సురేందర్ వెంకటేశం సిద్దా గౌడ్ ఎల్లయ్య రాజు హిమబిందు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యారంగంపై ఉన్న ప్రేమ ప్రభుత్వ విద్య పైన ఉండదా

**ఫీజుల చట్టం అమలు ఉండదు,**
**ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ ఉండదు,**
**తెలంగాణలో విద్యాశాఖను గాలికి వదిలివేసిన రేవంత్,**
**ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని కేటాయించారా,**
**మధ్యాహ్న భోజనానికి నిధులు ఇవ్వరు,**
**మౌలిక సదుపాయాలు లేవు,**
**గురుకులాలలో ఒరిస్సా ఘటనలు జరుగుతున్న ప్రభుత్వ స్పందన కరువు,**
**పెండింగ్ ఫీజులు తక్షణమే విడుదల చేయాలి,**
**వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం,**






**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 23:**సమస్యలు పరిష్కారనీకై చేపట్టిన చలో సచివాలయం ముట్టడి ఉద్రికత విద్యార్థి నేతల అక్రమ అరెస్టులు అక్రమ అరెస్టులను నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ దిష్టి బొమ్మల దగ్ధం పిలుపు, హైద్రాబాద్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు, ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ కై ప్రత్యేక చట్టం చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల నిర్వహించిన పాఠశాలల ఇంటర్ కళాశాల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఈ సమస్యలు పరిష్కారానికి నిర్వహించిన చలో సచివాలయం ఉద్రిక్తత కు దారితీసింది.సమస్యలు పరిష్కారానికి లోయర్ ట్యాంక్ బండ్ నుండి ప్రదర్శనగా బయలుదేరిన విద్యార్థి నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పిడి గుద్దులతో బలవంతంగా,అమ్మాయిల సైతం చూడకుండా లాక్కుని పోలీసులు వ్యాన్లలో ఎక్కించి ముషీరాబాద్ బోయిన్ పల్లి లో పాటు నగరంలో పలు పోలీస్ స్టేషన్ లో తరలించారు ఈ సందర్భంగా విద్యార్థి నేతలకు పోలీసులకు తీవ్ర తోపులాట జరిగింది వాగ్దానం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు పుట్ట లక్ష్మణ్, కె.మణికంఠ రెడ్డి (ఏ.ఐ.ఎస్.ఎఫ్) టీ. నాగరాజ్ ,రజనీకాంత్ (ఎస్.ఎఫ్.ఐ) సాయిబోల అనిల్ (పి.డి.ఎస్.యు) పొడపంగి నాగరాజు ,(పి.డి.ఎస్.యు), గడ్డం నాగార్జున, పల్లె మురళి (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్) హాకీం నవీద్ (ఏ.ఐ.ఎస్.బి) నితీష్(ఏ ఐ డి ఎస్ ఓ), మనే కుమార్ (ఏ.ఐ.పీ.ఎస్.యు), మొగిలి వెంకట రేడ్డి (పి.డి.ఎస్. యు)లు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం వైఫల్యాల ఎండగడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు అవుతున్న విద్యారంగానికి ఇచ్చిన హామీల నెరవేర్చలేదు. రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని పరోక్షంగా అమలు చేస్తూ ఈ రాష్ట్ర విద్యా రంగాన్ని బిజెపి చేతిలోకి పెట్టే కుట్రలు చేస్తుంది. రాష్ట్రంలో 2253 ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేదు, 1500 పైగా పాఠశాలలో టాయిలెట్స్ లేవు, 28 వేల పైగా పాఠశాలలో కంప్యూటర్స్ లేవు, ఇంగ్లీష్ మీడియం ఇతర రాష్ట్రాల మీడియాలో మాదిరి కన్నడ ఉర్దూ మలయాళం చదువుతున్న విద్యార్థులకు రావాల్సిన పాఠ్యపుస్తకాలు అందలేదు రెండు జతలు యూనిఫామ్స్ ఇవ్వాల్సిన ప్రభుత్వం ఒక జత మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేసినారూ. ఇంకా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. గత ప్రభుత్వం పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ పథకం తీసుకొచ్చిన దానిని అమలు చేయడం లేదు, మధ్యాహ్నం భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు ఇవ్వాల్సిన ఉన్న వాటిని పెంచడం లేదు, లైబ్రరీలు, త్రాగునీరు , ప్రహరీ గోడలు, టాయిలెట్స్ అదనపు గదులకు నిధులు ఇవ్వలేదు, పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో నెట్టి వేయబడింది. ప్రైవేటు,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడీకి అడ్డు అదుపు లేదు ఎల్కేజీ నుండి లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్లు పేరుతో డొనేషన్లు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అమ్మతో లక్షల రూపాయల దందా కొనసాగిస్తున్న ప్రభుత్వం నియంత్రం లేదు. రాష్ట్రంలో తక్షణమే ఫీజు నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గురుకులల్లో కనీసం సౌకర్యాలు లేవు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతవరుసగా 93 మంది చనిపోయినారు. దీనికి కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదు గురుకులల్లో ఆ శాస్త్రీయంగా తీసుకొని వచ్చిన సమయ పాలన మార్చాలి అద్దెభవనలు నడుస్తున్న 662 గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలోను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుంది. తక్షణమే ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇంటర్ విద్యాలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయాలి పాఠశాల విద్యా లో ఖాళీగా ఉన్న ఎంఈఓ డీఈవో పోస్టులను తక్షణమే భర్తీచేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో పరీక్షంగా ఎన్ ఈ పి 2020 ను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి, ఎన్ ఈ పి 2020 అమలు చేయకుండా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తుంది. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించి బడి బస్సులు నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో తీవ్ర ప్రతిఘటనలు రేవంత్ ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యా శాఖ ఉన్నప్పటికీ కనీసం ఒక రివ్యూ కూడా చేయలేదని కనీసం ఒక విద్యా సంస్థను కూడా సందర్శనలేదని ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కాకుండా ప్రైవేటు విద్యాసంస్థలను సందర్శిస్తున్నారని విమర్శించారు. బందు సందర్భంగా మంచిర్యాల భువనగిరి కొత్తగూడెం జిల్లాలో అక్రమంగా అరెస్టు లు చేశారు. సచివాలయానికి వచ్చి మంత్రులకు సమస్యలు చెప్పాలని వస్తున్న విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయాలని విద్యార్థి సంఘులు పిలుపునిచ్చాయి, సచివాలయం కార్యక్రమంలో ఎం మమత, డి కిరణ్ ,అశోక్ రెడ్డి, రమ్య ,నాగేందర్ ,స్టాలిన్, రజనీకాంత్, కైలాస్ (ఎస్.ఎఫ్.ఐ), చైతన్య ,రెహమాన్, అనిల్ కుమార్ ,హుస్సేన్ ,అరుణ్, తేజ ,నితీష్ (ఏ.ఐ.ఎస్.ఎఫ్) హరీష్ ,నాగరాజు, సాయి ,ప్రసాద్ ,బీమ్ సేన్,సోనీ ,నవిత , క్రాంతి (పి.డి.ఎస్.యు), పి. మహేష్, శ్రీను ,శ్యామ్ ,గౌతమ్ (పి.డి.ఎస్. యు) శ్రీకాంత్ ,ప్రణయ్ ,వరుణ్(ఏ.ఐ. ఎఫ్.డి.ఎస్) నాగరాజు ,శశాంక్, సిద్దు(ఏ.ఐ.డి.ఎస్.ఓ) సూర్య కిరణ్ (ఏ.ఐ.ఎస్.బి) గణేష్,సైదులు, వంశీ, రాజు (పి.డి.ఎస్.యు) మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బోయిన్ పల్లి వ్యవసాయ కూరగాయల మార్కెట్ ను ఆకస్మిక తనిఖీ చేపట్టిన రైతు కమిషన్..

**రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**
**మార్కెట్లో అక్రమాల ఆరోపణలు పై కంప్లైంట్ నేపథ్యంలోనే ఆకస్మిక తనిఖీలు..?**
**సెక్రటరీ, ఇతర అధికారుల పై ఆగ్రహం వ్యక్తంచేసిన కమిటీ..**
**దాదాపు గంటన్నర పాటు మార్కెట్లో పర్యటించి సమస్యలపై ఆరా...**








**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 23తెలంగాణ పత్రిక :** గత కొంత కాలంగా అనేక అక్రమాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బోయిన్ పల్లిలోని బి.ఆర్ అంబేద్కర్ వ్యవసాయ కూరగాయల మార్కెట్ పై ప్రభుత్వం దృష్టి సారించింది.అందులో భాగంగానే బుధవారం రాష్ట్ర రైతు కమిషన్ ప్రతినిధుల బృంధం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టింది. రైతు కమిషనర్ చైర్మన్ కోదండరెడ్డి నేతృత్వంలో సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డి, కమిషన్ అధికారులు హరి వెంకట ప్రసాద్, మహేష్ లు ఉదయం 6 గంటలకే బోయిన్ పల్లి మార్కెట్ కు చేరుకుని తనిఖీలు చేపట్టారు.దాదాపు గంటన్నరపాటు మార్కెట్లో పర్యటించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు.వివిధ రాష్ట్రాల నుండి బోయిన్ పల్లి మార్కెట్ కు వచ్చిన రైతులతో, వ్యాపారులతో మాట్లాడిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డిలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు.మార్కెట్లో అధికారుల నిర్లక్ష్య వైఖరిని రైతులు, వ్యాపారులు కమిషన్ సభ్యులకు చెప్పి తాము ఎలా అన్యాయానికి గురవుతున్నామో మొరపెట్టుకున్నారు.గత నాలుగు రోజులుగా మార్కెట్ సెక్రటరీ అందుబాటులో లేదని, మార్కెట్ సెక్రటరీ వల్ల తాము ఎదుర్కొంటున్న సమస్యలు,ఆయన తమ పట్ల ఆయన వ్యవహరిస్తున్న తీరుపై వారు వివరించడంతో ఉన్నత శ్రేణి సెక్రటరీ పై కమిషన్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మార్కెట్లో రైతుల నుంచి కొనుగోళ్లు,అమ్మకాలపై కమిషన్ ఆరా తీసింది.అధికారుల చాంబర్లు,రసీదులు, అటెండెన్స్ రిజిస్టర్,రికార్డులను కమిషన్ పరిశీలించింది.రషీదులలో స్పష్టత లోపించినట్లుగా గుర్తించిన కమిటీ, మార్కెట్లోజరుగుతన్న అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన డేటాను సైతం కమిషన్ సేకరించింది.అదేవిదంగా కూరగాలయ వ్యర్థాల ద్వారా గ్యాస్ ను ఉత్పత్తి చేసే బయోగ్యాస్ ప్లాంట్ ను కమిషన్ పరిశీలించింది.ప్లాంట్ కు సైతం తాళం వేసి ఉండటంపై ఆరా తీసిన బృంధం అదిగత మూడు నెలలుగా పనిచేయకపోవడంపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మార్కెట్కు చెన్నై,నెల్లూరు, ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి ఉత్పత్తులు వస్తున్నట్లు కమిషన్ సభ్యులకు రైతులు తెలిపారు. అయితే ఇక్కడ జరుగుతున్న కమిషన్ ఏజెండ్ల వ్యవహార శైలిపై కూడా కమిటీ ఆరా తీసింది. వ్యవసాయ మార్కెట్లో అధికారుల నిర్లక్ష్య వైఖరి, మార్కెట్ యార్డులో ఏజెంట్ల వ్యవహారశైలి,దళారుల దందా వ్యవహారాలపై అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగినట్లు తెలిసింది. మార్కెట్ అధికారుల ఇష్టారాజ్యం... ఆడింది ఆట.. పాడిందే పాట..బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్లో అధికారులు దాళారులతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నట్లుగా ఫిర్యాదు చేశారు. రైతులు తెచ్చే కూరగాయాలు, ఇతరత్రా సామాగ్రి తూకంలో కూడా అధికారులకు అవకతవలకు పాల్పడుతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు.మార్కెట్ యార్డులోని నిషేధిత ప్రాంతాల్లో దుకాణాలకు కూడా అనుమతులు ఇచ్చి కమిషన్లు తీసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.అలాగే మార్కెట్లో చెత్తను తొలగించే కాంట్రాక్టర్లకు సైతం గత నాలుగు నెలలుగా బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెపుతున్నారు.బిల్లుల విషయంపై వత్తిడి చేస్తే కాంట్రాక్టులు రద్దు చేస్తామంటూ చైర్మన్,మార్కెట్ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దీనిపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కమిటీ బృంధానికి విన్నవించారు..

# ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

**ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరణ - సబ్ కలెక్టర్ నారాయణ అమిత్**
**- ప్రజావాణిలో 15 రోజులలో సమస్యలు పరిష్కారం**
**- డివిజన్ ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





**తెలంగాణ పత్రిక మిర్యాలగూడ జూలై 23:**ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై డివిజన్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ప్రతి ఫిర్యాదును ప్రత్యక్షంగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అధికారులను ఆదేశించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి నూతనంగా ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించి అనంతరం వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు.నియోజకవర్గ అన్ని విభాగాల ఉన్నంత అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజా పాలన అందించాలి అన్ని విభాగాల అధికారులను ఒకే వేదికపై తీసుకొని రావాలని వారంలో ఒకరోజు ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను పరిశీలించి ఆ శాఖల అధికారులకు తెలియబరిచి 15 రోజుల్లో ఆ సమస్యని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.నియోజకవర్గ ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్వో సురేష్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ,పోలీస్ శాఖ టూ టౌన్ సిఐ సోమ నరసయ్య,విద్యుత్ శాఖ డిఈ వెంకటేశ్వర్లు,అగ్రికల్చర్ అధికారి సైదా నాయక్,విద్యాశాఖ అధికారి లావూరి బాలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# దొంగలలో వెరైటీ దొంగ....!

**జగిత్యాల జిల్లా (తెలంగాణ పత్రిక) జూలై 23**

దొంగల్లో కూడా వెరైటీ దొంగ ఏంట్రా అని అనుకుంటున్నారా? దొంగతనం చేయడం నేరమే అయినా,అందులో ఒక్కో దొంగ కు ఒక్కో స్టైల్ ఉంటుంది.కొందరు దొంగలు బంగారం,డబ్బు దోచేస్తారు. మరి కొంతమంది దొంగలు ఇంట్లోని విలువైన వస్తువులు దొంగతనం చేస్తారు. ఇంకొందరు దొంగలు అయితే బట్టలు,చెప్పులు సర్దేస్తారు. ఇప్పుడు మనం చెప్పుకునే దొంగ విలువైన వస్తువులు ఏవీ ముట్టుకోడు. కేవలం బుక్స్ మాత్రమే దొంగతనం చేస్తాడు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో గత కొన్ని రోజుల నుంచి విద్యార్థుల పుస్తకాలు మాయం అవుతున్నాయి. కళాశాలలో విలువైన కంప్యూటర్లు,ఇతర వస్తువులు ఏవీ దొంగతనంకు గురవవడం లేదు.వరుసగా పుస్తకాలు చోరీ గురవుతున్నా,దొంగ ఎవరో తెలియలేదు.బోనాల పండుగ సందర్భంగా హాలిడే ఉండటంతో కళాశాలలోని విద్యార్థులు తమ పుస్తకాలు వదిలి వెళ్లారు.పండుగ అనంతరం వచ్చి చూసేసరికి పుస్తకాలు లేకపోవడంతో,అందరూ షాక్ అయ్యారు.విద్యార్థులు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు.టీచర్లకు డౌట్ వచ్చి సీసీ కెమెరాలు పరిశీలిస్తే,ఈ పుస్తకాల దొంగ వ్యవహారం బయటపడింది. సదరు దొంగ కళాశాలలో విలువైన వస్తువులు దొంగిలించకుండా,కేవలం పుస్తకాలు మాత్రమే ఎక్కుకెళుతున్నాడు.

కెమెరాల ద్వారా వ్యవహారం బయటపడటంతో ఉపాధ్యాయులు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు పుస్తకాల దొంగ కోసం ఆరా తీస్తున్నారు.ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ఈ దొంగతనం జరిగిందని,కాలేజీలో సరైన వసతులు కూడా లేవని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు - ఆదిలాబాద్ కొత్త రైల్వే లైన్ మంజూరు

**ఎంపీ అర్వింద్ కు లేఖ ద్వారా తెలియజేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**



**తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్ లో రైల్వే సౌకర్యాలు విస్తరణకు సంబంధించి మరో ప్రాజెక్ట్ కి ముందడుగు పడింది. గత రెండేళ్లుగా ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు - ఆదిలాబాద్ మధ్య కొత్త రైల్వే లైన్ వేయాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని పలుమార్లు కోరారు.. తాజాగా ఈ ప్రాజెక్టు మంజూరు అయ్యిందని రైల్వే మంత్రి వైష్ణవ్ నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కి లేఖ రాసారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నారని, డీపీఆర్ పూర్తయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని మంత్రి లేఖలో పేర్కొన్నారు. కాగా తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, ఉత్తర తెలంగాణలో ముఖ్యమైన నూతన రైల్వే లైన్ మంజూరు చేసినందుకు ఎంపీ అర్వింద్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు..

# వాంకిడి కే.జీ.బీ.వీ లో బోధనేతర సిబ్బంది భర్తీ కి దరఖాస్తుల ఆహ్వానం

**కేజీబీవీ ప్రత్యేక అధికారి:- మీనా**

**వాంకిడి జూలై 23 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అటెండర్ (సేవకురాలు) మరియు సహాయ వంట మనిషి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయుటకు తేది 25- 07- 2025 నుండి 28-07-2025 వరకు అర్హత గల మహిళ అభ్యర్థులు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వాంకిడి యందు దరఖాస్తు చేసుకోగలరు. అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు వయస్సు కలిగి అటెండర్ పోస్టుకు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి. అలాగే సహాయ వంట మనిషి కొరకు 7వ తరగతి మెమో తో పాటు ఉత్తీర్ణత సాధించి ఉండాలి. మరిన్ని వివరాలకు వాంకిడి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి గారిని సంప్రదించ గలరని, సంభందిత పోస్టులకు దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా స్థానిక మండలానికి చెందిన వారు ఉండాలని,కేజీబీవీ ప్రత్యేక అధికారి మీనా గారు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటుంటే ప్రభుత్వము సంబరాలు చేసుకుంటుంది

**కామారెడ్డి, జూలై 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, మానవత్వం లేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుంది అని ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ అన్నారు ఈ మేరకు ఆయన కామారెడ్డిలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని,సంవత్సరానికి 12 వేల రూపాయలు జీవనభృతి కల్పిస్తామని, సామాజిక ఆటో భద్రతను కల్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్లను నిండా ముంచిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు



ఆర్టీసీ ఫ్రీ కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 87 మంది ఆటో డ్రైవర్ ఆత్మహత్యలు చేసుకున్నారని వారి సమాధుల పునాదుల మీద ఆర్టీసీలో సంబరాలు చేసుకుంటున్నారని కామారెడ్డి లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద రవికుమార్ మాట్లాడుతూ అన్నారు. స్థానిక ఎన్నికల ముందు మంచిర్యాలలో ఆటోల బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆ సభతో కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో బుగుడాల సాయిలు, ఉమార్ ఖాన్, అల్తాఫ తదితరులు పాల్గొన్నారు

# వజిరాబాద్ ముల్కల్ కాలువ మేజర్ లకు నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు- బత్తుల లక్ష్మారెడ్డి

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 23:** మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగర్ ఎడమ కాలువ ద్వారా విడుదలైన నీటిని వజిరాబాద్ మేజర్ ముల్కల్ కాలువ మేజర్ల ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు సాగు కోసం నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్ స్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రతి రైతుకు ఎకరాన ఐదు బస్తాలు యూరియా.. డి ఏ పి ఇవ్వాలి

**నిజామాబాద్ కలెక్టరేట్ లో ఏ ఐ యుకే ఎస్ వినతి పత్రం**

**తెలంగాణ పత్రిక - ఆర్మూర్:** అఖిలభారత ఐక్య రైతు సంఘం.( ఏఐ యు కె ఎస్) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లాల కమిటీ కార్యవర్గం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. వి. ప్రభాకర్. రాష్ట్ర కార్యదర్శి. బి. దేవారం. జిల్లా అధ్యక్షులు. సారా సురేష్. కార్యదర్శి. బాజన్న గారి బాబన్న. నాయకులు. సి. పోషన్న. సురేందర్. రవి బృందంగా వెళ్లి జిల్లా కలెక్టరేట్ కు తరలివెళ్లారు.. జిల్లాలో యూరియా. డి ఏ పి. రైతుల కు సరిపడేంత క్షేత్రస్థాయిలో ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ మేరకు అధికారులకు వినతి పత్రం అందించారు. రాష్ట్ర కార్యదర్శి. బి. దేవారం. జిల్లా అధ్యక్షులు. ఎస్. సురేష్.




జిల్లా ప్రధాన కార్యదర్శి. బాజన్న గారి బాబన్నలు మీడియాతో మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్ర మంత్రులు. రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు ఈ రాష్ట్రంలో యూరియా.. ఏమాత్రం లోటు లేదని రైతులకు సరిపడా ఇస్తున్నామని నిన్ననే ముఖ్యమంత్రి సైతం యూరియా గురించి దిగులు పడవద్దని తెగ ప్రచారం చేస్తున్నారు అని అన్నారు. క్షేత్రస్థాయిలో దీనికి 100% భిన్నంగా ఉందని కిలోమీటర్ల దూరంలో సహకార సంఘాల వద్ద.. బి సి ఎం ఎస్ కేంద్రాల వద్ద చెప్పులు బస్తాలు తెల్లవారుజామునే పెట్టి లైన్లో నిలబడతావున్నారు వందలాది మంది రైతులు. తీరా లైన్ వచ్చిన తర్వాత పాస్ బుక్ ఉన్న రైతుకు ఎకరానా ఒకటి రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు మరి ఎకరానా తక్కువ ల తక్కువఐదు బస్తాల యూరియా అవసర ఉంటుందని మేం భావిస్తున్నామని అన్నారు..కొన్నిచోట్ల రైతులు ఘర్షణలు పడ్డ రోజులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎకరానా ఐదు సంచులు యూరియా ప్రతి రైతుకు ఇవ్వాలని ఇవ్వనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు....

# వేములవాడ ముదిరాజ్ కాలిని వద్ద బోరు మోటారుకు భూమి పూజ

**కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధుల నుంచి నిధుల మంజూరు**



**వేములవాడ, జూలై,23, తెలంగాణ పత్రిక.** వేములవాడలోని ముదిరాజ్ కాలిని కి నీటి కోర్తా ఉది అని రేగుల మల్లికార్జున్ దృష్టికి చెప్పగానే కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తో మాట్లాడి. వెంటనే నిధులు మంజూరు చేయాలని కొరగానే వెంటనే స్పందించి. ఈ రోజు బోరు మోటారు పనులు ప్రారంభమయ్యాయి. మంజూరు చేసి ప్రొసీడింగ్స్ జారీ చేశారు. అంతేకాకుండా, బోరింగ్ వేసి మోటారు అమర్చే బాధ్యతను కూడా స్వీకరించిన బండి సంజయ్ ఇచ్చిన మాట మేరకు ఈరోజు అనంతరం బోరు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప రామకృష్ణ రేగుల మల్లికార్జున్ కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి, బోరింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్థానిక పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో మహిళలకు పురుషులను అధిగమించే అవకాశాలు

**-నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**
**-ఆర్మూరు మహాలక్ష్మి సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్**

**తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో మహిళలకు పురుషులను అధిగమించే అవకాశాలు వస్తాయని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి చెప్పారు.. కాంగ్రెస్ సర్కార్ అడుగులు ఆ దిశగా ఉన్నాయని చెప్పుకొచ్చారు.. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆర్మూర్ బస్టాండ్ లో సంబురాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20




నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 5.54కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల 230 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఒక్క నిజామాబాద్ రీజియన్ పరిధిలోనే కొత్తగా 141 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న, ఆర్మూర్ డిపో మేనేజర్ రవి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా, ప్రయాణికులు పాల్గొన్నారు.

# కొమెర కృష్ణయ్య పెద్దకర్మకు హాజరైన కరాటే వేణు

**(తెలంగాణ పత్రిక జులై 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):** ఇటీవల మృతి చెందిన ప్రముఖ వ్యక్తి కొమర కృష్ణయ్య కి పెద్దకర్మ కార్యక్రమం స్వగ్రామం కోదుమూరు లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సమాజ ప్రముఖులు పెద్దఎత్తున హాజరై, ఆయన సేవలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కరాటే వేణు చిత్రపటానికి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. మరియు ఖమ్మం పట్టణ విశ్వబ్రాహ్మణ మహిళ అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ హాజరయ్యారుఆయన జీవితంలో ఎన్నో రంగాల్లో విశేషంగా సేవలందించారని పలువురు గుర్తు చేశారు.



గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన్నివ్వబడిన కృషిని గుర్తుచేసుకుంటూ పలువురు కన్నీటి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పలువురు ప్రముఖులు పాల్గొని కుటుంబ సభ్యులకు పరామర్శ తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ – “అతని జ్ఞాపకం ప్రజల మనసుల్లో చిరకాలం నిలిచిపోతుంది” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గన్నోజు గోవిందమ్మ బొమ్మెర సుగుణ కొర్లపాటి నీలవేణి కొమెర సుగుణ నసిమా గ్రామా ప్రజలు రాజకీయ నాయకులు మరికొందరు ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 23** గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన ఆదివారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు జిల్లాలో 39 మంది అభ్యర్థులు హాజరవుతారని, సిరిసిల్ల లోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు చేపడుతామని పేర్కొన్నారు.పరీక్షా



కేంద్రాలకు సెల్ ఫోన్ చేతి గడియారాలు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్ తో కన్వీనర్ జేఎన్టీయూ హైద్రాబాద్ కు పంపాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రంలో ప్రతి బెంచ్ కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని, నిర్ణీత సమయం ముగిసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించ వద్దని ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, విద్యాలయం ఆవరణలో శానిటేషన్ పనులు చేపట్టాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాలలో ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు మోగాల ని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ షాపులను మూసివేయా లని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎండీ సెస్ రామ సుబ్బారెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి రజిత, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## టై, బెల్టులకు ఆర్థిక సాయం అందజేత



**గంగాధర జులై 23 (తెలంగాణ పత్రిక):**గంగాధర మండలంగర్శకుర్తి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ చిందం ఆంజనేయులు స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన ఐడి కార్డులు, టై, బెల్టులు కొనుగోలు చేయడానికి రూ. 10 వేల నగదును ఆ పాఠశాల హెచ్ఎం క్రిష్ణవేణికి అందించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు తన మిత్రులతో కలిసి ఆర్థిక సహాయం చేసినట్టు తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన ఆంజనేయులుకు టీచరర్లు కృతజ్ఞతలు తెలుపగా, ఈ కార్యక్రమంలో చిప్ప సురెందర్, గజ్జల శ్రీనివాస్, మిట్టపల్లి గణేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కోర్టు వాయిదాలకు హాజరుకానీ నిందితులకు రిమాండ్

**డోర్నకల్ జూలై 23 (తెలంగాణ పత్రిక):**కోర్టు వాయిదాలకు హాజరుకాని నిందితులకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ కోర్టు బుధవారం రిమాండ్ విధించింది.ఇటీవల మరిపేడ పోలీస్ స్టేషన్లో ఓ కేసులో నిందితులుగా ఉన్న మరిపెడ మండలం రాంపురం కు చెందిన కొమ్ము లింగయ్య S/O అవిలయ్య, వెంకటయ్య తండా వీరారంకు చెందిన ధర్మసోద్ హుస్సేన్ S/O వీరన్న, గుగులోది విజయ W/O లాల్య, కోర్టుపేసిలకు హాజరు కాకపోవడంతో కోర్టు నుంచి నాన్ బెయిలబుల్ వారింటి జారీ అయింది ఈ మేరకు మరిపెడ పోలీసులు లింగయ్య, విజయ,లను తొర్రూర్ కోర్టులో జడ్జి డి. ధీరజ్ కుమార్ ఎదుట హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్టు మరిపెడ ఎస్సై బొలగని సతీష్ తెలిపారు.

## రాష్ట్రంలో బీసీలకు సరైన ప్రాధాన్యత లేదు




**కామారెడ్డి , జులై 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**రాష్ట్రంలో బీసీలకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని బీసీ జర్నలిస్టుల జేఏసీ ప్రతినిధి చింతల నీలకంఠం అన్నారు. బుధవారం హైదరాబాద్ (సోమాజిగూడ) ప్రెస్ క్లబ్ లో బీసీ జర్నలిస్ట్ జేఏసీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రతినిధి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఐక్యమత్యంతో ఏదైనా సాధించవచ్చున్నారు. విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ ప్రతినిధి శీర్ల వంచ కృష్ణ మాచార్యులు మాట్లాడుతూ నాటి నుండి నేటివరకు బీసీలు అణిచివేతకు గురి అవుతూనే ఉన్నారన్నారు. ఇప్పటికైనా బీసీలు ఒక తాటిపైకి రావాలన్నారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుండి కుల సంఘాల జర్నలిస్టు ప్రతినిధులు బి ప్రవీణ్ గౌడ్, సునీల్, గోవర్ధన్, రాజేందర్ నాథ్తో వెళ్లగా ఆ కార్యక్రమంలో వీరితో పాటు 170 మంది బీసీ జర్నలిస్ట్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి



**గుండాల, తెలంగాణ పత్రిక :**తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.దేవేందర్ రావు కు కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీకాంత్, సాజిద్ లు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాలాన్ని హెచ్ఆర్ పాలసీని వెంటనే అమలు చేయాలని ఏప్రిల్,మే,జూన్ మాసాల జీతాన్ని వెంటనే విడుదల చేయాలని 22,750 నెలసరి జీతాన్ని19,500 కుదించడం ద్వారా తాము నష్టపోతామని అన్నారు.

## ఎరువులు పరుగు మందుల దుకాణాల్లో తనిఖీ





**నార్సింగి జులై 23 తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్,తూప్రాన్ ఆర్డీవో ఆదేశాల మేరకు జూనియర్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే ఎరువులు,విత్తనాలు విక్రయించాలని అన్నారు.తనిఖీలో భాగంగ స్టాకు అమ్మకం రిజిస్టర్లను నిలువ ఉన్న ఎరువుల స్టాకు పరిశీలించినట్లు తెలిపారు.ఎరువులు,విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదు తప్పనిసరిగా అందించాలని నిర్ణీత ధరలకే విక్రయించాలని సూచించడం జరిగిందని అన్నారు.డీలర్లు రైతులకు విత్తనాలు,ఎరువులు అధిక ధరలకు విక్రయించినా అవకతవకలకు పాల్పడినా ఆర్.డీ.ఓ కార్యాలయంలో తెలుపాలని చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# యు ఎస్ పి సి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి దశలవారే ఆందోళన

### కోదాడ తహసిల్దార్ కి మెమొరాండం -



**కోదాడ : జూలై 23:**ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి.యు ఎస్ పి సి కమిటీ బుధవారం కోదాడ తహసీల్దార్ వాజిద్ అలీ కి కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. కమిటీ కన్వీనర్ బడుగుల సైదులు ,కో కన్వీనర్ పాండురంగ చారి మాట్లాడినారు. అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూలు తక్షణమే విడుదల చేయాలి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు నియమించాలి, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి, సి పి ఎస్ రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలి ,పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని జూలై 2023 నుండి అమలు చేయాలని జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దశలవారీగా పోరాటం చేయనున్నారు జూలై 23, 24 తేదీలలో ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాల ముందు వినతి పత్రాలు ఇవ్వడం ఆగస్టు 1న జిల్లా కేంద్రాల వద్ద నిరసన, ఆగస్టు 23న రాష్ట్రస్థాయిలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూఎస్ పి సీ సంఘం నాయకులు రాపర్తి రామ నరసయ్య,మార్కండేయ , మైసయ్య, శ్రీనివాసరావు, ఎస్ కే కాజామీయా జానకిరామ్, వేణుకుమార్, పాల్గొన్నారు.

# వర్షాకాల సమస్యలపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమీక్ష

### "ప్రజలకు అసౌకర్యం కలుగకూడదు" - అధికారులకు హెచ్చరిక
### పెండింగ్ అభివృద్ధి పనులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశం





**రంగా రెడ్డి జిల్లా, జులై 23(తెలంగాణ పత్రిక:**వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు కలగబోయే ఇబ్బందులను ముందుగానే నివారించాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గ ప్రతినిధి ప్రకాశ్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యుఎస్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ "వర్షాలు మొదలవుతున్న నేపథ్యంలో డ్రైనేజీ సమస్యలు, కాలనీలలో నీరు నిలిచిపోవడం, రోడ్ల దుస్థితి వంటి అంశాలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి. ప్రజలు ఇబ్బంది పడకుండా పూర్తి సమన్వయంతో పని చేయాలి" అని చెప్పారు.వివిధ డివిజన్లలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కాలనీల్లో నిలిచే వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేందుకు వార్డ్ స్థాయిలో యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో నీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలపై అధికారులు వివరాలు సమర్పించారు. పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ ప్రతి పనిలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# 200 కోట్ల ఉచిత ప్రయాణం మైలురాయి దాటిన సందర్భంగా బస్టాండ్ లో మహిళా సంబరాలు

### నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్









**తెలంగాణ పత్రిక మిర్యాలగూడ జూలై 23:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి మహిళలు 6680 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళామణులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నిత్యం ఉచిత బస్సు ద్వారా ప్రయాణం చేసే మహిళలను ,విద్యార్థినులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సూర్యాపేట వయ బొమ్మకల్ కేశవపురం, దిలావర్పూర్ గ్రామానికి ఏర్పాటు చేసిన మూడు నూతన బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే మహిళల కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగింది.ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నిత్యం వృత్తి రీత్యా బస్సు ప్రయాణం చేసే ఎంతోమంది మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు ఆసరగా నిలిచింది అని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రయాణించే విద్యార్థినులకు ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఛార్జీల భారం తగ్గింది అని అన్నారు.మిర్యాలగూడ నుంచి నూతనంగా ఏర్పాటు చేసిన మూడు బస్సులను కూడ ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలి అని అన్నారు. దిలావర్పూర్, కేశవాపురం గ్రామాలకు బస్సు ఏర్పాటు చేయడంలో మన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కృషి కీలకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలు,కాంగ్రెస్ నాయకులు బి ఎల్ అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నల్లగొండ జిల్లా నుండి జనగామ జిల్లాకు ఇసుక రవాణా

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక, నల్లగొండ జులై 23:**జనగామ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నల్గొండ జిల్లా నుండి లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇచ్చేందుకు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం తీర్మానించింది.బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఇసుకలేని జిల్లాలకు ఇసుక రీచ్ లు ఉన్న జిల్లాల నుండి ఇసుకను సరఫరా చేయాలని జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుని జనగామ జిల్లాకు లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇచ్చేందుకు కమిటీ తీర్మానించింది.అలాగే శాలిగౌరారం మండలం వంగమర్తి,చిత్తలూరు ఇసుక రీచ్ లలో కొత్తగా గుర్తించిన ప్రదేశం నుండి 27 హెక్టార్లలో ఇసుక తీసేందుకు రాష్ట్ర టిజీఎండిసికి ప్రతిపాదనలు పంపించేందుకు సమావేశం తీర్మానించింది. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్, భూగర్భ జల వనరుల శాఖ ఉప సంచాలకులు, ఆర్డబ్ల్యుఎస్, ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# దోపిడీ దొంగల ముఠా అరెస్ట్.. పోలీసుల అదుపులో 8 మంది...











**తెలంగాణ పత్రిక జులై 23 జగిత్యాల జిల్లా ప్రతినిధి** తులం పావు బంగారం, రెండు కార్లు , 2 మోటార్ సైకిల్, 8 స్మార్ట్ ఫోన్ లు స్వాదినం.. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్...

ప్రాపర్టీ రికవరీ:
1) తులం పావు బంగారం విలువ 50,000/-
2)ఫోన్ పే ద్వారా 1,00, 000/-రూపాయలు
3) 2 మోటార్ సైకిల్, రెండు కార్లు
4) 8 స్మార్ట్ ఫోన్ లు..జగిత్యాల రూరల్ కల్లేడ వద్ద అదుపులో తీసుకున్న రూరల్ పోలీసులు

# జిల్లా అధ్యక్షునిగా నియామకం.



**గుండాల, తెలంగాణ పత్రిక:** గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మండలంలోని నూనెగూడెం గ్రామానికి చెందిన మద్దెపురం రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల22, 23 తేదీల్లో జరిగిన జిల్లా మూడవ మహాసభలలో జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారని సంఘం బలోపేతానికి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేకాటరాయుళ్లు అరెస్ట్ ముగ్గురిపై కేసు నమోదు

**గంభీరావుపేట ఎస్సై రమాకాంత్**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 23:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై రమాకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ నాగంపేట గ్రామ శివారులో మూడుముక్కల పేకాట ఆడుతున్నారు అని నమ్మకమైన సమాచారం మేరకు సిబ్బందితో యుక్తంగా వెళ్లగా అక్కడ నాగంపేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సాయంత్రం 6 గంటల సమయంలో పేకాట ఆడుతున్న వారి దగ్గర నుండి పేక ముక్కలు 11,500 నగదు,మూడు బైకులు,2 సెల్ ఫోన్స్ స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు

# ఎపిపై విఫా తుపాన్ పడగ రెండు రోజుల పాటు విస్తారంగా వానలు

- ఉప్పాడ సముద్రంలో ఎగిసిపడుతున్న అలలు - కోతకు గురైన రోడ్లు .. మునిగిన మాయపట్నం
- ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలలో వానలు - అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

**విశాఖ :** మరో 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. చైనా- హాంకాంగ్ లో బీభత్సం సృష్టించిన విఫా తుఫాన్..బంగాళాఖాతంలోకి ప్రవేశించిందని పేర్కొంది. తుఫాన్ కారణంగా రాబోయే రెండు రోజుల పాటు ఏపీలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.తుపాన్ నేపథ్యంలో వచ్చే రెండు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం తీరం వెంబడి గంటకు 60 కి.మీ గరిష్ఠ వేగంతో గాలులు వీస్తాయని తెలిపారు. మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.కాకినాడ తీరంలో ఎగిసిపడుతున్న అలలువిఫా తుపాన్ ప్రభావంతో ఉప్పాడ తీరంలో భారీగా అలలు ఎగిసిపడుతున్నాయి. సముద్రం ఉప్పొంగడంతో కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మాయపట్నం గ్రామం జలమయంగా మారింది. సముద్రపు నీరు గ్రామంలోకి చొచ్చుకు రావడంతో 20 ఇళ్లు కూలిపోయాయని గ్రామస్తులు తెలిపారు. సముద్రపు నీరు దాదాపు 70 ఇళ్లలోకి చేరిందని, బయట అడుగుపెట్టే వీలులేకుండా పోయిందని వాపోయారు. తీర ప్రాంతంలో రక్షణ గోడలు, జియో ట్యూబ్ ధ్వంసం కావడం వల్లే గ్రామంలోకి సముద్రపు నీరు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. మాయపట్నం గ్రామానికి చేరుకున్న అధికారులు సముద్రపు నీటిని వెనక్కి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లాలో వానలు..ఏపీలో ఎన్టీఆర్ జిల్లా రాత్రంతా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మైలవరంలో వాగులూ, వంకలూ ప్రవాహిస్తున్నాయి. మైలవరంలోని సూరిబాబు పేట, బాలయోగి నగర్ ప్రాంతాలకు వెళ్ళే రహదారులు కొండవాగు ఉధృతి పెరగడంతో జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. ఇక గత 24 గంటల్లో గుంటూరు, మాచర్ల, నర్సీపట్నంలో 7 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైందని అధికారులు పేర్కొన్నారు.

# ఆత్మకూర్ అటవీ శాఖలో రూ.4.37 కోట్ల కుంభకోణం ఇద్దరు అరెస్ట్

**నంద్యాల ::** నంద్యాల జిల్లా ఆత్మకూర్ అటవీ శాఖలో కోట్ల రూపాయల మోసం వెలుగులోకి వచ్చింది. అటవీ శాఖ డీఎఫ్ఓ సాయిబాబా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో పోలీసులు ఈ కేసును విచారించి మంగళవారం వివరాలను మీడియాకు వెల్లడించారు.డీఎస్పీ రామాంజి నాయక్ తెలిపిన వివరాల ప్రకారం, నల్లమల్ల అటవీ పరిధిలో రహదారుల వద్ద ఉన్న చెక్‌పోస్టుల ద్వారా వసూలు ఆదాయాన్ని రిటైర్డ్ ఏవో చాంద్ బాషా పక్కదారి పట్టించాడని తెలిపారు. అతను తన కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి డబ్బులు బదిలీ చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఆత్మకూరు పట్టణ సీఐ రాము ఈ కేసు దర్యాప్తు నిర్వహించారు.2017 నుండి 2024 జూలై 31 వరకు చాంద్ బాషా లింగాల గట్టు, శిఖరం చెక్‌పోస్టుల వద్ద వసూలు చేసిన డబ్బులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (మునుపటి ఆంధ్ర బ్యాంక్)లో జమ చేయాల్సి ఉండగా.. అవి తన స్నేహితులు, బంధువుల సహకారంతో దారి మళ్లించినట్టు డీఎస్పీ తెలిపారు. మొత్తం దుర్వినియోగం అయిన మొత్తం రూ.4,37,65,501 గా గుర్తించారు. ఈ మోసంలో ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు.కమిటీ ఏర్పాటు..కేసులో ఇంకా ఎంత కాజేశారో కనుగొనడానికి అమరావతి నుంచి ప్రత్యేక కమిటీని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసింది. బ్యాంకు నివేదిక, వార్షిక ఆడిట్ రిపోర్ట్‌ల ఆధారంగా పూర్తి వివరాలు బయటకు వస్తాయని డీఎస్పీ తెలిపారు. విచారణలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్, బ్యాంక్ అధికారులు, ఆడిటర్ల నిర్లక్ష్యం ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నట్టు చెప్పారు. నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రామాంజి నాయక్ స్పష్టం చేశారు.

# ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జులై 23:** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ ఎన్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టులో జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఏపీ హైకోర్టు 49 పేజీలతో ముందస్తు బెయిల్ ఇస్తూ తీర్పు ఇవ్వడంపై ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఏపీ హైకోర్టు సంజయ్ ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలోనే మొత్తం విచారణ జరిపినట్లుగా ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ కేసుకు సంబంధించి ఒప్పంద పత్రం, ఇన్‌వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణ జులై 30వ తేదీకి వాయిదా వేసింది. అయితే అవినీతి జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా.. వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ఎన్ సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిందంటూ ఏపీ ప్రభుత్వ తరఫున ఏఎస్‌జీ ఎస్వీ రాజు.. జస్టిస్ అమానుల్లా దృష్టికి తీసుకువెళ్లారు.అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్‌గా ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో ఆయన అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ప్రభుత్వం కేసు నమోదు చేసింది. దీంతో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. ఆ క్రమంలో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిని సవాల్ చేస్తూ.. సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది.

# ద్విచక్ర వాహనాల దొంగతనంలో ముగ్గురు అరెస్టు

**10 బైకులు స్వాధీనం**



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జులై 23 :**తంగళ్లపల్లి మండలంలో ఇటీవల కాలంలో కొనసాగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలపై పోలీసు విభాగం కఠినంగా స్పందించింది.బుధవారం సిరిసిల్ల రూరల్ సీఐ కె.మొగిలి తెలిపిన వివరాల ప్రకారం తంగళ్లపల్లి ఎస్సై ఎం.ఉపేంద్ర చారి మరియు సిబ్బంది చాకచక్యంగా దర్యాప్తు చేపట్టి ముగ్గురు దొంగల గ్యాంగ్‌ను గుర్తించి వారిలో ఇద్దరిని అరెస్టు చేశారు.ఒకరు పరారీలో ఉన్నారు.అరెస్టు చేసిన దొంగలు తంగళ్లపల్లి, ముస్తాబాద్, మాచారెడ్డి, సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో గత ఏడు నెలలుగా 10 బైకులు దొంగలించినట్టు పోలీసులు గుర్తించారు. దొంగతనం చేసిన కొన్ని వాహనాలను చందుర్తి, కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతాల్లో తక్కువ ధరలకు విక్రయించినట్టు వెల్లడైంది. వాహనాలు కొనుగోలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేసి, బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఆడెపు రవికుమార్, తండ్రి శ్రీనివాస్, పద్మశాలి కులం, బీవై నగర్, సిరిసిల్ల నివాసితుడు మరో వ్యక్తి వివరాలు వెల్లడించబడలేదు. పరారీలో ఉన్న మూడో వ్యక్తిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ కేసును చురుకైన దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసిన తంగళ్లపల్లి ఎస్సై,హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, బాలనరసయ్య, కానిస్టేబుల్ నరేందర్, రామ్మోహన్, వికాస్ లను సీఐ అభినందించారు.వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లతో సహా నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని, ఏ వ్యక్తీ డాక్యుమెంట్లు లేని బైక్‌ను కొనుగోలు చేస్తే అతనిపైనా కేసు నమోదు అవుతుందని ఎస్సై ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు చదువే ఆయుధం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**లింగంపల్లి, హన్మాజీపేట విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ**



**వేములవాడ రూరల్, జూలై, 23, తెలంగాణ పత్రిక:**విద్యార్థుల ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు ఆయుధమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హన్మాజీపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? అనే వివరాలను ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ తరగతి గదిని పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. నిరుపయోగంలో ఉన్న గదులను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అందుబాటులో ఉన్న డెస్క్ ల వివరాలు ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న తీరును పరిశీలించారు, ఎక్కడా లేని విధంగా మధ్యాహ్న భోజనం తయారీ కోసం గ్యాస్ సిలిండర్ లు సమకూర్చడం జరిగిందని, విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం ప్రతీ రోజూ సిద్ధం చేయాలని సూచించారు. తరగతి గదుల్లో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి హన్మాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పలు గణితం ప్రశ్నలు బోర్డు మీద రాసి సమాధానాలు రాయించి, వారి సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతీ ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి చదువే ముఖ్యమైన ఆయుధమని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రాంగణంలోని కంప్యూటర్ ల్యాబ్, స్టోర్ రూమ్, అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించారు. కంప్యూటర్ ల్యాబ్ లో అన్ని కంప్యూటర్ లు, గ్రంథాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీ ఖచ్చితంగా గ్యాస్ సిలిండర్ మీద చేయాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల లోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల నమోదు, హాజరు వివరాలపై ఆరా తీశారు.1 వ తరగతి గది పక్కన కొంత ఎత్తులో గోడ నిర్మించి, రేకులతో పైకప్పు వేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడా కంటే ఎక్కువ ఉన్న డెస్క్ లను అవసరమైన వేరే ఇతర పాఠశాలలకు పంపించాలని అధికారులకు సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలని సూచించారు.

# పోలీసులు గంజాయి అమ్మకాలకు కొమ్ము కాస్తున్నారు :కొలికపూడి ఫైర్



**ఎన్టీఆర్ జిల్లా:** తిరువూరు ఎస్ఐ సత్యనారాయణ ఒక బ్యాచ్‌నీ పెట్టుకొని గంజాయి అమ్మే, కొనే వారి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపణలు చేశారు. తిరువూరు స్టేషన్‌లో ఎస్ఐ ప్రైవేట్ పంచాయతీలు చేస్తూ అక్రమ వసూళ్లకి పాల్పడుతున్నాడని పూర్తి ఆధారాలు తాను చూపిస్తానని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. ఎస్ఐ సత్యనారాయణ ఒక వ్యక్తినీ గంజాయి అమ్ముతున్నాడని స్టేషన్‌కి పిలిపించారని.. మరో వ్యక్తి ద్వారా డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు. ఎస్ఐకి బాధిత వ్యక్తి కుటుంబ సభ్యులు బంగారం తాకట్టు పెట్టి లక్షన్నర డబ్బులు ఎస్ఐ సత్యనారాయణకి ఇచ్చారని తెలిపారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.అసలు ఏమైందంటే..కాగా, ఇద్దరు టీడీపీ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. అయితే ఈ గొడవలో చిల్లపల్లి రామకృష్ణ అనే టీడీపీ కార్యకర్తపై దాడికి అదే పార్టీకి చెందిన కందిమల్ల సాయి సుమిత్ , పానుగంటి వెంకట్, మరో నలుగురు వ్యక్తులు దాడికి యత్నించారు. తనపై దాడి నుంచి తప్పించుకునే యత్నంలో సాయి సుమిత్‌పై సీసాతో టీడీపీ కార్యకర్త చల్లపల్లి రామకృష్ణ గాయపరిచాడు. సాయి సుమిత్ ఫిర్యాదు మేరకు రామకృష్ణపై 307 కేసు నమోదు చేశారు తిరువూరు పోలీసులు. రామకృష్ణ ఫోన్ స్విచ్చాఫ్ రావడంతో ఆయన తల్లి రాఘవమ్మ, సోదరి వరలక్ష్మిలను స్టేషన్‌కు తీసుకువచ్చారు పోలీసులు. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత కూడా రామకృష్ణ తల్లి, సోదరుడిని స్టేషన్‌లోనే ఉంచారు. ఈ విషయంలో పోలీస్‌లపై ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామకృష్ణ ఇంటిపై దాడికి వచ్చిన సాయి సుమిత్‌పై కేసు ఎందుకు నమోదు చేయలేదని పోలీస్‌లని ఎమ్మెల్యే కొలికపూడి ప్రశ్నించారు. దాడికి యత్నించిన వారిని విడిచిపెట్టి ఆత్మరక్షణ కోసం దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు పెట్టడం అమానుషమని అన్నారు. దాడి జరిగితే కేసులు నమోదు చేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ సాయిసుమిత్ వెనుక కొందరు ఉండి ఎస్ఐ కేవీజీవీ సత్యనారాయణపై ఒత్తిడి తెచ్చి అన్యాయంగా అక్రమ కేసులు బనాయించడం దారుణమని మండిపడ్డారు. తిరువూరు పోలీసులే గంజాయి అమ్మకాలకు కొమ్ము కాస్తున్నారని. ఇది సరైన విధానం కాదని ఎమ్మెల్యే కొలికపూడి చెప్పుకొచ్చారు. గంజాయి విక్రయించాలంటూ తమ కుమారుడిని ప్రోత్సహిస్తూనే అక్రమ కేసుల్లో బనాయించారని ఎమ్మెల్యే ముందు ఓ బాధితుడు తండ్రి వాపోయాడు. రామకృష్ణపై దాడి చేసిన వారిని స్టేషన్‌కి పిలిపించాలని అంతవరకు కదిలేది లేదని స్టేషన్‌లోనే కూర్చుంటానని ఎమ్మెల్యే కొలికపూడి హెచ్చరించారు. గత నెల రోజుల క్రితం ఇదే రామకృష్ణపై గంజాయి బ్యాచ్ దాడి చేస్తే ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రశ్నించారు.

# ఏఐతో ఉద్యోగాలు మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు



**అమరావతి:** మన మిత్ర ద్వారా ప్రజలకు మెరుగైన సేవలని తమ ప్రభుత్వం అందిస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. గతంలో ఎయిర్‌పోర్ట్ ఎలా ఒక ప్రాంతం రూపురేఖలు మార్చిందో చూశామని తెలిపారు. తెలంగాణ జీడీపీలో ఎయిర్‌పోర్ట్ వల్ల ఆదాయం 17శాతం నుంచి 18 శాతానికి పెరిగిందని వివరించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ - యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై మంత్రి నారా లోకేష్ ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించారు.క్వాంటం కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఎవ్వరూ క్వాంటం గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటం కంప్యూటింగ్ యూస్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు. ఏఐ మంత్రిని కలిగి ఉన్నా మొదటి దేశం యూఏఈ అని వెల్లడించారు. ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకొని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు.విజయవాడలో సమ్మిట్ ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొంతమందిలో ఆందోళన ఉందని.. అయితే పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలు తెచ్చిందని అన్నారు. అలా ఏఐ కూడా చాలా ఉద్యోగాలు తెస్తోందని.. ఏఐ మనకు వే ఆఫ్ లైఫ్.... దీనిని బేసిక్ డ్రాఫ్టింగ్‌కు వాడతానని చెప్పుకొచ్చారు. ఈ సమావేశం సారాంశాన్ని సమ్మరైజ్ చేయడానికి ఏఐని ఉపయోగిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు ఏడాదిలో 60 రోజులు జరగాలి : స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**తిరుపతి, (రాయలసీమ) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏడాది లో 60 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వాహించాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. లోక్ సభ స్పీకర్ సూచనల మేరకు వచ్చే సెప్టెంబర్ 14, 15వ తేదీలలో తిరుపతిలో నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయిలో పార్లమెంట్, అసెంబ్లీలలోని మహిళా సాధికారిత కమిటీల సభ్యుల సమావేశంలో పాల్గొనడానికి వచ్చిడానికి వచ్చిన అయ్యన్న పాత్రుడు, సమావేశం అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన దేశంలోని 31 రాష్ట్రాల అసెంబ్లీలతో పాటు, పార్లమెంట్ కు చెందిన మహిళా సాధికార కమిటీల సభ్యులు ఆ సమావేశానికి వస్తారని చెప్పారు. లోక్ సభ స్పీకర్ కోరిక మేరకు ఆ సమావేశాన్ని తిరుపతి లో నిర్వహించ తలపెట్టామన్నారు.. అసెంబ్లీ సమావేశాలు కొన్ని రోజులకు, చర్చలు కొన్ని గంటలకు పరిమితం కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఒకప్పుడు ఉదయం నుంచి తెల్లవారు ఝాము వరకు అర్థవంతంగా చర్చలతో జరిగేవని గుర్తు చేసారు.కనీసం వారం రోజులు పాటు కాకుండా సంవత్సరానికి అసెంబ్లీ సమావేశాలు 60 రోజులు పాటు జరగాలని అయ్యన్నపాత్రుడు అన్నారు. అప్పుడే రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు పరిష్కారం జరిగే అవకాశాలు పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఇటీవలి జాతీయ స్థాయి స్పీకర్ల సమావేశం లో ప్రస్తావించామని చెప్పారు.వచ్చే సెప్టెంబర్ లో తిరుపతిలో జరిగే మహిళా సాధికారత సమావేశంలో ప్రతి రాష్ట్రం నుంచి ఐదారు మంది సభ్యులు హాజరు అవుతారని తెలిపారు. వీరందరూ కూడా రెండు రోజులు వారి సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించి ఆ రిపోర్టుని పార్లమెంట్, అసెంబ్లీ ద్వారా గాని చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం అనంతరం కాన్ఫరెన్స్ కు హాజరైన వారు శ్రీకాళహస్తి దైవ దర్శనం, శ్రీసిటీ, శ్రీహరికోట వంటి ప్రదేశాలలో సందర్శించడం జరుగుతుందని తెలిపారు.ఆ

# ఈ నెల 24 న జరుగు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయండి

**- ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలి**

**- ములకలపల్లి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఇంచార్జ్**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 23 (తెలంగాణ పత్రిక )**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలెక్షన్ ప్రచారంలో వికలాంగులకు మరియు ఇతర పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచాలి లేకుంటే ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలని, ఎం ఎస్ పి. రాష్ట్ర నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్, ములకలపల్లి రవి మాదిగ డిమాండ్ చేశారు. ఈ నెల 24 న కొత్తగూడెం క్లబ్ లో జరుగు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం జిల్లాలోని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని ఏదైతే రేవంత్ రెడ్డి ఎలక్షన్ ప్రచారంలో వికలాంగులు చేయూత పెన్షన్ దారులకు ఈ నెల పెన్షన్ తీసుకుంటే వికలాంగులకు 4016 లు చేయూత పెన్షన్ దారులకు 2016 లు వస్తున్నాయి కానీ నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మాకు అధికారం ఇస్తే వచ్చే నెల నుంచి వికలాంగులకు 4016 లు ఉన్న పెన్షన్ 6000 చేయూత పెన్షన్ దారులకు 4000 ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక పెన్షన్ దారులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి కూటమి ప్రభుత్వం వికలాంగులకు 6000 భరోసా పెన్షన్ దారులకు 4000 ఇస్తుందని మరియు మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు కండరాల క్షీణత ఉన్న వికలాంగులకు 15000 రూపాయలు ఇస్తుందని తెలిపారు. లోటు బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ లో పెన్షన్ పెంచి ఇస్తుంటే మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో పెన్షన్ పెంచకుండా ఎమ్మెల్యేల జీతాలు మాత్రమే పెంచుకుంటూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులను మోసం చేస్తోందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో పెన్షన్ పెంచడం కోసం జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని మరియు ఈనెల 24 న జరుగు సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యమ నమస్సులతో .

# రాయికోడ్ మండల నూతన ఎస్సై గా మోముల చైతన్య కిరణ్





**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై23** జిల్లాలో పలువురు ఎస్సై లను బదిలీ చేస్తూమంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది,ఈ సందర్భంగాసంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా మోముల చైతన్య కిరణ్ నియమితులయ్యారు,ఇక్కడ ఎస్సై గా పనిచేసిన ఎస్.నారాయణ ఝరాసంగం మండలానికి బదిలీపై వెళ్లడంతో పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో ఉన్న మోముల చైతన్య కిరణ్ ఎస్సైగా రాయికోడ్ మండలానికి రావడం ఆయన వెంట సంగారెడ్డి తుకారాం సిబ్బంది ఉన్నారు

# ప్రభుత్వ కళాశాల ఆవరణంలో 25 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



**- రెసిడెన్షియల్ పాఠశాల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 23:** నాగార్జునసాగర్ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.బుధవారం ఆమె నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి తో కలిసి నాగార్జున సాగర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ,కళాశాల వద్ద 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎం జె పి బిసి రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలను సందర్శించిన సందర్భంగా పాఠశాల, కళాశాల లోని సమస్యలను కళాశాల యాజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలగా అప్ గ్రేడ్ చేయడం, ఆ తదుపరి డిగ్రీ కాలేజ్ కావటం, తిరిగి బీఈడీ కళాశాల మంజూరు కావడం వల్ల ప్రస్తుతం ఉన్న తరగతి గదులు సరిపోవటం లేదని, అంతే కాక బీఈడీ కళాశాలకు ప్రత్యేకించి నూతన భవనాలను మంజూరు చేయాలని, డిగ్రీ కళాశాలకు ఆదనపు తరగతి గదులు కావాలని, ప్రస్తుతమున్న తరగతి గదులకు మరమ్మతులు ,టాయిలెట్స్ కావాలని జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పాఠశాల, కళాశాలలోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ఇందుకు పూర్తి వివరాలతో నివేదిక పంపాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల/ కళాశాలలోని విద్యార్థుల సంఖ్య, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దఊర స్పెషల్ ఆఫీసర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ ,ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ ,బి రెసిడెన్సియల్ పాఠశాలల ఆర్సిఓ స్వప్న, ప్రిన్సిపల్ రవికుమార్, తదితరులు ఉన్నారు.

# 11 వ వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 23** జగిత్యాల పట్టణ 11 వ వార్డులో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు ఆడువాల లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ బాలే లత శంకర్,పడిగెల చంద్రయ్య,నక్క గంగాధర్, పరంకుశమ్ క్రాంతి,రూట్ల రాజేష్,సుజయ్,బొల్లరపు మహేష్,గజ్జెల శంకర్,మాజీ కౌన్సిలర్లు, వార్డు నాయకులు, అధికారులు,మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ 23** చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామానికి చెందిన అగ్గన్నగారి శ్రీనివాస్ రెడ్డి ఈనెల 16వ తారీఖున పశువులకు మేత కోసం వెళ్లగా పాముకాటుకు గురి అయ్యి మరణించడం జరిగినది.కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మృతుడి కుటుంబీకులను పరామర్శించి,మనోధైర్యం కల్పించారు.అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన పల్లె రాంరెడ్డి మాతృమూర్తి నారాయణమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ,మాజీ జెడ్పిటిసి కేశిరెడ్డి వెంకట్రావమ్మా,పెద్దామారూర్ మాజీ సర్పంచ్ గోవింద్ శ్రీధర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు కేశిరెడ్డి చిన్నారెడ్డి,నంది రాజేశ్వర్ రెడ్డి,ఉలుపాల మహేశ్వర్ రెడ్డి,దేగశేఖర్ యాదవ్, అగ్గన్నగారి వెంకట్రామారెడ్డి,మాజీ సర్పంచ్ వెంకట్రామారెడ్డి,తగరం కురుమయ్య,ఆనంద్ యాదవ్, తలారి వెంకటేష్,ఖాజాబాషా, రాజురెడ్డి, బాబుయాదవ్, శాలయ్య,విజయ్, ఎల్లారెడ్డి,రామకృష్ణ,గోపాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ



**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**తెలంగాణ పత్రిక, నల్లగొండ జూలై 23:** హాలియాలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి) ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిలు అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు హాలియ ఏ టి సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఏ టి సి లో వివిధ మెషినరీ ఏర్పాటు చేసినందున ప్రారంభానికి.చర్యలు తీసుకోవాలని ఏటీసీ ప్రిన్సిపల్ మల్లికార్జునను ఆదేశించారు. స్వార్థమైనంత త్వరగా ఏటీసీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి అన్ని ఏ టి సి ల ప్రారంభం సందర్భంగా హాలియ ఏ టి సి ని ప్రారంభించేలా చూస్తానని ఎం ఎల్ ఏ తెలిపారు. ఏ టి సి లో ఉన్న సౌకర్యాలు , విద్యార్థుల సంఖ్య, బ్యాచులు ,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, రోబోటిక్ ఎక్సలెన్సీ ,యంత్ర సామాగ్రిని జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ప్రస్తుత ఐటిఐ లో జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యేలు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో సాంకేతిక సమస్య కారణంగా కొంతమంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు కాలేదని, తిరిగి వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, అనంతరం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నియోజకవర్గానికి కేటాయి ంచిన ఇండ్లను మండలాల వారిగా ఆయా గ్రామాల్లో మంజూరైన వివరాల ఆధారంగా ఇండ్లు తక్కువ మంజూరు అయిన గ్రామాలకు సంబంధించి మరోసారి వెరిఫికేషన్ చేయించి కేటాయించిన ఇండ్లన్నీ గ్రౌండ్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,ఇంచార్జ్ తహసీల్దార్ రఘు, ప్రిన్సిపల్ మల్లికార్జున్ రావు తదితరులు ఉన్నారు.

# పెబ్బేరు ఆర్టీసీ బస్టాండ్'లో మహిళా సంబరాలు





**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 23:** పెబ్బేరు రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని, సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోలు, 341 బస్ స్టేషన్?లలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు మేరకు. సీఎం రేవంత్?రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో మహా లక్ష్మి పథకం ద్వారా 9 డిసెంబర్ 2023 న ప్రారంభించిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలవుతుందని బుధవారం పెబ్బేరు ఆర్టీసీ బస్ డిపోలో మహిళా సంబరాల కార్యక్రమం ఏర్పాటులో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ పద్మమ్మ, మాజీ కౌన్సిలర్ అక్కమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు ఇందిరా, మహిళా సంఘం పట్టణ అధ్యక్షులు శ్యామలమ్మ, చిట్టెమ్మ, చంద్రకళ, జమ్మలమ్మ, గౌతమి, జానమ్మ, ఉత్తరమ్మ, బస్సు డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం.

**- విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ-**

**- ఏఐవైఎఫ్, పివైఎల్ ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు -**




**కోదాడ : జూలై 23**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయిందని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని ఏఐవైఎఫ్, పివైఎల్ ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు నాయకులు ఆరోపించారు. విద్యా సంస్థల బంద్ సందర్భంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని విద్యార్థుల తరగతులను బహిష్కరించి, నినాదాలు చేస్తూ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని వారు ఆరోపించారు. ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్, ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను విడుదల చేయాలని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచి వాటిని నిర్దిష్టంగా అమలు చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు దండుకుంటూ విద్యారంగాన్ని వ్యాపార రంగంగా మార్చిన కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని సూచించారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను సమీకరించి పాలకవర్గాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్, పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి, పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు విష్ణు, వికాస్, మాదాసు చరణ్, సిహెచ్ అజయ్, బి చందు కుమార్, ఉమేష్, వికాస్, సంధ్య, స్వరూప, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ జంగమ మహేశ్వరుల వివాహ వేదికను సద్వినియోగం చేసుకోవాలి

- వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు రామ్ శెట్టి



( తెలంగాణ పత్రిక రేగోడు జులై 23 ). వీరశైవ లింగాయత్ జంగమహేశ్వరుల వివాహ వేదికను వీరశైవ లింగాయతులు సద్వినియోగం చేసుకోవాలని వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు రామ్ శెట్టి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జహీరాబాద్ లోని షట్కర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వివాహ పరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుందన్నారు, ఇలాంటి వేదికలు సమాజాన్ని ఐక్యంగా ఉంచడంతో పాటు వరుడు- వధువు ఎంపికకు సహాయపడుతుందన్నారు, కావున వీరశైవ లింగాయత్ లింగ బలిజ జంగమహేశ్వరులు అధిక సంఖ్య లో హాజరై ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాకులు ప్రసారం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

- అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి
- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




**కొత్తగూడెం ఆర్ సి జూలై 23 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు, వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు,వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని తెలిపిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ప్రజలకు సూచనలు ఇస్తున్నారు.

# బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి.







**సంగారెడ్డి జూలై 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం** సంగారెడ్డి లోని గిరిజన బాలికల వసతి గృహాన్ని టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో ఉన్నటువంటి రికార్డులను తనిఖీ చేసి హాజరు పట్టికలను రోజువారి బిల్లులను వార్డెన్ చేస్తున్నటువంటి డైలీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇలాంటి అన్నం పెడుతున్నారు అని వంటశాలను కూడా తనిఖీ చేసి చూశారు ఆమెతోపాటు తిరుమలరెడ్డి మాట్లాడుతూ బాలికాలను సొంత బిడ్డలుగా చూసుకోవాలని తెలిపారు. వంట పాత్రలు వంటగదిలో ఉన్నటువంటి సామాన్లు అన్నిటిని పరిశీలించారు నాణ్యమైన భోజనం చేసి విద్యార్థులకు వడ్డించేలా చూడాలని ఆమె తెలిపారు. రోజువారి కూరగాయలు తీసుకొచ్చి ఉండాలని స్టాకు తెచ్చి పెట్టుకొని కరాబైన కూరగాయలతో విద్యార్థులకు వండి పెట్టడం మంచిది కాదని సూచించారు. వర్షాకాలం కాబట్టి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది కాబట్టి వేడివేడిగా వండి పెట్టి భోజన సమయానికి పిలవాలని ఆమె సూచించారు. హాస్టల్లో ఏ ఇబ్బంది ఉన్నా తమకు తెలియజేయాలని అలాంటప్పుడు ఏ లోటుపాట్లు లేకుండా చూసుకుంటామని ఆమె హామీ ఇవ్వడం జరిగినది.

# తాలిపేరు ప్రాజెక్టు లోకి గుట్టల మధ్యనుండి భారీగా వరదనీరు



**చర్ల జులై 23(తెలంగాణ పత్రిక)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో ఉన్న తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు ఛత్తీస్గఢ్ గుట్టల మధ్యనుండి భారీగా వరద నీరు వస్తుంది. అధికంగా వరదనీరు చేరడంతో ప్రాజెక్టుకు ఉన్న 15 గేట్లు ఎత్తి 28 వేల క్యూసెక్కుల వరద నీటిని గోదావరిలోకి విడుదల చేసారు.ఛత్తీస్గఢ్ రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం కురుస్తున్న వాణలకు అధికంగా వరద ఉధ్రితి పెరుగుతుంది. తాలిపేరు ప్రాజెక్టు నుంచి వరద నీటిని క్రింది ప్రాంతంలో ఉన్న తేగడ సప్టామీదుగా గోదావరి లోకి చేరుతుంది.

# సిఐ బత్తుల సత్యనారాయణ సస్పెన్షన్ ఎత్తివేసిన అధికారులు.

- పోలీసుల సమగ్ర విచారణలో నిజాయితీని నిరూపించుకున్న సిఐ సత్యనారాయణ,
- తిరిగి ఇల్లందు సీఐ నుండి టేకులపల్లి సిఐ గా బదిలీ చేసిన అధికారులు..



**కొత్తగూడెం ఆర్ సి జూలై 23 (తెలంగాణ పత్రిక )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
ఆడపిల్లకి న్యాయం చేయాలని తపనబడ్డ సిఐ బత్తుల సత్యనారాయణ,పై తప్పుడు ఆరోపణలు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించి సిఐ బత్తుల సత్యనారాయణ,ను సస్పెన్షన్ వేసిన సంగతి అందరికి తెలిసిందే..తిరిగి ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి సిఐ గా బత్తుల సత్యనారాయణ బాధ్యతలు అప్పగించడంతో హర్ష వ్యక్తం చేసిన ప్రజలు,ఆడపిల్లకి న్యాయం చేయాలని ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ చేసిన, పోరాటంలో, కొంతమంది అధికారులను తప్పుదోవ పట్టించి సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేసే విధంగా ఒత్తిడి తెచ్చారన్నారు... సిఐ చేయని తప్పు కూడా బలి కావడంతో పట్ల ఇల్లెందు నియోజకవర్గంలో, అలజడి ఏర్పడింది.. వాస్తవాలు అధికారులకు తెలవాలని నేను చేసిన పోరాటంలో పోలీస్ శాఖ స్పందించి, సిఐ బత్తుల సత్యనారాయణ యాదవ్, పై సమగ్ర విచారణ చేపట్టారు ఈ విచారణలో సిఐ సత్యనారాయణ, ఎలాంటి తప్పు చేయలేదని నివేదిక రావడంతో, వెంటనే, టేకులపల్లి సిఐ గా బాధ్యతలను అప్పగించారు...సిఐ సత్యనారాయణ,పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ తెలంగాణ మొత్తం గర్విస్తుందన్నారు.. భారత యాదవ సమితి తరపున ప్రభుత్వానికి దాసరి నాని యాదవ్,కృతజ్ఞతలు తెలిపారు..

# జిల్లా కలెక్టర్ వి జితీస్ పటేల్ ని మర్యాదగా పూర్వకంగా కలిసిన.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 23 (తెలంగాణ పత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్ లో. జిల్లా కలెక్టర్ జితేస్ వి పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి. జిల్లాలో గంధాలయ లయాలను అనుసంధానం చేసే విధంగా. చర్యలు తీసుకోవాలని. ఎక్కడైతే జిల్లాలో గ్రంథాలయాలు. సొంత భవనం లేక. ఉన్నాయో వాటిని పరిశీలించి. గ్రంథాలను పక్క భవనాలు నిర్మించాలని. కలెక్టర్ గారితో చర్చించడం జరిగింది. జిల్లా గ్రంథాలయాలను నా వంతు సాయి శక్తుల. పనిచేసి అభివృద్ధి చేస్తానని. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఫస్ట్ డే వీరబాబు అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 23:** పెబ్బేరు మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ ఏడాదికి వచ్చే ఏడాదికి విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగాలే కానీ తగ్గకూడదని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ ద్వారా కంప్యూటర్ ఆధారిత విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన తరగతి గదిని సందర్శించారు. విద్యార్థులు ఏఐ ద్వారా చదువు నేర్చుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చి తరగతులు నిర్వహించాలన్నారు. ఇంటర్నెట్, కంప్యూటర్లు సరిపడినాన్ని ఏర్పాటు చేసి ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ పలు ప్రశ్నలు సంధించి వారిలో గణిత సామర్థ్యాలను తెలుసుకున్నారు. గణితశాస్త్రంలో మెలుకువలు నేర్చుకొని పట్టు సాధించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పలు గణిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహూకరించారు. పాఠశాల ప్రాంగణంలో మన ఊరు మనబడి కింద నిర్మాణంకి నోచుకుని సిద్ధంగా ఉన్న డైనింగ్ హాల్'ను వెంటనే ఓపెన్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఎంఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. తహసిల్దార్ మురళి, ఎంఈఓ జయరాములు, మహానంది, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బి జె పి పాలనతోనే ధర్మం నిలబడుతుంది

- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్



**మల్లాపూర్ జులై 23 (తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మల్లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి రాబోతున్న ఎలక్షన్లా దృష్ట్యా ముందస్తు ప్రణాళికలో భాగంగా మండల కార్యలయం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు ముందుండి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ జిల్లా బిజెపి అధ్యక్షులు యాదగిరి బాబు మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వడ్డెపెల్లి శ్రీనివాసన్ మండల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# టేక్మాల్ మండలంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణ



**టేక్మాల్ జులై 23 (తెలంగాణ పత్రిక):-** అందోలు నియోజకవర్గం టేక్మాల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయంగా, మంత్రి దామోదర రాజనర్సింహ, సహకారంతో 40 మందికి 13,49,500/- రూపాయల చెక్కులను మంజూరు చేశారు. టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సత్యనారాయణ, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్, మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్, టేక్మాల్ టౌన్ ప్రెసిడెంట్ భక్తుల కిషోర్, విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, ఆశిలి సాగర్, రాజు గౌడ్, తలారి అవినాష్, శ్రీధర్ చారి, పులి సత్యం, అనిల్, మంగలి సంగమేశ్వర్, పులి రవి, పట్లోళ్ల బాపురెడ్డి, మణయ్య, సామెల్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులకు చెక్కులను అందించారు

# తెలంగాణాలో ఎరువుల కొరత ఉన్నట్లు అసత్య ప్రచారం నమ్మొద్దు

- చర్ల మండల రైతులకు యూరియా కావాల్సినంత ఉంది






1. Big Daily Newspapers: (35 Newspapers)

| Sl No | Name of the News Papers & Language |
| --- | --- |
| I | Telugu (20 Big daily Newspapers) |
| 1. | Eenadu |
| 2. | Sakshi |
| 3. | Namaste Telangana |
| 4. | Andhra Jyothi |
| 5. | Vaartha |
| 6. | Neti Dina Patrika Surya |
| 7. | Andhra Prabha |
| 8. | Prabhata Velugu |
| 9. | Nava Telangana |
| 10 | Mana Telangna |
| 11 | Metro Evening |
| 12 | Prajapaksham |
| 13 | Vishalandhra |
| 14 | Janam Sakshi |
| 15 | Prajatantra |
| 16 | Disha |
| 17 | Vijaya Kranthi |
| 18 | Vision Andhra |
| 19 | Prajadarbar |
| 20 | Prajajyothi |
| II | English (7 Big daily Newspapers) |
| 21 | Deccan Chronicle |
| 22 | Times of India |
| 23 | The Hindu |
| 24 | Hans India |
| 25 | The New Indian Express |
| 26 | Telangana Today |
| 27 | The Pioneer |
| III | Hindi (2 Big daily Newspapers) |
| 28 | Hindi Milap |
| 29 | Swatantra Vaartha |
| IV | Urdu (6 Big daily Newspapers) |
| 30 | Siasat |
| 31 | Munsif |
| 32 | Rahnuma-e-Deccan |
| 33 | Etemaad |
| 34 | Roznama Rashtriya Sahara |
| 35 | Aadab Telangana |

Medium Daily Newspapers: (15 Newspapers)

| Sl No | Name of the News Papers & Language |
| --- | --- |
| I | Telugu (8 Medium daily Newspapers) |
| 1. | Neti Manadesam |
| 2. | Akshitha, Telugu |
| 3. | Aadab Hyderabad |
| 4. | Neegha Nethram, Telugu |
| 5. | Akshara Kalam |
| 6. | Telugu Prabha |
| 7. | Media Today |
| 8. | Ninadam |

**చర్ల జులై 23(తెలంగాణ పత్రిక)**
తెలంగాణాలో ఎరువుల కొరత ఉన్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, కావాల్సినంత స్టాక్ ఉందని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. స్టాక్ వివరాలను షాపుల వద్ద డిస్ప్లే చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారని అన్నారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని, ఎరువులకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. అటు కలెక్టర్లు కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అజాగ్రత్తగా ఉంటే ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారని అన్నారు. రైతులు ఎవరు కూడా ప్రతిపక్షాలు చేసే ఎరువుల కొరత ఉందంటే నమ్మొద్దని సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో ఉన్న తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు ఛత్తీస్గఢ్ గుట్టల మధ్యనుండి భారీగా వరద నీరు వస్తుంది. అధికంగా వరదనీరు చేరడంతో ప్రాజెక్టుకు ఉన్న 15 గేట్లు ఎత్తి 28 వేల క్యూసెక్కుల వరద నీటిని గోదావరిలోకి విడుదల చేసారు.ఛత్తీస్గఢ్ రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం కురుస్తున్న వాణలకు అధికంగా వరద ఉధ్రితి పెరుగుతుంది. తాలిపేరు ప్రాజెక్టు నుంచి వరద నీటిని క్రింది ప్రాంతంలో ఉన్న తేగడ సప్టామీదుగా గోదావరి లోకి చేరుతుంది.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరమని, మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఈ సందర్భంగా గాజుల రామారం డివిజన్ ఆక్సిజన్ పార్క్ వద్ద రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించినపుడే సమృద్ధిగా వర్షాలు, వాతావరణ సమతుల్యత ఉంటుందని, ప్రతీ ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షించినట్లయితే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బీట్ ఆఫీసర్ ఎండి. అర్షద్, దూలపల్లి రేంజ్ సిబ్బంది, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు విజయ్ రాంరెడ్డి, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రుద్ర అశోక్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, రాములు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సాజిద్, హమీద్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, సాధు యాదవ్, సంధ్యా రెడ్డి, మామీ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో చైన్ స్నాచింగ్ దొంగలు ఎక్కువయ్యారు



**సంగారెడ్డి జూలై 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..**సంగారెడ్డి పట్టణంలో ఓ మహిళ మెడలో నుంచి బంగారు ఆభరణాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. అందోల్ మండలం ఠాకూర్ గ్రామానికి చెందిన ఇందూరు లక్ష్మి అనే అమ్మాయి సంగారెడ్డిపట్టణంలోని అయ్యప్ప కాలనీలో నివాసం ఉంటున్నారు. మంగళవారం ఆమె మనమరాలిని స్కూల్ నుంచి తీసుకొస్తుండగా ఇద్దరు వ్యక్తులు వెనుక నుంచి బైక్ పై వచ్చి మెడలో ఉన్న చైన్ ను లాక్కొని వెళ్లారు. సంగారెడ్డి పట్టణంలో కిరాయికి ఉంటున్నటువంటి వాళ్లను మెడలో చైన్లను దొంగతనం చేయడం ఎక్కువైపోయారని కాలనీవాసులు చెబుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ దృశ్యాలు అదే కాలంలో ఉన్న ఓ ఇంటి సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. వీటి ఆధారంగా పోలీసులు దొంగలను పట్టుకునే ప్రయత్నంలో ఉన్నారని కాలనీవాసులు తెలిపారు.

# గరిడేపల్లి మండలంలో యువకుడికి 18 నెలల జైలుశిక్ష



**(తెలంగాణ పత్రిక ) జులై 23 గరిడేపల్లి::** లైంగిక వాంఛ తీర్చా లని బాలికను వేధించిన యువకుడికి 18 నెలల జైలుశిక్ష విధిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. లక్ష్మీశారద మంగళవారం తీర్పు వెలువరించారు. వివరాలు.. గరిడేపల్లి మండల సర్వారం గ్రామానికి బాలికను అదే గ్రామానికి చెందిన కొమ్ము నాగరాజు అలియాస్ దానియేలు 2020 అక్టోబర్ 2వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి లైంగిక వాంఛ తీర్చాలని వేధించాడు. దీంతో బాలిక ఒక్కసారిగా కేకలు వేయడంతో దానియేలు అక్కడ నుంచి పరారయ్యాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లితండ్రులకు బాలిక జరిగిన విషయం చెప్పడంతో.. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఎస్ఐ వెంకన్న కేసు నమోదు చేసి నిం దితుడిని రిమాండ్కు తరలించారు. పలువురు సాక్షులను విచారించిన ప్రధాన న్యాయమూర్తి.. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి లింగయ్య వాదనలతో ఏకీభవిస్తూ నిందితుడికి 18 నెలల జైలుశిక్షతో పాటు రూ.5,500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. పీపీకి లైజన్ ఆఫీసర్ గంపల శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ సైదులు సహకరించారు.ద

# ఎచ్ఎల్ కాలనీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ ఎచ్ఎల్ కాలనీలో కీ"శే దుందుముల్ల రాధమ్మ, కీ"శే లక్ష్మి నారాయణ రెడ్డి, దుందుముల్ల వెంకట రంగా రెడ్డి ల జ్ఞాపకర్ధంగా దుందుముల్ల ఇంద్రసేనారెడ్డి నిర్మించిన నూతన బస్ స్టాప్ ను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఎచ్ఎల్ కాలనీవాసులకు, వృద్ధులకు, విద్యార్థులకు అందరికి అందుబాటులో నూతన బస్ స్టాప్ నిర్మించిన ఇంద్రసేనా రెడ్డి ని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తారమ్మ ఆలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ఆర్.బాలరాజు, పి. మహేందర్ రెడ్డి, ఇంద్రసేనా గుప్తా, డి.లక్ష్మీనారాయణ రెడ్డి, డి. ఎల్లారెడ్డి, డి. సంజీవ రెడ్డి,ఎం. సంజీవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీరాములు, యాదగిరి, వేణుగోపాల్ రెడ్డి,వర్మ, యం సాగర్, గౌరిశెట్టి శివ, హఫీజ్ అలీ, ఆరిఫ్, నబి, డాన్ శీను, రమేష్, యశ్వంత్ రెడ్డి తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు



**మణుగూరు జులై 23, తెలంగాణ పత్రిక.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఫైర్ బ్రాండ్ మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ముఖ్యఅనుచరులు గురజాల గోపి అధ్యక్షతన రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు పార్టీ కార్యకర్తలు హాజరైనారు. ఈ సందర్భంగా గు రి జా ల గోపి స్వీట్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గొప్ప వ్యక్తిత్వం, రాజకీయ నైపుణ్యం కలిగిన మీనాక్షి నటరాజన్ అని అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు నటరాజన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు , మహిళా నాయకులు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కె జి బి వి లో స్పాట్ అడ్మిషన్లు




**ధర్మసాగర్ జులై 23 (తెలంగాణ పత్రిక):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సి ఇ సి గ్రూపులో 15 సీట్లకు స్పాట్ అడ్మిషన్లు కల్పించనున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. స్పాట్ అడ్మిషన్ల కొరకు 9866386308 సెల్ నెంబర్ సంప్రదించాలని అన్నారు.

# కల్తీ నూనెలకు కేరాఫ్ కామారెడ్డి జిల్లా





**యదేచ్ఛగా కొనసాగుతున్న కల్తీ వ్యాపారం**
**అనారోగ్యం బారిన ప్రజలు**
**సంబంధిత అధికారుల తనిఖీలు శూన్యం**
**కోట్లకు పడగలెత్తుతున్న కల్తీ వ్యాపారులు**

**కామారెడ్డి, జులై 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)** కల్తీ అంటే చాలు కామారెడ్డి జిల్లా గుర్తుకు వచ్చే విధంగా తయారైంది కల్తీ వ్యాపారం త్రాగు నీరు,పాలు,కల్లు,మద్యం మాఫియా(బీరు,విస్కీ) ఇలా చెప్తూ పోతే చాలా ఉన్నాయి.ముఖ్యంగా ప్రతి ఇంట్లో ప్రతి రోజు తినడానికి వంట చేసే నూనె కల్తీ నూనె వాడుతున్నారు.ఒక ఇంట్లో పుట్టిన పాప దగ్గర నుంచి వృద్ధుల వరకు ఏదో ఒక ఆహారం చేసుకొని తింటారు దానికి కావాల్సింది నూనె నూనె లేనిది వంట(కూర) తయారుకాదు.కల్తీ అని తెలియక వంటనూనెతో చేసిన ఆహారం తిన్నవారు చాలామంది ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురయి ఆసుపత్రుల పాలయినారు.కామారెడ్డి జిల్లా లో వంటనూనెల కల్తీ వ్యాపారం జోరుగా కొనసాగుతుంది.పలు కంపెనీల బ్రాండ్లను వినియోగిస్తూ కల్తీలకు పాల్పడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చే వివిధ మండల,గ్రామాల ప్రజలకు తక్కువ ధరలకు ఆశ చూపించి నాణ్యత లేని వంటనూనెలను విక్రయిస్తున్నారు.కామారెడ్డి నుంచి వివిధ రాష్ట్రాలకు,తెలంగాణలోని కొన్ని జిల్లాలకు రోజుకు వేల లీటర్ల ఆయిల్ సరఫరా అయితుంది.నాసిరకం వంటనూనె ప్యాకింగ్లకు కంపెనీ లేబుల్ తో నాణ్యమైన వంటనూనె గా నమ్మిస్తూ విక్రయాలు కొనసాగిస్తున్నారు.కామారెడ్డిలో ఎక్కడ చూసినా కల్తీ రాజ్యమేలుతుంది.వంటనూనెల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా సాగుతుందని ఇకనైనా ప్రజలకు హాని కలిగించే కల్తీ దందా బంద్ చేసి,నాణ్యమైన ప్రముఖ బ్రాండ్ స్వచ్ఛమైన నూనెలు విక్రయించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.ఈ కల్తీ నూనెల విషయం కోసం ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫోన్ చేయగా అందుబాటులో లేరు.

# శాంతి సేన రైతు సంఘం వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం.






**నర్సంపేట జులై 23 తెలంగాణ పత్రిక**
నర్సంపేట పట్టణంలోని శాంతి సేన రైతు సహకార సంఘం వారు. ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పీసీసీ సభ్యులు పెండం రామానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అజర హాస్పిటల్ యాజమాన్యం,కే, రాజేశ్వరరావు, డా: ప్రశాంత్ లింగాల, డా: వివేక్ నరసింహ, డా : నీరజా పొన్నాల డా : మౌనిక చిలువేరు,వారి సౌజన్యంతో .. వైద్య పరీక్షలు బీపీ, షుగర్, ఈసీజి మొదలగు వైద్య సేవలు పట్టణంలోని దాదాపు 300 మంది పైగా అందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మోహన్ రావు, శాంతి సేన రైతు సహకార సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, అధ్యక్షులు చిలువేరు కుమార్ స్వామి, చిలువేరు వెంకటేశ్వర్లు, తవుటి వెంకటనారాయణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నామాల సత్యనారాయణ, గందె శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ... ఉచిత హెల్త్ క్యాంపుకు సహకరించిన అజర హాస్పిటల్, యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రజలకి తెలియకుండా ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని.ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని మానవత దృక్పథంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ వైద్య సేవలో అత్యధికంగా గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవడం జరిగింది, వైద్య పరీక్షలకు వచ్చిన వారికి ఉచితగా మందుల పంపిణీ చెయ్యడం జరిగిందన్నారు. సంబం ధిత డాక్టర్లకి ప్రత్యేక కృతజ్ఞతలు శాంతి సేన రైతు సహకార సంఘం వారు అందిస్తున్నామని అన్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి.. అజర హాస్పిటల్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ విక్రమ్, రాజశేఖర్, రాజ్ కుమార్, వెన్నెల, హాస్పిటల్ సిబ్బంది శ్రీలత, జ్యోతి, జానవి, మనిషా, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత కోసం మహాలక్ష్మి పథకం

**- శ్రీనివాస్ నాయుడు**
**- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్**



**యాదాద్రి జిల్లా , జులై 23 (తెలంగాణ పత్రిక)** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళా సాధికారత సాధించుటకు సాయపడుతుందని యాదగిరిగుట్ట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ నాయుడు అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట డిపో లో జరిగిన "మహాలక్ష్మి పథకం" సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9, 2023 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల్లో ఒకటైన " మహాలక్ష్మి ( మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం) పథకం" ఈనాటికి రెండు వందల కోట్ల మహిళా ప్రయాణికులకు ఉపయోగపడిందని ఆయన అన్నారు.ఈ సంక్షేమ పథకాన్ని మహిళలు వినియోగించుకొని, సుమారు 6680 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని, యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ సి.ఎచ్ మురళీ కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, గ్యారేజ్ ఇంచార్జీ హనుమా నాయక్, ఆర్టీసీ సిబ్బంది ముత్యాలు, మనోజ్ కుమార్, ఆర్టీసీ ఉద్యోగులు, మరియు యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 23**
ఏఐసీసీ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీనాక్షి నటరాజన్ చిత్రం తో కూడిన కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి,జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి తెలంగాణ ఇంచార్జి గా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతమే ధ్యేయంగా పని చేస్తున్నారు.రాహుల్ గాంధీను ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు.పదేళ్ల బీ ఆర్ ఎస్ అరాచకాలను ను ఎదురించి నిల్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామని కార్యకర్తల్లో భరోసా నింపారు.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నారు.మహిళలకు ఉచిత రవాణా,500 లకే గ్యాస్ సిలిండర్, ప్రతి క్వింటాల్ పై రూ.500 బోనస్, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం.గృహ అవసరాలకు 200 యూనిట్లు ఉచితంగా అందిస్తున్న రాష్ట్రం ఒక్కటే అని స్పష్టం చేశారు.జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ కల్పించాలనే రాహుల్ గాంధీ ఆలోచనతో కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ అమలుకు కృషి చేస్తున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయడం తో పాటు విద్య,ఉద్యోగాలలో అమలు చేస్తాం.2017 నాటికి కాంగ్రెస్ లో ఉన్న వారికి మాత్రమే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని చెప్పి,కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసం నింపారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు వేదికలో ఆయిల్ సాగు పై అవగాహన సదస్సు



**మల్లాపూర్ జూలై 23 (తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ వారి సహకారంతో క్లస్టర్ లోని రైతు వేదికలో ఆయిల్ సాగు పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్యాం ప్రసాద్ పాల్గొని ఆయిల్ పామ్ సాగు చేయదలచిన రైతులకు సబ్సిడీ పథకాల మీద అవగాహన కలిగించారు ఆయిల్ పంప్ సాగు చేసుకునేవా దాల్చిన వారికి ఆయిల్ పామ్ యొక్క ఆవశ్యకత సూచనలు సలహాలు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వ సాగుకు అందజేసే సబ్సిడీ వివరాలను, డ్రిప్పు పరికరాల సబ్సిడీ మరియు కొత్తగా పండ్లతోటలు పెట్టుకున్న వారికి సమగ్ర ఉద్యాన మిషన్ పథకం కింద సబ్సిడీ అందజేయడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు సదాకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు పంట యాజమాన్య పద్ధతులను క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల ఉద్యాన అధికారి కే శ్రీనివాస్, వ్యవసాయ అధికారి లావణ్య ఏవో, క్లస్టర్ ఏ ఈ ఓ వినీత, ఆయిల్ ఆయిల్ పామ్ మేనేజర్ భరత్ పాల్గొన్నారు.ఉద్యాన అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ పామ్సాగు లాభదాయకమని సాగు చేపట్టడానికి రైతులు ముందుకు రావాలని అందుబాటు లో ఉన్న సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలని రైతులను కోరారు. సమగ్ర ఉద్యాన మిషన్ పథకం కింద పండ్లతోటలు పూలతోటలు సాగు చేసే రైతులు సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# మహాలక్ష్మి పథకం సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 23** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జగిత్యాల డిపో వారి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం లో భాగంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు, 6680 కోట్ల ప్రయాణ ఛార్జీలు అదా చేసుకున్న సందర్భంగా కొత్త బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.మహాలక్ష్మి పథకంలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి,ఉత్తమ ప్రయాణికులను సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో డిఎం కల్పన హైర్ బస్ అసోసియేషన్ సభ్యులు, ఆర్టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన దమ్మన్నపేట హైస్కూల్ విద్యార్థులు

**- అభినందించి ఆర్థిక సాయం అందజేసిన పర్శ హన్మాండ్లు**




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 23** స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో ప్రతిభ చాటి పోటీలకు ఎంపికైన దమ్మన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అభినందించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు బుధవారం రోజున పాఠశాల ఆవరణలో ముందుగా విద్యార్థులను శాలులతో సన్మానించి ప్రోత్సాహంగా ఆర్థిక సాయం అందజేశారు అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ మారుమూల ప్రభుత్వ పాఠశా లలో చదువుకుంటూ కొత్త కొత్త ఆవిష్కరణ లో భాగంగా క్లీనింగ్ మిషన్ ఆవిష్కరణ చేసిన మాలోత్ సుప్రియ ఈరవేణి మధుప్రియ ,శ్రీ చైత్ర లకు శుభాకాంక్షలు తెలిపారు,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పర్శ హన్మాండ్లు అన్నారు, దేశ రాజధాని ఢిల్లీలో సైన్స్ ఎగ్జిబిషన్లో ఈ కొత్త ఆవిష్కరణను ఈ విద్యార్థులు ప్రదర్శించడం దమ్మన్నపేట పాఠశాలకే గాక గంభీరావుపేట మండలానికి సిరిసిల్ల జిల్లాకే గర్వకారణం అని హన్మాండ్లు పేర్కొన్నారు ,ప్రతిభకు పేదరికం అడ్డురాదన్నారు ,విద్యార్థులు తనకిష్టమైన రంగాన్ని ఎంచుకోవాలన్నారు ,ప్రభుత్వ పాఠశాలలో 95 శాతం మంది బడుగు బలహీన వర్గా పిల్లలే చదువుకుంటున్నారని వారికి అందరికీ ప్రభుత్వము అన్ని విధాల వసతులు కల్పిస్తుందన్నారు బీద విద్యార్థుల కొరకు చదువుకు ఆటంకం కలగకూడదని రెసిడెన్షియల్ స్కూల్స్ ,రెసిడెన్షియల్ పాఠశాలలు కాంగ్రెస్ ప్రభుత్వం స్థాపించిందని వాటిని సద్వినియోగ చేసుకోవాలని నిరుపేద విద్యార్థి విద్యార్థులకు పర్శ హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు ,విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళితే భవిష్యత్తులో అది సాధించి తీరుతారని ఆ ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు ,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ ,సైన్స్ టీచర్ సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎండి హమిద్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి ,నాయకులు భూమరాజాం ,అజ్మీర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# లింగన్నపేట ప్రభుత్వ పాఠశాలలో ఘణంగా బోనాల పండుగ




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 23** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, ఆషాడ మాసం సందర్భంగా తెలంగాణలో ప్రత్యేక పండుగగా జరుపుకునే బోనాల పండుగ,కార్యక్రమంలో పిల్లలందరు బోనాలను తీసుకొని వచ్చి, భక్తితో వండి, పోతరాజు వేషాలతో ఆడి, పాడి అమ్మవారికి సమర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం సార్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి లో భాగంగా బోనాల పండుగ చాలా ముఖ్యమైనదని, విద్యార్థులందరూ తెలంగాణ చరిత్రను తెలుసుకుని భవితరాలకు పంచాలని, భక్తి భావంతో పిల్లలు అమ్మవారికి బోనాలను సమర్పించారని మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మురికి కాల్వను పరిశీలించిన జక్కం పూడి కిషోర్.



**తల్లాడ,( తెలంగాణ పత్రిక)జూలై23**బిల్లుపాడు గ్రామంలో సిసి రోడ్డు విరువైపులా కాలువలను పూడిక తీయాలని వర్షపు నీరు వల్లే గ్రామంలోని ముస్లింకాలనీకు ఎస్సీ కాలనీ నుండి వెళ్లవలసిన( సిసి )డ్రైనేజీ పూడికలు తీయవలసిందిగా గ్రామ సెక్రెటరీ పంచాయతీ సిబ్బంది కి, , తెలియజేసిన జక్కంపూడి కిషోర్, , గ్రామ పరిధిలోప్రజల . నిన్న రాత్రి కురిసిన వర్షాలకు భారీగా ఎస్సీ కాలనీలో వద్ద వర్షపు నీరు ప్రవహించడంతో కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్ పరిశీలించి తక్షణమే ముస్లిం కాలనీలో ఎస్సీ కాలనీ )మస్యలను పరిష్కరించాలని వరదనీటిని బయటికి పంపించే ప్రయత్నం చేయాలని సూచించారు.వారి వెంట జక్కంపూడి అభిమానులు ఉన్నారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**సత్తుపల్లి, జులై 23 (తెలంగాణ పత్రిక)**సత్తుపల్లి సింగరేణి వారి సహకారంతో సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా కాకర్లపల్లి ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు స్వీట్స్ అందించి, చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం కాకర్లపల్లి గ్రామం లో నూతన అయిదు ట్రాన్స్ఫార్మర్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సింగరేణి పీవో, సింగరేణి అధికారులు, సత్తుపల్లి కిసాన్ మండలం అధ్యక్షులు కంచర్ల రమేష్, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి వైస్ చైర్మన్ సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, కమల్ పాషా, కాకర్లపల్లి కాంగ్రెస్ నాయకులు పువల్ల ఉమా, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, కిలారి వెంకటేశ్వరరావు, పొదిలి మరేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్ బాబు, కాకర్లపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు





**మందమర్రి టౌన్ జులై 23 (తెలంగాణ పత్రిక)**మందమర్రి మండలంలోని అందుగుల పేట సాయి మిత్ర గార్డెన్స్లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,కి మహిళలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నిధుల చెక్కులు మరియు కొత్త రేషన్ కార్డులు, పంపిణీ చేశారు. మహిళల సాధికారత మరియు కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలపై మంత్రి, వివరణ ఇచ్చారు. మహిళల జీవితాలలో పాజిటివ్ మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలు,మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు, వారి సామాజిక పాత్రను గుర్తించేందుకు ముఖ్య వేదికగా నిలిచిందని మంత్రి,పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ డి ఆర్ డి ఓ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వీణవంక లో కురిసిన భారీ వర్షం అన్నదాతల్లో చిగురిస్తున్న ఆశలు

**- లోతట్టు ప్రాంతాలు జలమయం**
**- చెరువులోకి, కుంటల్లోకి స్వల్పంగా చేరుతున్న వరద నీరు**
**- చెరువుల కింద బీడు భూములుగా ఉన్న పంట పొలాలు**



**వీణవంక ప్రతినిధి, జులై 23( తెలంగాణ పత్రిక)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుండి విస్తారంగా కురిసిన భారీ వర్షాలతో అన్నదాతల్లో ఆశలు చిగురించాయి.వీణవంక మండలంలో వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న స్వల్పమైన వర్షపాతం నమోదు తో, రైతు సోదరులు ప్రత్తి, మొక్కజొన్న, కూరగాయల సాగు, వ్యవసాయ బావుల వద్ద పంట పొలాలలో స్వల్పంగా వరి నాట్లు వేశారు. బావులలో అనావృష్టి వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో, రైతన్నలు చేసేదేమీ లేక అధిక ఖర్చులు భరిస్తూ, వేసిన వరి పంటను రక్షించుకునేందుకు వ్యవసాయ బావులలో పూటికలు తీశారు.వీణవంక మండల వ్యాప్తంగా మంగళవారం కురిసిన భారీ వర్షంతో అన్నదాతలు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. వర్షాలు లేక వెల,వెల పోతున్న చెరువులు, కుంటలు, చెక్ డ్యాములలో వరద నీరు చేయడంతో స్వల్పంగా జలకల సంతరించుకుంది. వరుణుడి రాకతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని గ్రామ గ్రామాన చెరువు కింద భూములు ప్రస్తుతం బీడు భూములుగా దర్శమిస్తున్నాయి. కానీ, వరుణుడు దయ తలచి వర్షాలు బాగా కురిస్తేనే చెరువులు కుంటలలో నీరు నిల్వ ఉంటేనే వరి నాట్లు వేయడం జరుగుతుందని, వ్యవసాయానికి ఆటంకం లేకుండా సాగునీరు లభిస్తుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.?

## మహానంది అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**- మల్లేశం యాదవ్ సంతోష్ చారిలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**






**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 23** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు,బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మల్లేశం యాదవ్, సంతోష్ చారి లు ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది అవార్డు సొంతం చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ మండల కమిటీ వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు వీరిద్దరూ భవిష్యత్తులో ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

# మృతురాలి మృతదేహానికి నివాళులర్పించిన

**-టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట జులై 23 తెలంగాణ పత్రిక** నర్సంపేట పట్టణానికి చెందిన 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డమీది తిరుమల్ తల్లిగారు గడ్డమీది లక్ష్మి నేడు మరణించగా మృతదేహంపై పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి గిరగాని రమేష్, మాజీ వార్డు వార్డు మెంబర్లు గాజుల రమేష్, పేరం బాబు రావు, పుల్లూరి చిన్నరవి, రామగోని సుధాకర్, నాడెం నాగేశ్వర్లు, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, 5వ వార్డు ప్రచార కార్యదర్శి ధోని చేరాలు, పట్టణ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్-ఛార్జ్ వరంగంటి విక్రమ్ సాయి,సామల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు..

# తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన యూఎస్పీసి.




**మల్లాపూర్ జులై 23 (తెలంగాణ పత్రిక)** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల మేజిస్ట్రేట్, తహసీల్దార్ రమేష్ గౌడ్ మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన పాఠశాల ల విద్య, ఉపాధ్యాయుల ముఖ్యమైన సమస్యల పరిష్కరం కోరకు ఉద్యమ ంలో మొదటి దశలో భాగంగా తహసీల్దార్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో టీపీటీఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యప్రకాష్, టిఎస్ యూటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్, టిఫిటీ ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి లావుద్య రాజయ్య, యూటీఫ్ మండల అధ్యక్షులు బబ్బురి రాజేందర్, జంగా గంగాధర్, డిటిఎఫ్ మండల బాద్యులు ముజబీర్, మొలుగూరి నరేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘం బాద్యులు జరుపుల సుధాకర్,పాల్గొన్నారు...

## రాష్ట్రం లో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**- మండల విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్**







**వాంకిడి జూలై 23 (తెలంగాణ పత్రిక)** వాంకిడి మండల కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వార్యం లో బుధవారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతం చేశారు. ఈ సందర్భంగావామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,( పాథమిక పాఠశాలలు మరియు ప్రైవేట్ విద్యా సంస్థల తరగతులను బహిష్కరించారు. అనంతరం మండల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి వడ్లురి శ్రీకాంత్ విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ..రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న విద్య రంగా సమస్యలను పరిష్కారం చేయాలని ,ప్రైవేట్ కార్పొరేటు విద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకో రావాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల , మండల, జిల్లా విద్యాధికారుల పోస్టులను భర్తీ చేయాలి. రాష్ట్రం లోని అద్దె భవనాల్లో నడుస్తున్నా వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించి , (మెనూ) వంటకాల జాబితా అమలు చేసి విద్యార్థుల సౌందర్య సాధనాల బిల్లు (కాస్మొటిక్) పెంచాలి.మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి, అధ్యాపకుల, ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చేయాలి. కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనాలతో పాటు బోధన రుసుము లను వెంటనే విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన విద్యార్థి సమాఖ్య , ఎస్.ఎఫ్.ఐ, ఎ.ఐ.ఎస్.ఎఫ్, పి.డి.ఎస్.యు మండల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# తెలంగాణ రాష్ట్ర పంచాయతీ పరిషత్ లో నలుగురికి పదవులు



**మణుగూరు జులై23, తెలంగాణ పత్రిక.** పినపాక నియోజకవర్గం లో విశిష్ట సామాజిక సేవలు అందించిన రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు నలుగురిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ పరిషత్ లో పదవులు కట్టబెట్టారని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సభ్యులు తెలిపారు.రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఆశీస్సులతో పదవులు అలంకరించిన, రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల పదవుల వివరాలు, ఎండి అత్తరునిస్సాకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ పరిషత్ లో పినపాక నియోజకవర్గ కన్వీనర్ గా, కో కన్వీనర్ గా కన్నాపురం వసంత, మాజీ సర్పంచ్ పూనం సరోజ మణుగూరు మండల కన్వీనర్, బొడ్డు సౌజన్య కో కన్వీనర్ లు గా నూతనంగా పదవులు పొందారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నలుగురుని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో పంచాయతీల సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నలుగురు మహిళ సభ్యులు, కమిటీ చైర్మన్ జలీల్, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పసుపులేటి వీరబాబు, గురజాల గోపి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ**

**-పిడిఎసు జిల్లా కార్యదర్శి మాడావి గణేష్ ,**

**ఏఐవైఎఫ్ , జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 23 :-** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయిందని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని పిడిఎసు జిల్లా కార్యదర్శి మాడావి గణేష్, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అదిలాబాద్ జిల్లా , కార్యదర్శి మెస్రం భాస్కర్ లు ఆరోపించారు.బంద్ సందర్భంగా అదిలాబాద్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల, లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల తరగతులను బహిష్కరించి, నినాదాలు చేస్తూ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఏస్ యూ జిల్లా కార్యదర్శి మాడావి గణేష్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ , లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని,దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకమని వారు ఆరోపించారు.అదే విధంగా ఖాళీగా ఉన్న




ఉపాధ్యాయ,ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను లను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఐఏఎస్అఫ్ జిల్లా కార్యదర్శి గెడం కేశవ్,ఏస్ అఫ్ ఐ జిల్లా సహాయకార్యదర్శి కోట్నాక్ సక్కుయేసు జిల్లా కార్యదర్శి సలాం వరుణ్,పిడిఎస్ యూ సిడం సాయి కుమార్, కుమారం అశోక్,(ఏఐఏస్బి) నాయకులు జవారే రాహుల్, ఐఫండ్స్, కుంటాల నవీన్, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలి

**- కురిమెల్ల శంకర్ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు**




**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 23 జూలై ( తెలంగాణ పత్రిక)** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో 42% బీసీ బిల్లు ను ఆమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని . బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోధించి 9 షెడ్యూల్ లో పెట్టాలని వారు కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు వాక్యాలు ను ఖండిస్తూ, బీసీ ప్రజల కు వెంటనే క్షమాపణ చెప్పాలి అని వారు తెలిపారు.బీసీ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలి మహిళా రిజర్వేషన్ లలో బీసీ కోటను అమలు చేయాలి మండల్ సిపార్సు లను వెంటనే అమలు చేయాలి చట్ట సభల్లో, విద్య, ఉద్యోగం లలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి.50% నిధులతో బీసీ సబ్ ప్లాన్ ను దేశ వ్యాప్తంగా అమలు చేయాలి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ ను రద్దు చేయాలి అని డిమాండ్ చేసారు. తెలంగాణ బీజేపీ ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బిల్లు ను అమోదించే విధంగా బాధ్యత తీసుకోవాలి అని, లేకపోతె తెలంగాణ బీసీ ల దోషి గా మిగిలిపోతారు అని వారు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేసేటప్పుడు లేని న్యాయం నిపుణుల సలహాలు, ఇప్పుడు ఎందుకు అవసరం తెలంగాణ బీసీ ప్రజలకి తెలియజేయాలి అని పేర్కొన్నారు

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం!**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 23 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, పెండింగ్ స్కాలర్షిప్స్,రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టారు. ఈ రాష్ట్ర వ్యాప్త బందులో భాగంగా బుధవారం సిద్దిపేట జిల్లాలో పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐపిఎస్యు సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలలు జూనియర్ కళాశాల బంద్ చేపట్టారు. ప్రైవేట్ పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఒకరోజు ముందే విద్యార్థులకు సెలవును ప్రకటించాయి. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు అభిషేక్, ప్రధాన కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, ఏఐపీఎస్యు నాయకుడు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టాయిలెట్లు, మరుగుదొడ్లు దిక్కులేవన్నారు. పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇంకా పూర్తిస్థాయిలో పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు.అదే విధంగా ఖాళీగా




ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలనీ,పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలనీ కోరారు. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ, నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బందులో స్వచ్ఛందంగా భాగస్వామ్యమైన విద్యార్థులకు వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలకు విప్లవ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అజయ్, నవదీప్ ,సాయిచరణ్ , ప్రవీణ్ కుమార్ ,విష్ణు కిరణ్, వెంకటేష్, నవీన్ రెడ్డి ,భరత్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళకు ఉచిత బస్సు ప్రయాణాలు 200 కోట్ల పూర్తి

**- నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీకి లాభాలు చేకూర్చింది కాంగ్రెస్**

**- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి**





**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 23:** తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9, 2023 నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం ప్రారంభించి నేటికి రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళలకు సన్మాన కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము తెలంగాణ సెంటిమెంట్ మీద అధికారం పొంది ఆర్టీసీని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీకి పూర్వవైభం తీసుకురావడంతో పాటు మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారత సాధించేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. తద్వారా 2023 డిసెంబర్ 9 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారని, ఇందుకు ప్రభుత్వం తరపున ఆర్టీసీకి రూ. 6680 కోట్లు విడతల వారిగా చెల్లించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి ఆక్యుపెన్సీ పెరిగి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. వనపర్తి బస్ డిపో ద్వారా 2014 నుండి 2023 వరకు ఆర్టీసీ రూ. 57 లక్షలు ఆర్జిస్తే, డిసెంబర్, 9 నుండి ఒక్క సంవత్సరంలోనే రూ. 12.4 కోట్లు, 2024-25 లో 23.09 కోట్లు, ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 7 కోట్లు లాభం ఆర్జించినట్లు తెలితాజేశారు. అహర్నిషలు కృషి చేస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తున్నందుకు ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క వనపర్తి జిల్లాలోనే 2.35 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం, సోలార్ విద్యుత్ వంటి అన్ని పథకాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడే విధంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. రాష్ట్ర రవాణా బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో వనపర్తి జిల్లాను సందర్శించనున్నారనీ ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో కొత్తగా 10 ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసి ప్రాత.భోయసవం చేయనున్నారని తెలిపారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్, ఆర్టీఏ కార్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అనంతరం వనపర్తి పట్టణం నుండి ప్రతిరోజూ ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న మహిళలను శాసన సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రతినిధులు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 23:** వీపనగండ్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకుండా వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోపు మెజారిటీ దరఖాస్తులను పూర్తి చేసే విధంగా పనిచేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పెండింగ్ మ్యూటేషన్, సక్సేషన్ వంటి తదితర దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. ్రప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలిప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగుల ఓపి రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ప్రసవాలకు సంబంధించిన రిజిస్టర్'ను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రసవాల సంఖ్య పెరగాలని సూచించారు. చిన్న పిల్లలకు ఎప్పటికప్పుడు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, అందుకు కావాల్సిన మందులను అందుబాటులో




ఉంచాలని వైద్యాధికారులకు ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ ను పరిశీలించిన కలెక్టర్ స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్య సేవలను పరిశీలించారు. అదే విధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పదో తరగతి విద్యార్థులతో గణిత విషయంపై సంభాషించారు. పలు గణిత ప్రశ్నలను సంధించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. గణితంలో మెలకువలను నేర్చుకొని సమస్యలను సాధించడం ద్వారా పట్టు పెంచుకోగలమని సూచించారు. ఈ సందర్భంగా గణితంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ నోటు పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ఏర్పాటు చేయాలని ఎంపీడీవోకు సూచించారు. ఎరువుల దుకాణాల ముందు బోర్డులను ఏర్పాటు చేయాలి. మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతి ఎరువుల దుకాణం ముందు కచ్చితంగా ఎరువుల నిల్వకు సంబంధించిన బోర్డు పెట్టాలని ఆదేశించారు. ఏదైనా దుకాణం ముందు బోర్డు పెట్టని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారులు దృష్టి సారించాలని సూచించారు. యూరియా బస్తాలు ఎన్ని ఉన్నాయనే విషయాన్ని కూడా రైతులకు స్పష్టంగా తెలియజేసేలా సమాచారాన్ని డిస్ప్లే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# విద్యాసంస్థల బంద్ విజయవంతం.పీ డీ ఎస్ యు, పి వై ల్.

**- విద్యాశాఖ మంత్రిని నియమించాలి.**

**- స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలి..**

**- విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.**

**- ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి.**

**- ఎన్ ఈ పి -2020 రద్దు చెయ్యాలి.**

**- ప్రవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలి.**

**యాదగిరిగుట్ట, జులై 23( తెలంగాణ పత్రిక)**వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు బంద్ నిర్వహించడం జరిగిందని వామపక్ష విద్యార్థి, యువజన నాయకులన్నారు... ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, గత కొన్ని




సంవత్సరాలుగా 8,600 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రార్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులు అలాగే ,%వీజూా,ఐజూా% పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలకు కళాశాలలు, హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్స్ జనరల్ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న మెస్ ,కాస్మోటిక్స్ బకాయిలను విడుదల చేయాలని, ప్రవేట్ విద్యాసం స్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని, తదితర డిమా ండ్ల విద్యారంగ సమస్యల పరిష్కా రానికి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలో ఉన్నటువ ంటి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బందు నిర్వహించడం జరిగిందని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించిన యెడల విద్యార్థుల ఒదరినీ ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ బంద్ విజయ వంతానికి సహకరించిన విద్యార్థులకు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనంతుల నరసింహ ,రావుల శ్రీను, తోటకూరి శేఖర్ ,బి వెంకటేష్, అరుణ్ ,రాము, అనిల్ మధు, రాణి, విద్య, అరుణ, కల్పన, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# జనవాణి ప్రతినిధులు

## ప్రజల శ్వాసగా జర్నలిజం

**ప్రజల మౌనాన్ని మాటల్లోకి తర్జుమా చేసే పాత్రికేయులు!**




**అశ్వారావుపేట తెలంగాణ పత్రిక టౌన్ జులై 23**
అశ్వారావుపేట మండలం%ఁడ%నియోజకవర్గం నా తోటి జర్నలిస్ట్ లు కోసం చిన్న కథనం ప్రజల గుండె చప్పుడిని వినే శక్తి జర్నలిజం సొంతం. నాయకులు చేసే ప్రతి పని, అధికారులు తీసే ప్రతి నిర్ణయం %–% ప్రజల దృష్టికి తేలికగా తెచ్చే అద్భుత సాధనమే జర్నలిజం. మేము చేసే వృత్తి మాటలతో కాదు %–% బాధతో, బాధ్యతతో, ధైర్యంతో నిండినది.ఒక పక్షపాతం లేకుండా%ౌ% ఒక మద్దతు లేకుండా%ౌ% మా కంటికి కనిపించే ప్రతి దుర్మార్గాన్ని ప్రశ్నిస్తాం. పేద ప్రజలు పడే ప్రతి నొప్పిని ప్రభుత్వం గమనించేలా చేస్తాం. ఒక రోడ్డు చెడిపోతే, విద్యుత్ లేదు అంటే, తాగునీరు లేదు అంటే, బాధితునికి న్యాయం చేయాలంటే జర్నలిజమే తొలిప్రతినిధిగా నిలుస్తుంది. మా కలం ప్రభుత్వానికి అద్దంగా పని చేస్తుందిమా వాక్యం అధికారానికి గుండె దడపట్టిస్తుందిమా శబ్దం ప్రజలకు భరోసా, ప్రభుత్వానికి బాధ్యతగా మారుతుందిఎవరూ చెప్పని సంగతిని మేమే ముందుగా చెబుతాం ఎవరూ చూడని నిజాన్ని మేమే ముందు చూపుతాంఎవరూ నిలవలేని చోట మేమే నిలబడతాం ఈ రోజుల్లో నిజం కోసం పోరాడటం అంటే అంత సులువు కాదు. అయినా కూడా మేము వెనుకడుగు వేయం. మేము ఎక్కడున్నా, మా కలం ప్రజల పక్షాన నిలుస్తుంది.ఇది మాది ఒక వృత్తి కాదు ఒక బాధ్యత!ఇది మాది ఒక ఉద్యోగం కాదు ఒక యజ్ఞం!ఇది మాది ఒక లాభం కోసం కాదు ఒక ప్రజాస్వామ్యం కోసం!జర్నలిజం ప్రజల గొంతుగా మారే మేఘదూతం!

## ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్





**ఇబ్రహీంపట్నం మండలం (తెలంగాణ పత్రిక) జూలై 23**
బుధవారం రోజున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఒపి సేవలు,ఐపీ సేవలు రికార్డ్స్ ,ల్యాబ్ రికార్డ్స్ ,ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి ,ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకు న్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు ఇడ్లీ,బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలనీ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలి.ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలి. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే పండ్ల చెట్టును జామ,నిమ్మ చెట్లు నాటాలి అని సంబంధిత అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్,ఇబ్రహీంపట్నం మండల్ తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సహకార సంఘం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఇబ్రహీంపట్నం మండలం (తెలంగాణ పత్రిక) జూలై 23**
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇబ్రహీంపట్నం మండలం ఎరువుల సరఫరా పై పరిశీలించిన జిల్లా కలెక్టర్.ఇబ్రహీంపట్నం పాక్స్ నిర్వహిస్తున్న ఎరువుల విక్రయాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు.యూరియా ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా ఇస్తున్నారో పరిశీలించి వారి భూమి వివరములు తనిఖీ చేసినారు తదుపరి కలెక్టర్ ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయవలెనని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ .ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది పై వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.కలెక్టర్ వెంట మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఇబ్రహీంపట్నం మండల తహసీల్దార్ వరప్రసాద్, సంబంధిత పాల్గొన్నారు.

## మహిళల కోసం సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద మహాలక్ష్మి పథకం సంబరాలు.



**సంగారెడ్డి జూలై 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ.మాణిక్యం** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ మహాలక్ష్మి సంబరాలను బుధవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళా సాధికారత సాధించుటకు సహాయపడుతుందని ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి టి జి ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి తెలిపారు. బుధవారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ లో జరిగినటువంటి మహాలక్ష్మి పథకం సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా డిసెంబర్ 9, 2023 రోజున ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాల్లో ఒకటైన, మహాలక్ష్మి పథకం ( మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం) పథకం ఈనాటికి 200 కోట్ల మహిళా ప్రయాణికులు ఉపయోగపడిందని ఆమె అన్నారు ఈ సంక్షేమ పథకాన్ని మహిళలు వినియోగించుకొని సుమారు 66 80 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారని ఆమె తెలిపారు. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు శాలువాలతో సన్మానించారు. అలాగే వారికి చిన్న గిఫ్ట్ లు కూడా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్టిసి పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ విజయభాస్కర్, డిపో మేనేజర్ ఉపేందర్ పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్ 119వ జయంతి ఆజాద్ రసాధ్యుడు ఆజాద్ దేశభక్తుడు ఆజాద్

**- మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్**



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 23:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఈ చంద్రశేఖర్ ఆజాద్ 119వ,జయంతిని మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాహానియుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్ ,ప్రేమ్ కిషన్ ఖన్, అష్ఫాకుల్లా ఖాన్ల సహచరుడిగా భయమెరుగని ఉద్యమకారుల్లోఒకడు చంద్రశేఖర ఆజాద్. షహీద్ భగత్ సింగ్'కు ముఖ్య అనుచరుడుగా హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నిర్మాతగా భారతమాత మొదట సింధూర మై భారత చరిత్రకు ఎర్రసిరా గా మిగిలి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారు చావుకు భయపడని వ్యక్తి శక్తి చంద్ర నిప్పుల గండ్ర గొడ్డలిలా మెరిశారు ఉద్యమాల ఒగ్గు పాలు పోశారు ఉరుములు మెరుపులు ఉదయించే సూర్యుని వెలుగు వెలిగారు నౌ జవాన్'కి కిరణ మైనారు కీర్తి కిసాన్ లకు గలమైనరు హిందుస్థానికి హిమగిరి శిఖరం పైన సింగిడి అయినారుశత్రువు చేత కాక తనను తాను ఆత్మ అర్పణ చేసుకున్న అమరవీరుడుగా భారత ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడైనడు చంద్రశేఖర్ ఆజాద్ భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించాలని అందుకోసం ఈ దేశం నుంచి బ్రిటిష్ వాళ్ళు తరిమివేయాలని కంకణం కట్టుకున్నటువంటి వీర పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ నీ పేరేమిటి అని అడిగితే ఆజాద్ అని తండ్రి పేరు అడిగితే స్వాతంత్రం అని మీ ఇల్లు ఎక్కడ అని అడిగితే జైలు అని సమాధానం చెప్పిన చంద్రశేఖర్ ఆజాద్ చంద్రశేఖర్ ఆజాద్ 1928 సెప్టెంబర్ లో భగత్ సింగ్ సుఖదేవ్ మొదలగు వారితో కలిసి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించాడు నా చావు నా చేతుల్లోనే ఉంది శత్రువుల చేతిలో చావను అంటూ చిన్న నాడు చేసిన శపథం నిజం చేస్తూ పిస్తోలు తన కనతకు గురిపెట్టి పేల్చుకున్నాడు ఆజాద్. పోరాడిన తీరు భారతదేశ విప్లవ చరిత్రకు వన్నె తెచ్చిన ఘటన భారతీయ యువత ముందు నిలిచిన మహోన్నత ఉద్యమం అజాద్ పోరాడిన తీరు భారతదేశ చరిత్రలో మైలురా యిగా నిలిచిపోయింది భారతీయ యువత ముం దు నిలిచిన ఒక మహోజ్వల సమరం చంద్ర శేఖర్ ఆజాద్ పోరాటయోధుడు చరిత్ర నిలిచింది ఇది యువతకు స్ఫూర్తిదాయకం. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరి రాజా చారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ ఐక్య వాల్మీకి పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు. తెలంగాణ రజక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఇటిక్యాల బండలయ్య, వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటేష్, మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు బాలేమియ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు శెట్టి, బిజెపి నాయకుడు పెద్దిరాజు ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకుడు కురుమూర్తి, ప్రముఖ న్యాయవాది ఉత్తరయ్య పిఆర్టియు జిల్లా నాయకుడు రవీందర్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో విద్య సంస్థల బంద్ విజయవంతం

**- ఎస్ఎఫ్ఐ మండల ఇంచార్జీ వి అరుణ్**




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 23** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది అనంతరం ఎస్ఎఫ్ఐ మండల ఇన్చార్జి వి. అరుణ్ మాట్లాడుతు మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు, కళశాలలు విద్యార్థులు సైతం బందుకు మద్దతు తెలిపారని అన్నారు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ, డిఈఓ పోస్టులు భర్తీ చేయాలి. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన%శీ% పథకాన్ని అమలు చేయాలి. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని కోరారు, పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి. అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహలకు స్వంత భవనాలు నిర్మించాలి. గురుకులాలలో అశాస్త్రీయ ంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి. విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్,దీపక్, ఈశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు

# పిల్లలకు పౌష్టికాహారం అందించుటలో రాజీ పడొద్దు



**- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**
**- ఆరోగ్య సమస్యలపై సత్వరమే స్పందించాలి**
**- గదులతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.**



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 23 తెలంగాణ పత్రిక :** పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ఎక్కడ కూడా రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అమీర్ పేట లో గల శిశు విహార్ ను జోనల్ కమిషనర్ హేమంత్ తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశు విహార్ లో పిల్లలకు సమయానికి నాణ్యమైన పౌష్టికాహారం అందించటంతో పాటు ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.శిశువిహార్ లో దశలవారీగావిధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది నిబద్ధత,బాధ్యతా యుతంగా ఉండాలని ఆమె సూచించారు. భవనం లోని గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అలాగే పరిసరాలలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను సత్వరమే తొలగించి,కిచెన్ గార్డుకు అనువుగా ఉన్న ప్రాంతాలలో ఆకుకూరలు పెంచాలని ఆమె సూచించారు. పిల్లల యొక్క సంఖ్య, దత్తత ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే పిల్లల యొక్క వసతీ గదులు, డైనింగ్, మెడికల్ గది, భవనం స్థితిగతులు, పిల్లలకు అందుతున్న వైద్యం తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా పిల్లలకు ఆట వస్తువులతో ఎక్కువగా ఆడుకునే విధంగా చూడాలని ముఖ్యంగా వ్యాధులు సోకకుండా వ్యక్తిగత పరిశుభ్రత తో ఉండేలా చూడాలని సూచించారు.పిల్లల ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని,పిల్లలకు అందించిన డ్రాయింగ్ బుక్స్,యూనిఫామ్స్ వివరాలను అలాగే అందుతున్న వైద్య సదుపాయాలను తెలుసుకున్నారు.తదుపరి వంట గదిని పరిశీలించి ఆహార పదార్థాల రుచి చూసి నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మోతి, తహసిల్దార్ ప్రేమ్ కుమార్,ఇంచార్జ్ ఆఫీసర్ సంతోషి బాయ్,సిబ్బంది పాల్గొన్నారు..

# ఆపద్బాంధవి అపర సంజీవిని

**- షేక్ సలీం ప్రోగ్రామ్ మేనేజర్**





**గరిడేపల్లి ( తెలంగాణ పత్రిక)జులై 23:** గతంలో 108 అంబులెన్స్ అంటే ఆపద సమయాల్లో ఆస్పత్రికి చేర్చే వాహనంగానే ఉండేది గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి వచ్చేసరికి ప్రాణాలుమీద నమ్మకం కలిగేదెకాదు సరిపడ సంఖ్యలో వాహనాలు సైతం లేకపోవటంతో చాలా మందికి సేవలు అందేవి కావు కానీ ప్రస్తుతం ప్రభుత్వ నూతన వాహనలు అందుబాటులో వచ్చింది. ఇందులో అత్యాధునిక సౌకర్యాలు. పరికరాలు ఉండడంతో ప్రథమ చికిత్స వాహనంలోనే ఇవ్వగలుగుతున్నారు. ఆస్పత్రికి వేగంగా చేర్చటంతో పాటు అత్యవసర సేవలు అందుతున్నది. వాహనంలో ఈసీజీ పరికరం, వెంటేటేటర్, పల్స్ అకిమీట రోతో పాటు గుండెనొప్పి వచ్చినవారికి షాక్ ద్వారా ఈసీజీ , ఆక్సిజన్ పరికరాలు ఉపయోగించి ఆగిన గుండెను సైతం పనిచేయించేలా పరికరం కూడా ఉంది. పురుగుల మందు తాగిన వారిని కక్కించే యంత్రం కూడా అందుబాటులో ఉంది. ఒకేసారి ఇద్దరికి సరిపడా ఆక్సిజన్ సదుపాయం , నెబులైజేషన్, వాహనంలోకి ఎక్కించి రోగి అవసరానికి తగ్గట్లుగా సం చికిత్స అందిస్తారు.అత్యవసర మందులు అందుబాటులో..కడుపునొప్పి వచ్చిన వారికి, ఇతర నొప్పులు, వారికి వాహనంలోనే సూదులు, మందులు ఉంటాయి . ఆస్పత్రికి చేరేలోగానే ప్రథమ చికిత్స అందిస్తాడు. పాము కాటు, గుండెపోటుకు గురైనప్పుడు కూడా అత్యవసర వైద్యం కూడా ఇస్తారు. జ్వరం, వాంతులు, పాటు రోడ్ ప్రమాదంలో గాయపడిన వారికీ కూడా తగిన తగిన చికిత్ర అందుతుంది.గతంలో ఒక వాహనం నెలకు సగటున 50–80 కేసులు చేసేది. కానీ ఇప్పుడు ఆ సంఖ్య 130 దాటింది.గతంలో వాహనాలు తకు వగా ఉండటంతో సమాచారం ఇచ్చిన వెంటనే అందుబాటు లేక ఇబంది పడేవారు.కానీ ఇపుడు మండలానికి ఒక వాహనం ఉండటంతో ప్రజలను 108 వాహనంపై మరింత సమ్మకు పెరిగింది వాడకం పెరిగింది.అత్యవసర పరిస్థితిలలో అంబులెన్స్ లలో ప్రసవం జరిగిన ఇబ్బంది జరగకుండా ఉండేటందుకు వీలుగా డెలివరీ కిట్స్ కూడా ఈ యొక్క అంబులెన్స్ లో ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో షేక్ సలీం ఉమ్మడి నల్గొండ ప్రోగ్రామ్ మేనేజర్ మాట్లాడుతూ నల్గొండ, సూర్యాపేట, జనగం,యాదాద్రి భువనగిరి,జిల్లాలో మేము 108 సిబ్బంది యొక్క విధులను పర్యవేక్షిస్తూ సకాలంలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు సకాలంలో క్షతగాత్రుల వద్దకు చేరి సేవలు అందించే విధంగా కొత్త టెక్నాలజీ ఉపయోగించడం అదేవిధంగా సిబ్బందికి పలు రకాల కేసులకు సంబంధించిన చికిత్స చేయు విధంగా పునఃశిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ 108 అత్యవసర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాను మేము మరియు మా సిబ్బంది 24/7 మీ అత్యవసర సేవలు అందించడంలో ముందు వరుసలో ఉంటాము అని అన్నారు.

# గేదెలకు వినతి పత్రం అందజేస్తూ వినూత్న నిరసన చేపట్టిన హిమ్మత్ నగర్ గ్రామస్తులు

**వీణవంక ప్రతినిధి, జులై 23( తెలంగాణ పత్రిక)**

హిమ్మత్ నగర్ గ్రామస్తులు కొండపాక ఇసుక క్వారీలో లారీలపై పరదాలు కట్టేందుకు, ఉపాధి కల్పించాలంటూ 14 రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టిన, అధికారుల స్పందించడం లేదని, గేదెలకు వినతి పత్రం అందజేస్తూ బుధవారం వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హిమ్మత్ నగర్ గ్రామస్తులమందరం ముక్తకంఠంతో ఏకమై , నేటితో 14వ రోజు గడుస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం మా డిమాండ్లపై ఆరా తీసిన దాఖాలలు లేవని, అన్ని పార్టీలు అఖిలపక్షంలో ఏర్పడి, గ్రామస్తుల ఉపాధి కొరకై, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు,



అధికారులు స్పందించి, మా గ్రామానికి న్యాయం జరిగేంతవరకు, మా నిరాహార దీక్షలు కొనసాగుతాయని, మా గ్రామానికి ప్రభుత్వ పరంగా రావలసిన వాటాలను, నిధులను కచ్చితంగా రాబడతామని, మేమందరం సమిష్టిగా చేస్తున్న న్యాయపోరాటం న్యాయబద్ధంగా చేస్తున్నామని, మా గ్రామానికి న్యాయం జరగకపోతే,గ్రామం గ్రామమంతా ఏకమై, రోడ్డుపైనే నిరహర దీక్షలు పట్టే రోజు కూడా వస్తుందని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీలనాయకులు,కులపెద్దలు,గ్రామస్తులుపెద్దఎత్తునపాల్గొన్నారు

# రైతాంగ సమస్యల పై కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 23:** కాంగ్రెస్ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా ఇన్చార్జి , రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నేతలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో , వరంగల్ రైతు డిక్లరేషన్ తో రైతులకిచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచిపోయిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ బేషరతుగా అమలు చేయాలని , వరంగల్ రైతు డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని, పది రకాల పంటలకు వరి, మొక్కజొన్న, కందులు , సోయాబీన్ , పత్తి , మిర్చి , పసుపు , ఎర్రజొన్న , చెరుకు , జొన్న పంటలకు రూ.500 బోనస్ చెల్లించాలని , రైతు భరోసా ఎకరాకు 15 వేలు చెల్లించాలని, రైతు భరోసాను కౌలు రైతులకు వర్తింపజేయాలని , వ్యవసాయ కూలీలకు 12 వేలు చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందించాలని, పండ్ల తోటను ఆదుకోవాలని , ప్రతి జిల్లాలో విజిలెన్స్, మానిటరింగ్ విభాగం ఏర్పాటుచేసి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి., జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో మంచినీటి సమస్య పరిష్కారం చేసిన గ్రామ యువకుడు

**- ప్రజలకు మంచినీరు కాదు మందు పోయాలి అంటున్న- స్థానిక ఎన్నికల ఆశావాదులు**

**తెలంగాణ పత్రిక నాగర్కర్నూల్ జిల్లా** చారకొండ మండలంలోని చంద్రాయన పల్లి గ్రామంలో దాదాపు మూడు నెలల నుంచి ఊరు లోని సగానికి పైగా జనాభాకు మంచినీటి సమస్య ఉంది.తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవడంతో గత ప్రభుత్వం అప్పులపాలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీకి సరిపడా డబ్బులు లేకపోవడంతో గ్రామ సెక్రటరీ ఇబ్బంది పడుతున్నప్పటికీ గ్రామాలలో ఎక్కడికక్కడ పనులు ఆగిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. ఇది గమనించిన గ్రామ యువకుడు చిలికేశ్వరం చరణ్ రామస్వామి తన స్నేహితులతో కలిసి గ్రామానికి మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని తన సొంత డబ్బులతో దాదాపు 15 వేల రూపాయలతో మంచినీటి సమస్యను పరిష్కారం చేయడం జరిగింది. ప్రజలకు మంచినీటి సమస్యను పరిష్కారం చేయడంలో రోజంతా అక్కడే ఉండి గ్రామ ప్రజలకు నీరు అందించాలని సంకల్పంతో గ్రామ మరో యువకుడు జమ్ముల శివశంకర్ సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిలికేశ్వరం చరణ్ రామస్వామి మాట్లాడుతూ చంద్రాయన పల్లి గ్రామంలో సగభాగం పైగా ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను చూడలేక 15 వేల రూపాయలతో నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామ ప్రజలకు నీరు అందించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అదేవిధంగా బాధను కూడా కలిగిస్తుందని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న వ్యక్తులు మనుషులకు మందు పోస్తున్నారే తప్ప ప్రజలకు నీరును అందించాలి, నీటి



సమస్యను పరిష్కరించాలని ఏ రోజు కూడా ఆలోచించకపోవడం బాధాకరం. ప్రజలను మందుకు బానిస చేసి మందు పోసి లొంగ తీసుకోవాలని వారి వైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారు. అదే పనిగా ప్రజలను మందుకు బానిస చేస్తున్నారు.అలాగే ఊర్లో లేని యువకులు, నాయకులు ఊరు గురించి వాట్సాప్ లలో మెసేజ్లు చేస్తారే తప్ప ఊరు సమస్యను వాళ్లు ఒక్కరోజు కూడా నేరుగా వచ్చి పరిష్కారం చేయక పోగా ఊర్లో ఉన్న వాళ్లకి గొడవ పెట్టడం జరుగుతుంది. వాట్సప్ గ్రూపులలో పట్టించుకుంటారు. కానీ నేరుగా వచ్చి పరిష్కారం మాత్రం చేయరు. ఎందుకంటే నేరుగా వస్తే డబ్బులు ఖర్చవుతాయి కాబట్టి.అదే వాట్సాప్ లో అయితే ఒక మెసేజ్ చేస్తే చాలు ఇంక ఎవరైనా పట్టించుకుంటారులే మనం హైలెట్ అయితే చాలు అని అనుకుంటారే తప్ప నేరుగా మాత్రం సమస్యను పరిష్కరించరు. కానీ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులు మాత్రం ప్రజలకు మందు పోసి బానిసలను చేసి పనిలో పడ్డారు. ప్రజలకు నీరును కాదు మందును పొయ్యాలి, మందును అందించాలి అనే



ఆలోచనలో ఉండడం ఒక బాధాకరం . ప్రభుత్వాలు కొన్ని పనులు చేయడంలో విషయంలో ఆలస్యం ఉంటుంది. అన్ని పనులు తొందరగా కాలేవు కాబట్టి. కొన్ని కొన్ని సార్లు మానవత్వం ఉన్న యువకులు, నాయకులు గ్రామ సమస్యలను ఎవరో చేస్తారు ఎవరో ఇస్తారు అనే నినాదంతో కాకుండా వీలైతే సమస్యను తెలుసుకుని సొంత ఖర్చులతో పుట్టిన సొంత గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా, ఇబ్బంది వస్తే ఆదుకునే విధంగా తన వంతు గ్రామానికి సాయం చేసే విధంగా యువకులు, నాయకులు ఉండాలని ఆయన కోరారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలకు మందు పోసి ప్రజలను మందుకు బానిసలను చేసి మాయమాటలను చెప్పేవాళ్లను కాకుండా గ్రామానికి ఎవరైతే సేవలు చేశారో గ్రామ ప్రజలకు ఎవరైతే అందుబాటులో ఉంటారో వారిని ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సిపిఎస్ రద్దు చేయాలి

**రాయికల్ జూలై 23(తెలంగాణ పత్రిక):** సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల, బోర్నపల్లి, చింతలూరు, వడ్డే లింగాపూర్లలో ఉపాధ్యాయులను కలిసి బుధవారం




సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలన్నారు. సీపీస్ ఉపాధ్యాయుల డిఎ బాకాయలు ప్రతి నెల చెలించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితి లేదు



**- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు , 420 హామీల మోసం ప్రజలకు అర్థమైంది**

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 22:**

కాంగ్రెస్ పార్టీ లోగడ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం మళ్లీ కొత్త రాజకీయ డ్రామాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదలుపెట్టిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.బిజెపి రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను ఆదుకుంటామని కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధాలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేసిందన్నారు. పథకాల అమలు కోసం దాదాపు రెండేళ్ల



కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అరకోర పథకాలను అమలు చేస్తూ , ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి సక్రమంగా అమలైంది తప్ప, మిగతా ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ అరకోర చేసిందని, పింఛన్లు అందించడం లేదని, నిరుద్యోగ భృతిని అటకెక్కించిందని , ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ చెప్పిన లెక్కలేనన్ని హామీలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉద్దెర ముచ్చట్లనే విషయం ప్రజలందరికీ అర్థమైందని , మాటల గారడితో ప్రజలను మోసగించడం కాంగ్రెస్కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసానికి ప్రతిఫలం లభించిందని , అందుకే లోగోడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు, పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ కాంగ్రెస్ సర్కార్ లబ్ధి పొందడానికి కుటిలప్రయత్నాలు, రాజకీయాలు మొదలుపెట్టిందన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంతో రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. 10% రిజర్వేషన్లు ముస్లింలకు వర్తించే విధంగా బీసీ రిజర్వేషన్ ను చేపట్టిందన్నారు. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు దిమ్మదిరిగే ఫలితాలు అందిస్తారని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన , ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం లభిస్తుందన్నారు. ప్రజలంతా బిజెపి మోదీ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారన్నారు. గ్రామాల్లో మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్,మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్,జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్,మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, ఎన్నికల ప్రభరి జాడి బాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్,బండ తిరుపతి రెడ్డి,వివిధ మోర్చాల అధ్యక్షులు,నాయకులు,శక్తి కేంద్రం ఇంఛార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు హాజరయ్యారు

# ఆర్టీసీ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో మహాలక్ష్మి సంబరాలు

**- మహాలక్ష్మి ట్రావెల్ మహిళా సాధికారత అనే అంశం మీద వ్యాసరచన రాసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి**



**నర్సంపేట జులై 23 తెలంగాణ పత్రిక**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో 200కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680కోట్ల ప్రయాణ చార్జీలను ఆధాచేసుకున్న సందర్బంగా మహాలక్ష్మి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి , నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ , ఆర్డిఓ పి. ఉమారాణి పాల్గొని బెస్ట్ ఉమెన్ ప్యాసెంజర్ లు గౌతమి, స్వప్న, ప్రవంతి గార్లను శాలువతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అనంతరం మహాలక్ష్మి ఫ్రీ ట్రావెల్, మహిళా సాధికారత అనే అంశం మీద వ్యాసరచన రాసిన విజేతలు గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు హెప్సిబా, రియాజ్ సుల్తానా గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థినులు స్నితిక, నంధిత లను బహుమతులు అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ నర్సంపేట డిపో ఉద్యోగుల సహకారంతో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం విజయవంతగా నడుస్తుందని మహిళా ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలియజేసారు

# ఈనాటి పోటీ ప్రపంచానికి విద్యార్థులు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి

**- బ్రైట్ లైఫ్ కోఆర్డినేటర్, మోటివేషనల్ స్పీకర్ తాళ్లపెల్లి కుమారస్వామి**

**వీణవంక ప్రతినిధి, జులై 23( తెలంగాణ పత్రిక).**

వీణవంక ముద్దుబిడ్డ యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి ఆదేశాల మేరకు బ్రైట్ లైఫ్ వీణవంక మండల్ కోఆర్డినేటర్ చే కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి,సీఈసీ మొదటి, ద్వితీయ కాలేజ్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషనల,టైం మేనేజ్మెంట్ పరీక్ష సమయంలో ఒత్తిడి మీద ప్రత్యేక శిక్షణ తరగతుల కోసం కళాశాల ప్రిన్సిపాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమం కోసం తాళ్లపెల్లి కుమారస్వామి బ్రైట్ లైఫ్ కోఆర్డినేటర్ వీణవంక మండల్ (మాస్టర్ సోషల్ వర్క్ కాకతీయ యూనివర్సిటీ)కౌన్సిలర్ మోటివేటర్, స్పీకర్ చే ప్రత్యేక శిక్షణను నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ గురించి వివరించారు. విద్యార్థులు ముఖ్యంగా చెడు వ్యసనాలకు,



ఆకర్షణలకు గురికాకుండా భవిష్యత్తులో వారి యొక్క ప్రతిభను వారికి ఉన్న ప్రత్యేక నైపుణ్యాలు ఏ విధంగా భవిష్యత్తులో వాడుకొని ఉన్నత స్థాయిలో ఎలా వెళ్లాలి, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పట్టుదలతో కృషితో సాధించాలని. సమాజానికి విద్య ఆవశ్యకత ఎంత ముఖ్యమో తెలియజేశారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు నివారణకు, సైబర్ క్రైమ్ లాంటి వాటి పైన అవగాహన కల్పించడం, సమాజంలో ప్రతి ఒక్కరు సోషల్ సర్వీస్ అందరూ ఎలా పాల్గొనాలనే ప్రాధాన్యత గురించి విద్యార్థులు ప్రతి యొక్క అవకాశం ఎలా ఉపయోగించుకోవాలి ,విద్య పైన విలువైన సలహాలు సూచనలను చేశారు. పరీక్ష సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడిలను గురికాకుండా ఎలా అధిగమించాలి.విద్యార్థి దశలో ఉన్న విలువైన సమయాన్ని, టైం మేనేజ్మెంట్ ఎలా ఉపయోగించ ుకోవాలి. మారుతున్న సమాజంలో భవిష్యత్ కాలం ఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువ లభిస్తున్నాయి. ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క అడ్వాన్స్ టెక్నాలజీ ప్రయోజనాలు రంగాల్లో సైన్స్ టెక్నాలజీ,ఐటి రంగం, వాణిజ్య రంగంలో,సోషల్ సైన్స్ లాంటి, అవకాశాలు ఉన్నాయని క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుజాత, ఏటీపీ విజయలక్ష్మి, కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్ ఉమారాణి, ఇంగ్లీష్ లెక్చరర్ నాగమణి, 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం ఉదయం ఫౌండేషన్

**రాయికల్ జూలై 23(తెలంగాణ పత్రిక):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన తునికి జల (42) గత కొన్ని నెలలుగా షుగర్ మరియు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ టాబ్లెట్స్ తీసుకుంటుంది.భర్త రాజేశం 6 సంవత్సరాల క్రితం మరణించాడు. వీరిది నిరుపేద కుటుంబం. రేకుల షెడ్ లో ఉంటూ బీడీలు చుడుతూ జీవనం సాగిస్తోంది. అనారోగ్యం కారణంగా గత కొన్ని నెలల నుండి బీడీలు మానేసి మంచం పట్టి , హాస్పిటల్ కి వెళ్ళదామంటే డబ్బులు లేక ఉదయం ఫౌండేషన్ సంప్రదించాగా ఈ రోజు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఉదయం ఫౌండేషన్ సభ్యులు పంచతి నరేష్, బాలరాజు, రాజేందర్, రాజశేఖర్, మహమ్మద్ అస్లాం, రాజేష్ లు పాల్గొన్నారు.



# వీరాపూర్‌లో శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

**- గ్రామస్తుల నుండి విశేష స్పందన.**



**రాయికల్ జూలై 23(తెలంగాణ ప్రతిక):** రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో బుధవారం శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాని డాక్టర్ ఉదయ్ ఎం.డి మరియు డాక్టర్ శ్వేత ఎం.డి లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య సలహాలు,పరీక్షలు , మందులు ఉచితంగా అందించారు .గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్న ఉద్దేశంతో శ్రీ సత్య హాస్పిటల్ తీసుకున్న ఈ అడుగు ప్రశంసనీయం గా నిలిచింది.

# మీనాక్షి నటరాజన్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**- సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులు,**



**సత్తుపల్లి, జులై 23 (తెలంగాణ పత్రిక)** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్బంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీనాక్షి నటరాజ్ రాహుల్ గాంధీ టీం లో ముఖ్య పాత్ర వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి తన చాణిక్యతతో తనదైన శైలిలో ఎన్నో సేవలను అందిస్తూ, ఎంతోమంది నాయకులకు కాంగ్రెస్ పార్టీ నేతలు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు మధ్య సమన్వయం చేస్తూ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు ప్రభుత్వ పనితీరు జాతీయ నాయకత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పిస్తూ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ఖర్గే, సోనియాగాంధీ, సూచనలు మేరకు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న మీనాక్షి నటరాజన్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా భగవంతుని ప్రార్థిస్తూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజానేత, ఉచిత ఆరోగ్య ప్రదాత, నిరంతర ప్రజా సేవకుడు, టైగర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మీనాక్షి నటరాజన్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరపున ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, జులై 23 (తెలంగాణ పత్రిక)**సత్తుపల్లి పట్టణం, ద్వారకాపురి కాలనీ రోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్బంగా కేక్ కట్ చేసి, మీనాక్షి నటరాజన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**యాచారం జులై 23 (తెలంగాణ పత్రిక ):-**భువనగిరి పార్లమెంట్ పరిధి అయినటువంటి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని యాచారం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల,కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం యాచారం మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ,ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజి రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే పార్టీ అని కొనియాడారు. అనంతరం యాచారం మండల టిడిపి నూతన అధ్యక్షులుగా గౌర నరసింహ,ఉపాధ్యక్షులుగా నక్క వెంకటేష్,ప్రధాన కార్యదర్శి సపవత్ అర్జున్ నాయక్,కార్యనిర్వాహక కార్యదర్శిగా నాల నరసింహగుప్త,నర్రె యాదగిరి,కార్యదర్శులు కొమ్మ యాదయ్య,గోట్ట రవీందర్,దేవరకొండ యాదయ్య,కోశాధికారి ఇంజమల్ల దాసు ఎన్నికయ్యారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చింతకింది చక్రపాణి,జక్కా రామ్ రెడ్డి,వంగల కృష్ణ,మెట్టు దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.యాచారం మండల టిడిపి నాయకులు కొల్లోజు వీరాచారి,కొంగర వెంకటరెడ్డి,రామిడి హర్షవర్ధన్ రెడ్డి,దండు సుధాకర్ గౌడ్,పగడాల ఆనంద్ యాదవ్,బోధనపెల్లి బుచ్చిరెడ్డి,కొంగల్ల సురేందర్ రెడ్డి,గోరిగ బీరప్ప,కొంగర జంగయ్య,కొండాపూర్ యాదయ్య,కొండాపూర్ యాదయ్య,తెలగమల్ల శ్రీరాములు,నారమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ బీజేపీ నేతల ఆధ్వర్యంలో

**- జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కార్యా చరణ కారక్రమం**




**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై23** నంబూరి రామలింగేశ్వర రావు ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ ఈరోజు తల్లాడ లోని జిఎన్ఆర్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చల్లా నాగులు అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కార్య చరణ కార్యక్రమం నిర్వహించటం జరిగినది ఈ కార్యచరణకు ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు మండల ప్రబారి రేఖ సత్యనారాయణ యాదవ్ మండల కన్వీనర్ ఆపతి వెంకట రామారావు పాల్గొని మార్గదర్శనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో భాజపా అన్నిస్థానాలలో పోటీ చేస్తుందని అత్యధిక స్థానాలు గెలవడమే మన లక్షమని వారు తెలిపారు ప్రజలు భాజపా అందునా అభిమానంతో ఉన్నారని ఎన్నిక వస్తే భాజపాకు ఓటు వేయాలని ఎదురుచూస్తున్నారని తెలిపారు గత ప్రస్తుత ఏలుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలోకి పరిపాలనను గాలికి వదిలేసి ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు ప్రవర్తిస్తున్నారని తెలిపారు వారు ఇచ్చిన హామీలలో కనీసం అమలు చేయడంలో వైఫల్యం చెందారని పేర్కొన్నారు కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలలో ప్రభుత్వం పై వ్యతిరేకత మూటగట్టుకున్నారని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిన ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు ప్రస్తుతం ప్రజలలో కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన వలె తెలంగాణలో స్థానిక సంస్థలలో భాజాపాకు ఓటు వేసి భాజపా అభ్యర్థులను గెలిపించాలని కోరుకుంటున్నారని తెలిపారు అందుకనే ప్రజలు భాజపావైపు వస్తున్నారని ఎక్కడకు వెళ్లినా ఏ వాడకు వెళ్లిన పల్లెకు వెళ్లిన ప్రజలు భాజపాకు బ్రహ్మరథం పడుతున్నారని రైతులు యువత మహిళలు వ్యవసాయ కూలీలు సంబంధ వర్గాలు భాజపాలు చేరుతున్నారని అదే గెలుపుకు నిదర్శనమని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లనాగులతో పాటుగా జిల్లా కౌన్సిల్ సభ్యులు గాద కృష్ణారావు మండలం ప్రధాన కార్యదర్శిలు రాయల రమేష్ పెరిక కిరణ్ కోశాధికారి యొద్దనపూడి శ్రీనివాస్ రావు ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్ గుండెల గురునాథం కార్యదర్శులు చల్ల నరేష్ తమ్మిశెట్టి కృష్ణ వీరయ్య సీనియర్ నాయకులు పులి వెంకటేశ్వర్లు మరసకట్ల బాబురావు నాయకులు సమ్మెట రాంబాబు బెల్లంకొండరవితేజ చెడే నరసింహారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ రూపొందించాలి

**- మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి ఎర్త్ యూనివర్సిటీ నిర్మాణం**

**- ఆగస్టులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం**

**- ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ, పీజీ కోర్సులు ప్రారంభం**

**- జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లే చారిత్రాత్మక అడుగు.**

**- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 23 జూలై ( తెలంగాణ పత్రిక)** ప్రపంచంలో గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పాల్వంచలో బుధవారం యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి సంబంధించి నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కమిషనర్ కాలేజ్ %ఢ% టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన, కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారుఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రారంభానికి సంబంధించి అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. వివిధ శాఖల ఉన్నతాధికారుల సూచనలతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ప్రవేశపెట్టాల్సిన కోర్సులు, మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణం, నిధుల సమీకరణ తదితర అంశాలపై సమీక్ష జరిగింది. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచే యూజీ మరియు పీజీ స్థాయిలో బిఎస్సీ జియాలజీ, బిఎస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఎమ్మెస్సీ జువాలజీ, ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సులు ప్రారంభించాలని, ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు సూచనలు ఇచ్చారు.రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, విదేశాలలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలను సందర్శించి అభ్యాసం చేసి, అక్కడి అనుభవాల ఆధారంగా మౌలిక సదుపాయాలు, కోర్సుల రూపకల్పన చేయాలని నిర్ణయించారు. అంతేగాక, విద్యార్థులకు పరిశోధనలో ప్రోత్సాహం కల్పిస్తూ, ఉద్యోగ అవకాశాలు పొందేలా యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. దీనికోసం నిబంధనల ప్రకారం నిధుల సమీకరణ చేయాలని కూడా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ఉన్నత విద్యా రంగానికి సంబంధించిన కీలక అధికారులంతా సమావేశంలో పాల్గొని, ప్రపంచంలో మొట్టమొదటి ఎర్త్ సైన్స్‌కు ప్రత్యేకమైన యూనివర్సిటీ స్థాపనకు అవసరమైన చర్యలు, కోర్సులు, విద్యార్థుల సంఖ్య వంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రికి సమర్పించి, వారి ఆమోదంతో ఆగస్టులో యూనివర్సిటీ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉద్యమ కాలంలోనే ఈ యూనివర్సిటీకి సంబంధించిన సంకల్పం తీసుకున్నట్లు గుర్తు చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖనిజ సంపదకు కేంద్రంగా నిలుస్తుందని, జిల్లాలోని ఖనిజ వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. కలెక్టర్ ఇప్పటికే ఒక నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని, శాసనసభ్యుల సహకారంతో ప్రభుత్వం మద్దతు తీసుకురాగలిగామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జియాలజీ, భూవిజ్ఞానానికి సంబంధించిన విశ్వవిద్యాలయాలు ఉన్నా, పూర్తిగా ఎర్త్ సైన్స్‌కు అంకితమైన విశ్వవిద్యాలయం ఇదే మొదటిదని స్పష్టమైంది.అత్యున్నత స్థాయికి ఈ విశ్వవిద్యాలయం ఎదగాలంటే, యోగితా రాణా లాంటి అనుభవజ్ఞులైన అధికారుల పర్యవేక్షణ ఎంతో కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన 300 ఎకరాల భూమిలో, మూడు సంవత్సరాలలో శాశ్వత భవనాలు, అవసరమైన వసతులతో కూడిన యూనివర్సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన ముఖ్యమంత్రి ఆలోచన మేరకు భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరుతో ఈ విశ్వవిద్యాలయాన్ని "డా. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ"గా నామకరణం చేయాలని మంత్రివర్గం ఆమోదించిన విషయాన్ని మంత్రి తెలియజేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎర్త్ సైన్సీ యూనివర్సిటీ ప్రారంభించడం జిల్లా అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. జిల్లా, రాష్ట్ర, మరియు దేశంలోని విద్యార్థులకు ఈ విశ్వవిద్యాలయం ద్వారా వారి యొక్క విద్య ప్రమాణాలు పెంచుకోవడానికి మరియు మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించటానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం నుంచి యూజీ మరియు పీజీ కోర్సులలో ప్రవేశాలు మొదలవుతాయని, రాబోయే మూడు సంవత్సరాలలో విశ్వవిద్యాలయంలో కావలసిన అన్ని కోర్సులు ప్రవేశపెడతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు భూమిపై అవగాహన, భూమికి సంబంధించి అన్ని పరిశోధనలకు సంబంధించిన అన్ని కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు సౌకర్యాలు, వివిధ రకాల కోర్సులు తదితర సదుపాయాలు కల్పనకు వివిధ దేశాల విశ్వవిద్యాలయాల సమన్వయంతో రూపొందిస్తామన్నారు. దీనికిగాను మూడు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆ కమిటీల ద్వారా ఏ కోర్సులు ప్రవేశపెట్టాలి, ఉపాధ్యాయులు నియామకం వంటి వాటిపై నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.కమిషనర్ కాలేజ్ %ఢ% టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన మాట్లాడుతూ... డాక్టర్ మన్మోహన్ సింగ్ వంటి గొప్ప వ్యక్తి పేరు మీద ఏర్పాటైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభించటం మన రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. రాముడు కాలు మోపిన ఈ భూమిలో అద్భుతమైన యూనివర్సిటీ స్థాపించడంలో దేశంలోనే వివిధ రంగాలలో నిపుణులను కమిటీలో సభ్యులుగా చేయడం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తిస్థాయి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు కృషి చేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. ప్రపంచంలోనే జియో లాజికల్ మ్యూజియం గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉందని అన్నారు. జిల్లాలో అద్భుతమైన కనీస సంపద, గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నటువంటి ఈ జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులు తో పాటు పాటు దేశంలోని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తాను కూడా ఒక మారుమూల ప్రాంతం నుండి ఐఐటి చదివి ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనలో పాలుపంచుకోవడం ఎంతో గర్వ కారణంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇల్లందు క్రాస్ రోడ్ లోపల టూరిజం హోటల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూరిజం హోటల్ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేయాలని., ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం మరియు టూరిజం హోటల్ ను ప్రారంభించే విధంగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టూరిజం హోటల్ ఆవరణలో ఆకర్షణీయంగా మొక్కల పెంపకం సుందరీకరణ పనులు పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ యూనివర్సిటీ, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వైస్ ఛాన్సర్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ శ్రీ రామ్ వెంకటేష్ సెక్రటరీ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ వి. రామచంద్రన్ రిజిస్ట్రార్ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ, శ్రీమతి సౌందర్య జోసెఫ్ రూసా ప్రతినిధి మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**- సమస్యల సాధనకు మూడు దశల ఉద్యమం**

**తహసిల్దార్ కు మెమోరండము సమర్పించిన**

**- ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ**



**జమ్మికుంట జూలై 23 (తెలంగాణ పత్రిక)** దశబ్ద కాలంగా ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు అనేకం పెండింగ్లో ఉన్నప్పటికిని ప్రభుత్వము స్పందించకపోవడం వలన ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు జే.ఏ.సీగా ఏర్పడి ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతి పత్రాలు సమర్పించిన ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన తిరిగి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మూడు దశల ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఉపాధ్యాయులకు రావలసిన మెడికల్ బిల్లులు జిపిఎఫ్ బిల్లులు పెండింగ్లో ఉండి ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్న ప్పటికీ ప్రభుత్వము పట్టించుకోకపోవడం శోచనీయమని వెంటనే పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేయాలని కరీంనగర్ జిల్లా డిటిఎఫ్ అధ్యక్షులు ఆవాల నరహరి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయుల పోరాట కమిటీ మూడు దశల పోరాటాన్ని చేపట్టినదని ఆగస్టు 23,24 తారీఖులలో మండల తాసిల్దార్ల ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం సమర్పించడం. ఆగస్టు 1వ తారీఖున జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం. ఆగస్టు 23న రాష్ట్రస్థాయిలో మహాధర్న కార్యక్రమాన్ని నిర్వహించడం కార్యక్రమాలను చేపట్టిన దృష్ట్యా ఉపాధ్యాయ సంఘాలన్నీ ఈ ధర్నాలో పాల్గొంటూ మద్దతు తెలిపాలని, సమస్యల పరిష్కారం కొరకు చేసే పోరాటంలో అందరూ పాల్గొనాలని, టి.పి.టి.ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ ఉపాధ్యాయ మిత్రులను కోరినారు. జమ్మికుంట మండల తాసిల్దార్ కు మెమొరండం సమర్పించిన ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి.డిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.వేణుమాధవ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్, టి.పి.టి.ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ టి. పి.టి.ఎఫ్ జమ్మికుంట మండల జనరల్ సెక్రెటరీ కుమారస్వామి,పోతుల రాజయ్య,జి. రమేష్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**- సమస్యల సాధనకు మూడు దశల ఉద్యమం**

**- తహసిల్దార్ కు మెమోరండము సమర్పించిన ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ**



**జమ్మికుంట జూలై 23 (తెలంగాణ పత్రిక)**

దశబ్ద కాలంగా ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు అనేకం పెండింగ్లో ఉన్నప్పటికిని ప్రభుత్వము స్పందించకపోవడం వలన ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు జే.ఏ.సీగా ఏర్పడి ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతి పత్రాలు సమర్పించిన ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన తిరిగి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మూడు దశల ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఉపాధ్యాయులకు రావలసిన మెడికల్ బిల్లులు జిపిఎఫ్ బిల్లులు పెండింగ్లో ఉండి ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వము పట్టించుకోకపోవడం శోచనీయమని వెంటనే పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేయాలని కరీంనగర్ జిల్లా డిటిఎఫ్ అధ్యక్షులు ఆవాల నరహరి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయుల పోరాట కమిటీ మూడు దశల పోరాటాన్ని చేపట్టినదని ఆగస్టు 23,24 తారీఖులలో మండల తాసిల్దార్ల ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం సమర్పించడం. ఆగస్టు 1వ తారీఖున జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం. ఆగస్టు 23న రాష్ట్రస్థాయిలో మహాధర్న కార్యక్రమాన్ని నిర్వహించడం కార్యక్రమాలను చేపట్టిన దృష్ట్యా ఉపాధ్యాయ సంఘాలన్నీ ఈ ధర్నాలో పాల్గొంటూ మద్దతు తెలిపాలని, సమస్యల పరిష్కారం కొరకు చేసే పోరాటంలో అందరూ పాల్గొనాలని, టి.పి.టి.ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ ఉపాధ్యాయ మిత్రులను కోరినారు. జమ్మికుంట మండల తాసిల్దార్ కు మెమొరండం సమర్పించిన ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి.డిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.వేణుమాధవ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్, టి.పి.టి.ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ టి. పి.టి.ఎఫ్ జమ్మికుంట మండల జనరల్ సెక్రెటరీ కుమారస్వామి,పోతుల రాజయ్య,జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణి



**తెలంగాణ పత్రిక జూలై 23 దండేపల్లి** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశానుసారం బుధవారం నాడు దండేపల్లి మండల కేంద్రంలోని ఎం.పీ.డీ.ఓ ఆఫీస్ లో దండేపల్లి ఎమ్మార్వో రోహిత్ దేశ్పాండే అధ్యక్షతన నూతన రేషన్ కార్డులు పంపిణి కోసం సమావేశం ఏర్పాటు చేయగా, ఇట్టి సమావేషంలో తెలంగాణ రాష్ట్ర జి సి సి చైర్మన్ కొట్నాక. తిరుపతి ముక్య అతిథిగా పాల్గొని,లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దండేపల్లి ఎం.పీ.డీ.ఓ జే.కే ప్రసాద్ ,లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాసరి. ప్రేమ్ చెంద్ , మాజీ జెడ్.పి.టి.సి గడ్డం త్రిమూర్తి , మాజీ ఎం.పి.పి.లు శ్రీనివాస్ ,జాబు.కాంతారావు ,గురువయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు అక్కల వెంకటేశ్వర్లు ,కంది. సతీష్ కుమార్ ,మాజీ ఎం.పి.టి.సి లు శ్రీనివాస్,మోహన్, కమలాకర్,వనపర్తి రవి, నవీన్, రాజన్న ,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్ , రేషన్ డీలర్లు మరియు మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు,,

## గ్రామపంచాయతీ కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు

**- చెల్పూరి రాము సిపిఎం మండల కార్యదర్శి**



**జమ్మికుంట జూలై 23 (తెలంగాణ పత్రిక)** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంతంగా ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని మండల సిపిఎం కార్యదర్శి చెల్పూరి రాము. అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పరిశుద్ధ పనులకు బ్లీచింగ్ పౌడర్, ట్రాక్టర్ డీజిల్, వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో మనుషులపై కోతులు, కుక్కలు, దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడద కోతుల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# బాత్రూమ్స్ వద్ద కెమెరా, సౌకర్యాల లేమి ట్రైనీ మహిళా కానిస్టేబుల్స్ నిరసన





**లక్నో:** పోలీస్ శిక్షణా కేంద్రంలో సరైన వసతులు లేకపోవడం, బాత్రూమ్ ఏరియాలో కెమెరాలు ఏర్పాటు చేయడంపై ట్రైనీ మహిళా కానిస్టేబుల్స్ (%ఠతీఖఱఅవవ ఔశీఝఱఅ జశీఅర్ఖఎశ్రీవం్రాతీశీవర్%) ఆందోళన వ్యక్తం చేశారు. శిక్షణా కేంద్రం బయట నిరసన తెలిపారు. బహిరంగ ప్రదేశంలో స్నానం చేయాల్సి వస్తున్నదని ఆరోపించారు. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్ సివిల్ పోలీస్ 2023 బ్యాచ్‌కు చెందిన 598 మంది ట్రైనీ మహిళా కానిస్టేబుల్స్ గోరఖ్‌పూర్‌లోని 26వ బెటాలియన్ పీఏసీ క్యాంపస్‌కు సోమవారం చేరుకున్నారు.కాగా, ఆ పోలీస్ శిక్షణా కేంద్రంలో 300 మందికి శిక్షణ ఇచ్చేందుకు సౌకర్యాలున్నాయి. అయితే సుమారు 600 మంది ట్రైనీ మహిళా కానిస్టేబుల్స్‌ను అక్కడకు రప్పించారు. దీంతో తాగునీరు, విద్యుత్, సరిపడా ఫ్యాన్లు, టాయిలెట్లు లేకపోవడంపై ట్రైనీ లేడీ కానిస్టేబుల్స్ ఆందోళన వ్యక్తం చేశారు. బాత్రూమ్ ఏరియాలో సీసీటీవీలు ఏర్పాటు చేయడంపై ఆగ్రహించారు. బహిరంగ ప్రదేశంలో స్నానం చేయాల్సి వస్తున్నదని కొందరు మహిళలు ఆరోపించారు. ఇన్‌ఛార్జ్ దుష్ప్రవర్తనపై మండిపడ్డారు. అక్కడి రోడ్డును దిగ్బంధించి నిరసన తెలిపారు.మరోవైపు ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు అక్కడకు చేరుకున్నారు. నిరసనకు దిగిన ట్రైనీ మహిళా కానిస్టేబుల్స్‌ను శాంతిపజేశారు. వారిని పీఏసీ ప్రాంగణంలోకి పంపారు. సమస్యలు పరిష్కరిస్తామని పీఏసీ కమాండెంట్ ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. 'శిక్షణా కేంద్రం సామర్థ్యాన్ని పెంచేందుకు అదనపు బాత్రూమ్‌లతో సహా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం' అని అన్నారు. అయితే ట్రైనీ లేడీ కానిస్టేబుల్స్ నిరసనకు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# కేజీబీవీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి




**జన్నారం భోజనపు సురేందర్ జూలై 23 (తెలంగాణ పత్రిక** జన్నారం మండలంలోని కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆసక్తిగల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు. కళాశాలలో సీఈసీలో 10, ఎంపిహెచ్డబ్ల్యు 5 సీట్లు ఇంగ్లీష్ మీడియంలో ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల బాలికలు టెన్త్ మెమో, టిసి బోనఫైడ్, తదితర ధ్రువపత్రాలు, ఆధార్ కార్డ్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో రావాలన్నారు. ఇతర సమాచారం కోసం ప్రత్యేక అధికారిని 990814 1757సంప్రదించాలని ఆమె సూచించారు

# లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ సమాధానం ఇవ్వనున్న రాజ్‌నాథ్ సింగ్




**న్యూ ఢిల్లీ :** లోక్‌సభ లో ఈ నెల 28 నుంచి ఆపరేషన్ సింధూర్ పై చర్చ జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం.. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం కేటాయించారు. ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో చర్చ జరగనుంది. చర్చ ముగిసిన తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చపై సమాధానం ఇవ్వనున్నారు.అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే రాజ్యసభలో 9 గంటలపాటు చర్చ జరగనుంది. జూలై 29 నుంచి చర్చ చేపట్టనున్నారు. రాజ్యసభలో కూడా చర్చకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇస్తారు. కాగా ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు.మహిళలు, చిన్నారులను వదిలేసి పురుష పర్యాటకులే లక్ష్యంగా కాల్చిచంపారు. కొన్ని నిమిషాల వ్యవధిలో మొత్తం 26 మంది ప్రాణాలు తీశారు. వారిలో ఒకరు నేపాల్ జాతీయుడు కాగా, మిగతా వాళ్లంతా భారతీయులు. అయితే ఈ దాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సింధూర్‌పై ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులకు పాల్పడింది.

# స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్

## మండల అధ్యక్షులు తహరి రమేష్





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 23 :** ఇచ్చోడ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తహరి రమేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రవారి డాక్టర్ కే లక్ష్మణ్, స్థానిక సంస్థల ఎన్నికల మండల ఇంచార్జ్ గుమ్మడి భీం రెడ్డి హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ ఇచ్చోడ మండలంలోని అత్యధిక ఎంపీటీసీలు స్థానాలు మరియు జెడ్పిటిసి స్థానం బిజెపి కనీసం చేసుకుంటుందని చెప్పడం.జరిగింది ఎవరైతే స్థానిక సంస్థల ఎన్నికల బీఫామ్ ఆశిస్తున్నారు. వారు ఇప్పటినుండే ప్రజలలో ఉండాలని వారికి ఏ ప్రాబ్లం వచ్చినా దగ్గరుండి సాల్వ్ చేయాలని కొత్త పాదా అనే భేదం లేకుండా పనిచేయాలని చెప్పడం జరిగింది అనంతరం బోథ్ కాంసెన్సీ సోషల్ మీడియా కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైనటువంటి జాదవ్ రాము ని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్ బిజెపి నాయకులు పాండురంగ,తులసి రామ్, శ్రీనివాస్, కోతి సునీల్. భరత్, వినాయక రావు, సత్య ప్రకాష్, మల్లేష్, సంతోష్, తదితరు నాయకులు పాల్గొనడం జరిగింది.

# 42 శాతం రిజర్వేషన్ల సాధనకు 26న దీక్ష : క్రాంతికుమార్



**హనుమకొండ రస్తా, జులై 23 :** ఈనెల 26న 1902లో ఛత్రపతి సాహు మహారాజు ప్రకటించిన రిజర్వేషన్ డే సందర్భంగా 42 మంది బీసీ ప్రతినిధులతో 42 శాతం రిజర్వేషన్ల సాధనకు హనుమకొండలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ పార్కు(ఏకశిల పార్కు)లో దీక్ష చేయనున్నట్లు తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ తెలిపారు. హనుమకొండలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశ చరిత్రలో సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచినరోజు జూలై 26, 1902లో తొలిసారిగా బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పిస్తూ 50 శాతం రిజర్వేషన్ అమలుచేసిన గొప్ప నేత ఛత్రపతి సాహూ మహారాజ్ అన్నారు.ఆయన తాత ఛత్రపతి శివాజీ మహారాజ్ తాత పౌరుషాన్ని, జ్ఞానాన్ని వారసత్వంగా పొంది, భారత మూలవాసుల హక్కుల కోసం పోరాటం చేసిన నిజమైన యోధుడిగా చరిత్రలో నిలిచారని, వారి స్ఫూర్తితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు దీక్ష చేయనున్నట్లు చెప్పారు. బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం అందాలన్నారు. 42 శాతం రిజర్వేషన్‌ను రాజ్యాంగబద్ధంగా అమలుచేసే వరకు ఈ పోరాటం ఆగదని బీసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సుధాకర్ ముదిరాజ్, నలుబోల రవికుమార్, జూకంటి రవీందర్, నారాయణగిరిరాజు, పెద్దోజు వెంకటాచారి, తాటికొండ సద్గుణ, కర్రె చంద్రశేఖర్, నలుబోల అమరేందర్, గణేష్, అనిశెట్టి సాయితేజ, నలుబోల సంజయ్‌కుమార్, రాపోలు అశోక్, ఉదయ్‌సాయి, మహేష్, కంజుల స్వప్నరాణి, మాధవి, స్వాతి, ప్రసన్న పాల్గొన్నారు.